RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 24.11.2024 | సంపుటి : 11 సంచిక : 133 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

చెరొకటి..

మహారాష్ట్రలో 'ఎన్డీయే' ఝార్ఖండ్‌లో 'ఇండియా కూటమి'

- రెండు రాష్ట్రాల్లోనూ అధికారం నిలబెట్టుకున్న పార్టీలు
- మహారాష్ట్రలో మహాయతి కూటమిదే అధికారం
- ఝార్ఖండ్‌లో మళ్లీ సత్తాచాటిన హేమంత్ సోరెన్
- ఆ రాష్ట్రంలో ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు తారుమారు

న్యూఢిల్లీ(జనంసాక్షి): మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్ర లో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. అటు ఝార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం కూటమి జోరు ప్రదర్శించింది. ఈ క్రమంలో ఈ రెండుపార్టీలు మరోమారు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమైంది. మహారాష్ట్రలో ని నాగ్‌పుర్ సౌత్ వెస్ట్‌లో భాజపా అభ్యర్థి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆధిక్యం లో ఉన్నారు. బారామతిలో ఎన్సీపీ అభ్యర్థి అజిత్ పవార్ ముందంజలో కొనసాగుతున్నారు. వర్లీలో శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రే ఆధిక్యంలో ఉన్నారు. కోప్రిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్

మిగతా 2లో..

రాజ్యాంగంతోపాటు సహజవనరులపై సాధించిన విజయం

ఝార్ఖండ్ విజయంపై రాహుల్‌గాంధీ

మహారాష్ట్ర ఫలితాలు అనూహ్యం

ఓటమిపై సమీక్షించుకుంటామని వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం చెందిన విషయం తెలిసిందే. వీటిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

మిగతా 2లో..

'మహాయతి'కి మోదీ అభినందనలు

వార్త 2లో

15 రాష్ట్రాల ఉపఎన్నికల్లో

ఎన్డీఏ ఆదిపత్యం

సగం సీట్లలో గెలుపు

వార్త 2లో

కాలుష్య పరిశ్రమలను తెలంగాణలో

అనుమతించం

- కాలుష్యరహిత పరిశ్రమలకే ప్రాధాన్యత
- కొడంగల్‌లో ఏర్పాటుచేసేది ఫార్మాసిటీ కాదు.. అది ఇండస్ట్రియల్ కారిడార్
- వామపక్ష నేతలతో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని.. ఇండస్ట్రియల్ కారిడార్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలో యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఇండస్ట్రియల్ కారిడార్‌ను ప్రతిపాదించినట్టు సీఎం చెప్పారు. కొడంగల్ నియోజకవర్గంలో లగచర్ల ఘటనపై సీపీఐ, సీపీఎం, ఎంసీపీఐ (యు), ఆర్ఎస్పీ, సీపీఐ తదితర పార్టీల నాయకుల ప్రతినిధుల బృందం సీఎం రేవంత్‌రెడ్డిని సచివాలయంలో కలిసి ఒక వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధికి చేపడుతున్న ప్రణాళికలను వామపక్ష నేతలకు సీఎం సమగ్రంగా వివరించారు.కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని నేతలకు చెప్పారు. కొడంగల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత అని.. సొంత నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలన్నదే

మిగతా 2లో..

హైదరాబాద్ తాగునీటి అవసరాలపై దృష్టిసారించాలి

సమగ్ర కార్యాచరణ రూపొందించాలి

అధికారులతో సమీక్షించిన సీఎం రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీ ల గోదావరి జలాల తరలింపు పైన ముఖ్యమంత్రి సమీక్షించారు.. తన నివాసంలో జలమండలి, ఇరిగేషన్ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.

మిగతా 2లో..

మహబూబ్‌నగర్ సదస్సుకు

రైతులు వెల్లువలా తరలిరావాలి

కార్యక్రమంపై సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలోని రైతులందరూ మహబూబ్‌నగర్లో ఏర్పాటు చేసే సదస్సులో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సభను విజయవంతంగా

మిగతా 2లో..

రాహుల్‌కు తోడు..

వయానాడ్‌లో ప్రియాంక ఘనవిజయం

తొలిసారిగా చట్టసభల్లో అడుగుపెట్టనున్న ప్రియాంక

అన్న రాహుల్ మెజార్టీని దాటి చెల్లి విజయదుందుభి

రికార్డు విజయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం

వయనాడ్(జనంసాక్షి): కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తొలి అడుగులోనే విజయధంకా మోగించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ స్థానంలో తన సమీప అభ్యర్థిపై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో అన్నా చెల్లెళ్లిద్దరూ లోక్‌సభ సభ్యులయ్యారు. తల్లి సోనియా ఇప్పటికే రాజ్యసభలో ఉన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ విజయం సాధించడంతో ఆ తర్వాత ఈ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్య మైంది. అనంతరం ప్రియాంక రంగంలోకి దిగారు. ఝార్ఖండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగింది. వయనాడ్ ఉప ఎన్నికల్లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో ప్రభంజనం సృష్టించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ పేరిట నమోదైన మెజారిటీ రికార్డును

మిగతా 10లో..

ఆస్పత్రుల్లో భద్రతా నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలి

- అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చిన మంత్రి దామోదర రాజనర్సింహా
- యూపి ఘటనతో అప్రమత్తమై ప్రభుత్వం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానాలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఫైర్ సేఫ్టీపై వెంటనే తనిఖీలు నిర్వహించి నివేదిక తయారు చేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రుల్లో అగ్నిప్రమాదాల నివారణపై ఆరోగ్యశాఖ అధికారులతో మంత్రి రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఇటీవల ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం ఝాన్సీలోని మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీ అగ్నిప్రమాదంపై రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ ప్రమాదంలో 10మంది చిన్నారులు మృతిచెందడంపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజనర్సింహ అధికారులను అప్రమత్తం చేశారు. ఇలాంటి ఘటనలు తెలంగాణలో చోటు చేసుకోకుండా చూడాలని, అందుకు ముందుగానే అన్ని ఆస్పత్రుల్లో ÷ర్ సేఫ్టీపై తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీల కోసం వెంటనే పది బృందాలను ఏర్పాటు చేయాలని సూచనలు జారీ చేశారు. తొలుత గాంధీ, ఉస్మానియా, నీలోఫర్, ఎంజీఎం వంటి పెద్దపెద్ద ఆస్పత్రుల్లో తనిఖీలు చేసి నివేదికలు తనకు అందించాలని మంత్రి రాజనర్సింహ తెలిపారు.ప్రతీ ఆస్పత్రిలో ఫైర్ అలార్మ్, స్మోక్ డిటెక్టర్స్ ఉన్నాయా లేవా అనేది పరిశీలించాలని అధికారులకు మంత్రి చెప్పారు. ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదాలు సంభవించి మంటలు ఏర్పడితే ఆర్పే యంత్రాలు సరిపడా ఉన్నాయో, లేవో? చూడాలని.. వాటి తుది గడువు తేదీలను సైతం చెక్ చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే మంటలు ఆర్పే యంత్రాల వినియోగంపై ఆస్పత్రి సిబ్బంది, సెక్యూరిటీకి శిక్షణ ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్య కేంద్రాల్లో పవర్ సప్లై సిస్టమ్‌ను సైతం పరిశీలించాలని సూచించారు. ఆస్పత్రి భవనంలో పాత ఎలక్ట్రిక్ వైర్లు ఉంటే వాటి స్థానంలో నాణ్యమైన కొత్త కేబుల్స్ ఏర్పాటు చేయాలని మంత్రి సుస్పష్ట ఆదేశాలు జారీ చేశారు. ఫైర్ సేఫ్టీ, షార్ట్ సర్క్యూట్‌కు సంబంధించి చేయాల్సిన, చేయకూడని పనుల గురించి

మిగతా 2లో..

మరో 26 నియోజకవర్గాల్లో

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లు

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

హైదరాబాద్(జనంసాక్షి): యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా.. మరో 26 నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేసింది. ప్రిన్సిపల్ సెక్రెటరీ బీ.వెంకటేశం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. బోధన్, పెద్దపల్లి, డోర్నకల్, సత్తుపల్లి, వైరా, కోదాడ, కొత్తగూడెం, నకిరేకల్, నాగార్జున సాగర్, తాండూరు, మక్తల్, రామగుండం, నారాయణ్ పేట, జుక్కల్, చొప్పదండి, కల్వకుర్తి, నిజామాబాద్ రూరల్, వనపర్తి, చేవేళ్ల, జగిత్యాల, వికారాబాద్, గద్వాల, ధర్మపురి, మెదక్, మేడ్చల్, ఆర్మూరు నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు అయ్యాయి. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌కు సీఎం శంకుస్థాపన చేశారు.ఇప్పటికే వీటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5వేల కోట్లు కేటాయించగా.. ఒక్కో స్కూల్ నిర్మాణానికి రూ.26 కోట్లు ఖర్చు చేయనున్నారు.ప్రభుత్వం నిర్మించనున్న యంగ్ ఇండియా

మిగతా 2లో..

తెలంగాణలో త్వరలో ప్రజా తిరుగుబాటు రాబోతోంది

కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 23 (జనంసాక్షి) : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదన్నారు. ప్రధానమంత్రి

మిగతా 2లో..

రైతుల పక్షాన పోరాడితే

జైలుకు పంపుతున్నారు

ముఖ్యమంత్రి రేవంత్ తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారు

ప్రాంతీయ పార్టీలే ప్రగతికి బలమైన పునాదులు:కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): బలహీనవర్గాల రైతుల తరపున పోరాటం చేసిన పాపానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జైల్లో గడపాల్సి వస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. చర్లపల్లి జైలులో ఉన్న నరేందర్‌రెడ్డితో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. '30 మంది అమాయక రైతులను జైల్లో పెట్టారు.. వాళ్ల కోసం పోరాటం చేయండి. ఫార్మా విలేజ్‌ను ప్రజలపై రుద్దుతున్నారని.. అక్కడి పేదల పక్షాన పోరాడాలని ములాఖత్ సందర్భంగా పట్నం నరేందర్‌రెడ్డి చెప్పారు. భూములు ఇవ్వం అన్నందుకు.. కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్టం వచ్చినట్టు అరాచకాలు చేస్తున్నారు. కొడంగల్‌లో సర్పంచ్‌గా పనిచేసిన వ్యక్తి.. కాంగ్రెస్ పాలనలో అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన ఇంటికి అడ్డంగా గోడ కట్టి దారి లేకుండా చేస్తే అవమానం భరించలేక క్షోభతో బలవన్మరణానికి పాల్పడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి చక్రవర్తి, నియంత కాదు. సొంత నియోజకవర్గమైతే అదేమైనా

మిగతా 2లో..

మహారాష్ట్ర ప్రజలు

కాంగ్రెస్‌ను నమ్మలేదు

ఎన్నికల ఫలితాలపై హరీశ్

హైదరాబాద్(జనంసాక్షి): మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని హరీశ్ రావు అన్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై ఎక్స్ వేదికగా హరీశ్ రావు తొలిసారి స్పందించారు. తెలంగాణ ప్రజలు ముంబయి, షోలాపూర్, పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తున్నారని, కాంగ్రెస్ మోసాలు విరివిగా మహారాష్ట్రలో ప్రచారం అయ్యాయని హరీశ్ రావు అన్నారు. ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న

మిగతా 2లో..

నరేందర్‌రెడ్డి రెచ్చగొట్టడం వల్లే లగచర్లలో దాడి జరిగింది

హైకోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు

హైదరాబాద్(జనంసాక్షి): వికారాబాద్ జిల్లా లగచర్ల దాడి కేసులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో మరోసారి వాదనలు జరిగాయి. కొడంగల్ కోర్టు విధించిన రిమాండ్‌ను కొట్టివేయాలని పట్నం నరేందర్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. ఫార్మా విలేజ్ కోసం ప్రభుత్వం చేపట్టాలనుకున్న భూసేకరణకు వ్యతిరేకంగా, ప్రజలను రెచ్చగొట్టేలా నరేందర్ రెడ్డి మాట్లాడారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వర్‌రావు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆ వీడియోలను సీడీల రూపంలో కోర్టుకు అందజేశారు. నరేందర్‌రెడ్డి రెచ్చగొట్టడం వల్లే ప్రజలు కలెక్టర్, ఇతర అధికారులపై దాడికి పాల్పడ్డారని ఆయన వాదించారు. నరేందర్ రెడ్డిని కేబీఆర్ పార్కు వద్ద అరెస్ట్ చేయలేదన్నారు. కేబీఆర్ పార్కుకు వెళ్తుంటే అరెస్ట్ చేశారని ఆయన సమర్పించిన అఫిడవిట్‌లోనే ఉందని పీపీ కోర్టుకు తెలిపారు. 15మంది పోలీసులు

మిగతా 10లో..

ఒకే రోజు గ్రూప్-2, ఆర్ఆర్‌బీ పరీక్షలు

గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్

వార్త 2లో

హిందీ మహావిద్యాలయం అనుమతులు రద్దు

విద్యార్థుల మార్కుల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఓయూ విచారణ కమిటీ నివేదిక

వార్త 2లో

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
24.11.2024

నిరుపేద యువతి వివాహానికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

హైదరాబాద్(జనంసాక్షి): నాగోల్‌లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో కర్మన్ ఘాట్ కి చెందిన బషెట్టి రాజు,రేణుకల కుమార్తెశిరీష వివాహానికి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గప్త పుస్తె, మెట్టెలు, చీర,గాజులు అందజేశారు. ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఆడపిల్లల వివాహానికి ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక మందికి పుస్తే మట్టలు అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో భవాని తదితరులు పాల్గొన్నారు..

అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల

హైదరాబాద్(జనంసాక్షి): ఎస్‌వీ గ్రూప్ బిల్డర్స్ ఆధ్వర్యంలో పుల్లూరి ఉపేందర్ గురు స్వామి గట్కేసర్ యమన్న పేట ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవానికి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది.ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో భద్రతా నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలి

సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు. సమీపంలోని అగ్నిమాపక శాఖ సిబ్బందితో ఆస్పత్రి అధికారులు సంబంధాలు కలగి ఉండాలని తెలిపారు. ఆస్పత్రి భవనాల్లో తరచుగా సేఫ్టీ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని అధికారులకు రాజనర్సింహ చెప్పారు.

మహారాష్ట్రలో ఎన్డీఏ, ఝార్ఖండ్‌లో ఇండియా కూటమి

శిందే ముందంజలో కొనసాగుతున్నారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల సరళి ప్రకారం.. మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను దక్కించుకుని భారీ మెజార్టీ దిశగా సాగుతోంది. ప్రస్తుతం ఈ కూటమి 153 స్థానాల్లో గెలిచి, మరో 75 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 30 స్థానాల్లో విజయం సాధించి, 24 స్థానాల్లో ముందంజలో ఉంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ స్థానాలుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యేలు అవసరం. ఝార్ఖండ్‌లో జేఎంఎం కూటమి 32 స్థానాల్లో విజయం సాధించి మరో 24 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు భాజపా నేతృత్వంలోని కూటమి 16 స్థానాల్లో గెలిచి, 8 స్థానాల్లో ముందంజలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా.. మ్యాజిక్ ఫిగర్ 41.బర్‌హైత్‌లో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. గండేలో ఆయన భార్య కల్పనా సోరెన్ ముందంజలో ఉన్నారు. జార్ఖండ్ ఎన్నికల తుది ఫలితాలు రాత్రికి తర్వాత వెల్లడి కానున్నాయి. అయితే ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో భారత కూటమి మెజారిటీ సాధిస్తుందని తెలుస్తోంది. ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తాజా సమాచారం ప్రకారం జార్ఖండ్‌లో ఇండియా అలయన్స్ 50 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఎన్డీయే 29 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన 2 స్థానాల్లో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే ఈసారి కూడా జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు జరుగుతోంది. తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించి, కొంత సమయం తర్వాత ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. మొదటి పోకడలు ఇప్పుడే ఉద్భవించడం ప్రారంభించాయి. క్రమంగా ఫలితాలపై స్పష్టత వస్తుంది. జార్ఖండ్‌లో 13 నుంచి 27 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈసారి ఇద్దరు ముఖ్యమంత్రులు, మాజీ ఉపముఖ్యమంత్రులు ఎన్నికల పోరులో ఉన్నారు. ఒకవైపు భారత కూటమి, మరోవైపు ఎన్డీయే ఉంది. జార్ఖండ్‌లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి బ్రేక్‌పడింది. హేమంత్ సోరెన్ ట్రెండ్స్‌లో పునరాగమనం చేస్తున్నాడు. నిజానికి 24 ఏళ్ల జార్ఖండ్ చరిత్రలో ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఈసారి మాత్రం ఆ ట్రెండ్ మారే విధంగా అనిపిస్తోంది. కాగా ఎన్డీయే తరఫున బీజేపీ 81 స్థానాలకు గాను 68 స్థానాల్లో, ఏజేఎస్‌యూ 10 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాయి. జేడీయూకు రెండు సీట్లు, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్‌జేపీ-రామ్‌విలాస్‌కు ఒక సీటు ఇచ్చారు. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి 79 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ంఏ÷ూజ 53 మంది అభ్యర్థులను ప్రకటించింది.

'మహాయుతి'కి మోదీ అభినందనలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన 'మహాయుతి కూటమి'కి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఇది అభివృద్ధికి, సుపరిపాలనకు ప్రజలు అందించిన విజయమని అభివర్ణించారు. ఐక్యంగా మరిన్న విజయతీరాలను సాధించాలని అభిలషించారు. 'ఇది అభివృద్ధి విజయం. సుపరిపాలన సాధించిన గెలుపు. సమష్టిగా ఉంటే మనం మరింత ఎత్తుకు ఎదుగుతాం. ఎన్డీయేకు ఇంత చారిత్రిక విజయం అందించిన మహారాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా యువతకు, మహిళలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మహారాష్ట్ర ప్రగతికి అహరహం పాటుపడతామని ప్రజలకు బీజేపీ కూటమి హామీ ఇస్తోంది. జై మహారాష్ట్ర' అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

మోడీ నాయకత్వానికి అండగా మహారాష్ట్ర:కిషన్ రెడ్డి

ఏ ఎన్నిక జరిగినా బీజేపీదే విజయమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ నాయకత్వానికి అండగా నిలిచినందుకు మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహావికాస్ అఘాడీ కూటమి విద్వేషాలు ప్రచారం చేశారని విమర్శించారు. ఎంవీఏ కూటమిని ప్రజలు నమ్మలేదన్నారు కిషన్ రెడ్డి. మహరాష్ట్ర ప్రజలు వారసత్వం చూడలేదన్నారు మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికి ఓట్లు, సీట్లు భారీగా పెరిగాయన్నారు కిషన్ రెడ్డి. శరద్ పవార్ శకం ముగిసిందన్నారు. కాంగ్రెస్ కులం,మతం పేరుతో ప్రచారం చేసిందని.. మహారాష్ట్ర, జార్కండ్ లో కలిపి కాంగ్రెస్ కు 30 సీట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోందన్నారు.ంఒ÷ూక్ష ఖీఇంఆ । మహారాష్ట్రలో సీఎం ఈవీఎం కుట్ర అంటూ కాంగ్రెస్ కూటమి నేతలు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు కిషన్ రెడ్డి. సంజయ్ రౌత్ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. ఓడిపోయినప్పుడు ఈవీఎంలపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. కర్ణాటక, జార్ఖండ్, తెలంగాణలో గెలిచినప్పుడు ఈవీఎంలపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ మూడు రాష్ట్రాలకే పరిమితమైందన్నారు.

రాజ్యాంగంతోపాటు, సహజవనరులపై సాధించిన విజయం:రాహుల్

స్పందించారు. ఈ ఫలితాలు అనూహ్యమని, సమగ్రంగా విశ్లేషిస్తామని అన్నారు. ఝార్ఖండ్‌లో ఫలితాలపై మాట్లాడుతూ.. రాజ్యాంగంతోపాటు నీరు, అడవులు, భూమిపై విపక్ష కూటమి (ఎజెఎం) సాధించిన విజయమన్నారు. వయనాడ్‌లో ప్రియాంక గాంధీ ని స్థానిక ఓటర్లు భారీ మెజార్టీతో గెలిపించినందుకు గర్విస్తున్నానన్నారు. ఈ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి ప్రియాంక పాటుపడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను అస్సలు ఊహించలేదని ప్రతిపక్ష నేత, శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే పేర్కొన్నారు. అధికార మహాయుతి ఒక కెరటంలా కాకుండా సునామీలా విరుచుకుపడిందని వ్యాఖ్యానించారు. ఫలితాలు ఎలా ఉన్నా.. మహారాష్ట్ర హక్కుల కోసం పోరాడుతూనే ఉంటామన్నారు.మహారాష్ట్ర ఫలితాలు ఆశ్చర్యకరమని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఎన్నికల పారదర్శకతపై తాము ప్రశ్నలను లేవనెత్తుతూనే ఉంటామన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఎన్నికల్లో పారదర్శకతకు సంబంధించిన సమస్యలను లేవనెత్తడం తమ బాధ్యతన్నారు. ఝార్ఖండ్ వాసులు తమ కోసం పనిచేసిన ప్రభుత్వాన్నే గెలిపించారని, విభజనవాద రాజకీయాలను తిరస్కరించారని వ్యాఖ్యానించారు.

మహారాష్ట్రలో ఇలాంటి ఫలితాలను ఊహించలేదు: ఖర్గే

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష మహా వికాస్ అఘాడీకు గట్టి ఎదురుదెబ్బ తగలడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. మహాయుతి కూటమి 230కి పైగా స్థానాల్లో అఖండ విజయం సాధించడంతో ఇలాంటి ఫలితాలను తాము ఊహించలేదన్నారు. ఈ పరిణామాన్ని లోతుగా పరిశీలించేందుకు, అసలు కారణాలేంటో తెలుసుకొనేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఛత్రపతి శివాజీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భావజాలానికి తామే నిజమైన ప్రతినిధులమని, తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఝార్ఖండ్ ప్రజలు మాత్రం తమ హక్కులు, నీరు, అటవీ, భూ సమస్యలకు ప్రాధాన్యమిచ్చారని ఖర్గే పేర్కొన్నారు. అందువల్లే విభజనవాద, నకిలీ రాజకీయాలను తిరస్కరించారన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతామని, ప్రజల గొంతుకను వినిపిస్తామన్నారు. ఝార్ఖండ్‌లో జవాబుదారీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

తెలంగాణలో త్వరలో ప్రజా తిరుగుబాటు రాబోతోంది

నరేంద్రమోదీ అభివృద్ధి మంత్రమే పనిచేసిందని, గతంలో కంటే ఎక్కువ మెజారిటీ సీట్లు బీజేపీ కూటమికి కట్టబెట్టడమే ఇందుకు నిదర్శనమ్నారు. కాంగ్రెస్ ఐరన్ లెగ్ పార్టీ అని, ఆ పార్టీతో జతకట్టిన పార్టీలన్నీ మునిగిపోతున్నాయన్నారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమని తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలుకాబోతున్నాయని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే అవకాశం, అవసరం బీజేపీకి లేదని చెప్పిన బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూల్చుకుంటారని చెప్పారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కరీంనగర్ లోని మహాశక్తి ఆలయ ఆవరణలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ హాట్ కామెంట్స్ చేశారు.మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయ దుందుబి మోగించింది. తెలంగాణలోని సర్వే సంస్థ పీపుల్స్ పల్స్ చెప్పినట్లుగా ఎన్డీఏ కూటమికి అద్భుతమైన మెజారిటీ లభించింది. మ్యాజిక్ ఫిగర్ దాటి 220పైగా సీట్లలో ఎన్డీఏ కూటమి విజయం సాధించబోతోంది. బీజేపీ గతంలో 105 స్థానాలు గెలిస్తే ఈసారి 120 దాటబోతున్నయ్ అని కాంగ్రెస్ పార్టీకి గతం కంటే తక్కువ సీట్లు వచ్చినయ్, కాంగ్రెస్ కూటమి అడ్రస్ గల్లంతైంది. ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా జనం నమ్మలేదని నరేంద్రమోదీ అభివృద్ధి మంత్రం పనిచేసిందన్నారు. ఒకసారి అధికారంలోకి వచ్చాక రెండోసారి మళ్లీ రావాలంటే మెజారిటీ తగ్గడం చూశాం అని కానీ మహారాష్ట్రలో గతం కంటే ఎక్కువ మెజారిటీ సీట్లు ఎన్డీఏ కూటమికి వచ్చాయన్నారు.ఒక్క మాటలో చెప్పాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ, కర్నాటక ప్రభుత్వాల వైఫల్యాలే మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి ఓటమికి ప్రధాన కారణమని ఆయా రాష్ట్రాల్లో ఒక్క హామీని అమలు చేయకుండానే అన్నీ చేసినట్లుగా కోట్లాది రూపాయల యాడ్స్ ఇచ్చి అబద్ధపు ప్రచారం చేయాలని చూసినా జనం నమ్మలేదు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు మహారాష్ట్రలో తిష్టవేసి పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచారం చేసినా పట్టించుకోలేదు. వాస్తవాలు గ్రహించి కాంగ్రెస్ కూటమిని చావు దెబ్బ కొట్టారు. మహారాష్ట్ర ప్రజలకు హ్యాట్సాఫ్ తెలిపారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు

కాలుష్య పరిశ్రమలను తెలంగాణలో అనుమతించం

తన సంకల్పమని చెప్పారు. సొంత నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనం కల్పించాలన్న ఆలోచనే తప్ప.. ఎవరికీ నష్టం కలిగించే ఉద్దేశం తనకు లేదన్నారు. ఉపాధికి అవకాశాలు పెంచే దిశగా ఇండస్ట్రియల్ కారిడార్‌లో కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. భూసేకరణ విషయంలో పరిహారం పెంచాలన్న అంశాన్ని పరిశీలిస్తామన్నారు. సీపీఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి, ఇతర నాయకులు సీఎంని కలిసిన వారిలో ఉన్నారు.

హైదరాబాద్ తాగునీటి అవసరాలపై దృష్టిసారించాలి

కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటి తరలింపు పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుంది, నీటి లభ్యత పైన పూర్తి అధ్యయనం చేయాలని సూచన.. చేశారు. వచ్చే నెల 1వ తేదీ వరకు టెండర్లకు వెళ్లేలా కార్యచరణ రూపొందించాలన్న సీఎం అందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. సమీక్షలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సెక్రటరీ ప్రశాంత్ జె. పాటిల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ సదస్సుకు రైతులు వెల్లువలా తరలిరావాలి

నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మహబూబ్ నగర్ రైతుల సభను బహిరంగ సభలా కాకుండా.. రైతులకు అవగాహన కల్పించే సదస్సుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా ప్రభుత్వ విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30న మహబూబ్ నగర్ లో జరుగనున్న రైతు సదస్సు పైన ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ముఖ్యమంత్రితో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అధునాతన సాగు పద్ధతులు, మెళకువలను రైతులకు తెలియజేసేలా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖల అధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాట్లు చేయాలని సూచించారు. అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల నూతన ఆవిష్కరణలు, రైతులకు ఉపయోగపడేందుకు అందుబాటులోకి వచ్చిన వివిధ కంపెనీ వినూత్న ఉత్పాదనలన్నీ ఇక్కడ స్టాళ్లల్లో ఉంచాలని సీఎం సూచించారు. అధునాతన పరికరాలు, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రోన్లు.. అన్నింటినీ అక్కడ ప్రయోగాత్మక ప్రదర్శనకు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రైతులందరూ 30న జరిగే సభకు అప్పటికప్పుడు వచ్చి వెళ్లే విధంగా కాకుండా రైతులకు అవగాహన కల్పించేలా మూడు రోజుల పాటు మహబూబ్ నగర్ రైతు సదస్సు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. 28వ తేదీ నుంచే ఈ స్టాళ్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. దీంతో రాష్ట్రంలోని రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేలా ఈ సదస్సు నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం 23 లక్షల మంది రైతులకు ఇప్పటికే రూ.2 లక్షల రుణమాఫీ జరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కొన్ని చోట్ల ఆధార్ నెంబర్ల తప్పులు, బ్యాంకు ఖాతాల్లో పేర్ల తప్పులు, కుటుంబాల నిర్ధారణ కారణాలతో కొందరికి రుణమాఫీ జరగ లేదని వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నివేదికను అందించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి. సీఎంవో స్పెషల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఒకే రోజున గ్రూప్-2, ఆర్ఆర్బీ పరీక్షలు

గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ గ్రూప్-2 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే గ్రూప్-2 సర్వీస్ పరీక్ష తేదీనే రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు పరీక్ష నిర్వహిస్తోంది. ఆర్ఆర్బీ జూనియర్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి డిసెంబర్ 16న పరీక్ష నిర్వహించనున్నారు.అయితే ఒకే రోజు రెండు పరీక్షలు ఉండడంతో ఏ పరీక్షకు హాజరవ్వాలో అని అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రూప్-2, ఆర్ఆర్బీ జేఈ రెండు పరీక్షలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఉన్నారు. ఈ నేపథ్యంలో రెండు పరీక్షలలో ఒకటి వదులుకోవాల్సి వస్తోందని అభ్యర్థులు వాపోతున్నారు. రెండు పరీక్షల్లో ఏదోకటి వాయిదా వేయాలని రైల్వే శాఖతో పాటు టీజీపీఎస్సీని కోరుతున్నారు

రైతులు పక్షాన పోరాడితే జైలుకు పంపుతున్నారు

మీ సామ్రాజ్యమా ?నాడు శిశుపాలుని పాపాలు లెక్క పెట్టినట్టు.. నేడు రేవంత్ పాపాలను ప్రజలు లెక్క పెడుతున్నారు. భూ కుంభకోణాలు, ఫార్మా విలేజ్ పేరిట దౌర్జన్యాలు చేస్తున్నారు. తమ భూములను ప్రభుత్వం దౌర్జన్యంగా గుంజుకుంటే ఇవ్వబోమన్న ఒకే ఒక్క మాటకి.. 30 మందికి పైగా రైతులు జైళ్లలో మగ్గుతున్నారు. వారి కుటుంబాలకు మేం ఒక్కటే చెబుతున్నాం.. మీరు భయపడాల్సిన అవసరం లేదు.. మీ వెనక కేసీఆర్ ఉన్నారు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుంది. రేవంత్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేకుండా గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. దేశ భవిష్యత్‌కు ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులనే విషయం మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఫలితాలతో తేలిపోయిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని కాంగ్రెస్ దేశంలో ప్రాంతీయ పార్టీలను నాశనం చేస్తోందని ఆక్షేపించారు. ఈ మేరకు భారాస సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.'కాంగ్రెస్ చేతగానీ, అసమర్థత కారణంగానే భాజపా మనుగడ కొనసాగుతోంది. ప్రాంతీయ పార్టీల కృషిని విస్మరిస్తూ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, భాజపాలు సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఘోర ఓటమి నుంచి కాంగ్రెస్‌ను కాపాడలేకపోయింది. ఆయన అసత్య ప్రచారాన్ని మరాఠా ప్రజలు నమ్మలేదు. ఇకనైనా తెలంగాణలో గెలిపించిన ప్రజల కోసం, వాళ్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చటం కోసం రేవంత్ పనిచేయాలి. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపై దృష్టి పెట్టాలన్నారు.

హిందీ మహావిద్యాలయం అనుమతులు రద్దు

హైదరాబాద్(జనంసాక్షి):హిందీ మహావిద్యాలయం అనుమతులను ఉస్మానియా యూనివర్సిటీ రద్దు చేసింది. విద్యార్థుల మార్కుల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఓయూ విచారణ కమిటీ తేల్చడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఓ ప్రైవేటు కళాశాలలో ఓయూ అధికారుల సంతకాలు ఫోర్జరీ జరిగినట్లు విచారణ కమిటీ ఇటీవల నిర్ధరించింది. ఈ మేరకు హిందీ మహావిద్యాలయం స్వయం ప్రతిపత్తిని రద్దు చేయాలని యూజీసీకి సిఫారసు చేసింది. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు కోర్సు పూర్తి చేసేందుకు ఓయూ అవకాశం కల్పించింది.

మరో 26 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

ఇంటిగ్రేడెట్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో.. ఒక్కో దాంట్లో 2,560 మంది విద్యార్థులు 4వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ (12వ తరగతి) వరకు చదువుకోనున్నారు. వీటిల్లో వేర్వేరు బ్లాక్‌లు ఉంటాయి. ప్రతి స్కూల్లో 30 మంది చొప్పున 120 మంది టీచర్లు పనిచేస్తారు. లైబ్రరీలో 5 వేల పుస్తకాలు, కంప్యూటర్ సెంటర్‌లో 60 కంప్యూటర్లు ఉంటాయి. అన్ని తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు ఉంటాయి. ఈ ఇంటిగ్రేటెడ్ గురుకుల భవనాలు నిర్మించే ప్రాంతాల్లో 25 ఏళ్ల కిందటి నుంచి అక్కడి ఉష్ణోగ్రతలు, వర్షపాతం, చలి, వేడిగాలుల తీవ్రత తదితర వాతావరణ అంశాల్ని ఆర్కిటెక్ సంస్థ పరిగణనలోకి తీసుకుంది. వాతావరణ అనుకూల భవనాలను డిజైన్ చేసింది. ప్రతి డార్మిటరీ గదిలో 10 బెడ్‌లు, రెండు బాత్‌రూములు ఉండేలా ప్రణాళిక రూపొందించారు..

మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదు

తెలంగాణ వాసులు కాంగ్రెస్ అబద్ధపు హామీలపై అక్కడ ప్రచారం చేశారని చెప్పారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిని చవిచూసిందని హరీశ్ రావు చెప్పుకొచ్చారు.ఐదు గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీని ఆ రాష్ట్ర ప్రజలు నమ్మలేదని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారని ఈ ఎన్నికల ద్వారా తేలిందని మాజీ మంత్రి అన్నారు. తెలంగాణలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని హరీశ్ రావు అన్నారు. ఇక్కడ పథకాలు అమలు చేయకుండా మహారాష్ట్రలో రూ.3వేలు ఇస్తామనడాన్ని ఆ రాష్ట్ర ప్రజలు గమనించారని ఆయన చెప్పుకొచ్చారు..

15 రాష్ట్రాల్లో ఉప ఎన్నికల్లో ఎన్డీఏ ఆదిపత్యం

న్యూఢిల్లీ(జనంసాక్షి):మహారాష్ట్ర, ఝార్ఖండ్‌ల అసెంబ్లీ ఎన్నికలు సహా 15 రాష్ట్రాల్లో 48 అసెంబ్లీ స్థానాలు, రెండు లోక్‌సభ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. వీటి ఫలితాలు వెలువడ్డాయి. మహారాష్ట్రలో మహాయుతి, ఝార్ఖండ్‌లో జేఎంఎం-కాంగ్రెస్‌లతో కూడిన విపక్ష కూటమి ఘన విజయం సాధించింది. అనేక రాష్ట్రాల ఉప ఎన్నికల్లోనూ భాజపా హవా కొనసాగించింది. అస్సాం, బిహార్, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్‌లలో మెజార్టీ స్థానాలు ఎన్డీయే గెలుచుకోగా.. బెంగాల్‌లో మాత్రం ఆరు స్థానాలను టీఎంసీ కైవసం చేసుకుంది. ఆయా రాష్ట్రాల ఉప ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే.. అస్సాంలో ఐదు స్థానాలకు ఐదింటినీ ఎన్డీయే కైవసం చేసుకుంది. సమగురి నియోజకవర్గంలో పోటీ ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ ఓటమి చవిచూసింది. బిహార్‌లో నాలుగు స్థానాలను ఎన్డీయే గెలుచుకుంది. రెండు స్థానాల్లో భాజపా అభ్యర్థులు, హిందుస్థానీ అవామ్ మోర్చా-ఊంఓజేడీయూలు ఒక్కోచోట విజయం సాధించాయి. ప్రశాంత్ కిశోర్ పార్టీ తరఫున అభ్యర్థులను నిలబెట్టినప్పటికీ.. ఏ ఒక్కరూ విజయం సాధించలేదు.ఛత్తీస్‌గఢ్‌లో ఒక స్థానానికి ఉప ఎన్నిక జరిగ్గా.. అందులో భాజపా అభ్యర్థి సునీల్ కుమార్ సోనీ విజయం సాధించారు. గుజరాత్‌లో వ

నకిలీ పత్రాలతో ల్యాండ్ మాఫియా భూకబ్జాకు యత్నం

- కరీంనగర్‌లో బట్టబయలైన మరో కేసు
- నిందితుల్లో మాజీమంత్రి గంగుల అనుచరుడు!
- ముగ్గురు అరెస్ట్.. ఒకరు పరార్

కరీంనగర్ బ్యూరో (జనంసాక్షి) : కరీంనగర్‌లో తేనెతుట్టెను కదిపిన చందంగా భూకబ్జాదారుల ఆగడాలు ఇంకా బట్టబయలవుతూనే ఉన్నాయి. నకిలీ పత్రాలతో భూమిని కాజేయాలనుకున్న ల్యాండ్ మాఫియా గుట్టు మరొకటి రట్టయ్యింది. పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేయగా.. తాజాగా శనివారం ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఒకరు పరారీలో ఉన్నారు. నిందితుల్లో ఒకరు మాజీమంత్రి గంగుల కమలాకర్‌కు చెందిన అనుచరుడు ఉన్నట్టు తెలుస్తోంది.

బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ ఫతేపురకు చెందిన షేక్ అబూబకర్ 1992లో రేకుర్తి శివారులోని సర్వే నంబర్ 79/2 లో గల 8.12 ఎకరాల భూమిని సాలెష్ బి నుండి కొనుగోలు చేశారు. 1996లో వెంచర్‌గా మార్చి పలువురికి విక్రయించాడు. అందులో ప్లాట్ నెంబర్ 311లో గల 200 గజాల స్థలాన్ని 1996లో గొర్ల లక్ష్మికి, ఆమె ఆ స్థలాన్ని 2010లో మేడి శెట్టి లచ్చయ్యకు, మేడిశెట్టి లచ్చయ్య అతని అవసరాల నిమిత్తం 2011లో గుర్రం బాలనరేంధేర్‌కు విక్రయించాడు. ఈ ప్లాట్ నెంబర్ 311 పక్కనే గల 312, 313 ప్లాట్లలో 400 గజాల స్థలం యజమాని షేక్ అబూబకర్‌పైనే ఉంది. దాన్ని ఎవరికీ విక్రయించలేదు. అదే 400 గజాల స్థలాన్ని కాజేయాలనే దురుద్దేశంతో తన స్థలానికి పక్క ప్లాట్ యజమానిగా వున్న గుర్రం బాలనరేందర్ (37), గుర్రం రాజయ్య, ఉప్పు శ్రీనివాస్, చీటీ ఉపేందర్ రావులు పథకం పన్నారం. రేకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేశారు. తప్పుడు ఇంటి నెంబర్ సృష్టించారు. దానిద్వారా 2022లో గంగాధర సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి గిఫ్ట్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తర్వాత సప్లిమెంట్ డీడ్ ద్వారా 312, 313 ప్లాట్లను రిజిస్టర్ ఆఫీస్ నందు నమోదు చేపించి 312 నెంబర్ ప్లాటును చీటీ ఉపేందర్ రావు పేరున, 313 ప్లాట్‌ను ఉప్పు శ్రీనివాస్ పేరున మోసపూరితంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ భూమి కోసం వస్తే చంపేస్తామని అసలు యజమానిని బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో బాధితుడు అబూబకర్ కరీంనగర్ టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసుల విచారణలో బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్న విషయాలు నిజమేనని తేలాయి. దీంతో గుర్రం బాలనరేందర్ (ఏ1), ఉప్పు శ్రీనివాస్ (ఏ3), చీటీ ఉపేందర్ రావు (ఏ4)లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గుర్రం రాజయ్య (ఏ2) పరారీలో వున్నాడు. నిందితులపై కరీంనగర్ టూ టౌన్‌లో 420, 467, 468, 471, 120-బి, 506 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు.

సమర్థవంతంగా ఉచిత బస్సు ప్రయాణ పథకం

- టీజీఎస్ఆర్టీసీ పనితీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు

హైదరాబాద్, నవంబర్ 23 (జనంసాక్షి) : ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకం సమర్థవంతంగా అమలవుతోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్‌లోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పనితీరుపై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, కొత్త బస్సుల కొనుగోలు, లాజిస్టిక్స్, ఆర్థిక పరమైన అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రికి ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని ఆర్టీసీ సమర్థవంతంగా అమలు చేస్తోందని, సంస్థలోని ప్రతి ఒక్క సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ పథకంలో భాగంగా ఈ నెల 20 వరకు 111 కోట్ల జీరో టికెట్లకు సంస్థ జారీ చేసిందని, ఫలితంగా రూ.3747 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన టికెట్ల రీయింబర్స్‌మెంట్‌ను ఆర్టీసీకి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోందని వివరించారు. మహాలక్ష్మి పథకం వల్ల గతంలో నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల్లోకి వెళ్లిందని, రాష్ట్ర ప్రజా రవాణా వ్యవస్థకు ఇది శుభసూచకమని అన్నారు. ఈ పథకం అమలుకు ముందు 69 శాతంగా ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్).. ప్రస్తుతం 94 శాతానికి పెరిగిందని గుర్తు చేశారు. మొత్తం ప్రయాణికుల్లో 65.56 శాతం మహిళలే ఉంటున్నారని వివరించారు. ఈ పథకాన్ని వినియోగించుకుంటోన్న మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతోందని, రద్దీకి అనుగుణంగా కొత్త బస్సుల కొనుగోలుకు ప్రణాళికను రూపొందించుకోవాలని ఆర్టీసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 1389 కొత్త బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేసిందని తెలిపారు. రాష్ట్రంలోని బస్ స్టేషన్లను ఆధునీకరించాలని సూచించారు. ఇటీవల ప్రారంభించిన కార్గో హెూం డెలివరీని సదుపాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మరణించిన, మెడికల్ అన్‌ఫిట్ అయిన సిబ్బంది జీవిత భాగస్వాములకు, పిల్లలకు ఇచ్చే కారుణ్య ఉద్యోగాల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వినోద్ కుమార్, ఫైనాన్స్ అడ్వజర్ విజయపుష్పతో పాటు హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

కారులో నగదు చోరీ కేసులో నిందితుని అరెస్టు

జోగులాంబ గద్వాల్, నవంబర్ 23 (జనంసాక్షి) : గద్వాల జిల్లా కేంద్రంలో కొద్ది రోజులు క్రితం పార్క్ చేసిన కారులోంచి నగదు ఎత్తుకెళ్లిన కేసును పోలీసులు ఛేదించారు. నిందితులను అరెస్ట్ చేసిన నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గద్వాల్‌లోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న భాగ్యలక్ష్మి హోటల్ ముందు పార్క్ చేసిన కారులోంచి 3,60,000 రూపాయాల నగదును గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. దీంతో బాధితుడు గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు శనివారం ఎర్రవల్లి చౌరస్తాలో గద్వాల్ టౌన్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. 3,10,000 రూపాయాల నగదు స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. అలాగే జిల్లాలో గత కొన్ని రోజులుగా నిరుద్యోగులకు రైల్వే డిపార్ట్‌మెంట్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగుల నుంచి 6,00,000 డబ్బులు వసూలు చేసిన అంకితను పోలీసులు అరెస్ట్ చేశారు. రెండు కేసుల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ టీ శ్రీనివాస్ రావు అభినందించి వారికి రివార్డులు అందజేశారు.

గిరిజన జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 23(జనం సాక్షి): తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ములుగు, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాలలో గల గిరిజన జర్నలిస్టులకు శిక్షణ తరగతులు డిసెంబర్ మాసంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, కావున జిల్లాలోని ఆసక్తి గల గిరిజన వర్కింగ్ జర్నలిస్టులు శిక్షణా తరగతులకు హాజరుకావడానికి తమ పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయాలలో నమోదు చేయించుకోవాల్సిందిగా జిల్లా పౌరసంబంధాల అధికారి పి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

గంజాయి సాగు చేసిన వ్యక్తికి జైలు

సంగారెడ్డి, నవంబర్23 (జనంసాక్షి) : పంటతోపాటు పంట చేనులో గంజాయి మొక్కలు సాగిస్తే లక్షల లాభం గడించవచ్చునని భావించిన వ్యక్తికి సంగారెడ్డిలో ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ. 25000 జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి తీర్పునిచ్చారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్దలోని గ్రామంలో మంగలి వెంకటేశం అనే వ్యక్తి గంజాయి సాగు చేశాడు. 2018 నవంబర్ 6న ఎక్సైజ్ సీఐ మధుబాబు సిబ్బందితో దాడి చేసి 36 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సాగు చేసిన వ్యక్తిపై నమోదు చేసిన కేసు శనివారం సంగారెడ్డి జిల్లాలోని ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి జయంతి గంజాయి సాగు వెంకటేశ్వర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 25000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. గంజాయి సాగు చేసిన వ్యక్తికి శిక్ష పడడానికి అన్ని రకాల చర్యలు చేపట్టిన ఎక్సైజ్ సీఐ మధుబాబు తో పాటు సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి. కమలహాసన్ రెడ్డి, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కే ఏ బి శాస్త్రి, అభినందించారు.

పత్తి కొనుగోళ్లపై అనవసర రాద్ధాంతం

హైదరాబాద్, నవంబర్ 23 (జనంసాక్షి) : పత్తి కొనుగోళ్లలో ఎలాంటి సమస్య లేదని, బీఆర్ఎస్ కావాలనే రాద్ధాంతం చేస్తోందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి అన్నారు. ఖమ్మంలో హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై లేని పోని ఆరోపణలు చేశాడని ÷ర్?అయ్యారు. గాంధీ భవన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ 'అధికారం దక్కించుకోవాలనే అసహనంతో హరీశ్ ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు. పత్తిని ఉదయం 8 గంటలకు ఎందుకు కొనుగోలు చేయలేదని అంటుండు...8 గంటలకు ఎక్కడైనా కొనుగోలు చేస్తరా? ఇప్పటికే 3,66,140 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని ప్రభుత్వం కొనుగోలు చేసింది. వారం నుంచి రైతుల ఖాతాల్లో బోనస్ పడుతుంది. ఏనుముల రేవంత్ అంటే ఎగ్గొట్టే రేవంత్ అంటుండు.కానీ ఏనుముల అంటే ఎస్యూరెన్సు రేవంత్ రెడ్డి. భట్టి అంటేనే బ్రాండ్ అని హరీశ్ రావు గుర్తు పెట్టుకోవాలి' అని సూచించారు.

ఎన్నారై బీఆర్ఎస్ యూకే నూతన కార్యవర్గం ఎన్నిక

- యూకే నూతన అధ్యక్షుడిగా నవీన్ రెడ్డి

ఎన్నారై బీఆర్ఎస్ యూకే నూతన కార్యవర్గాన్ని ఎన్నారై బీఆర్ఎస్ కోఆర్డినేటర్ మహేష్ బిగాల మరియు ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం సంయుక్తంగా ప్రకటించారు. అనిల్ కూర్మాచలం నేతృత్వంలో యూకే లో మొట్ట మొదటగా ఎన్నారై బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసి, గత 14 సంవత్సరాలుగా అటు తెలంగాణ ఉద్యమంలో ఇటూ బంగారు తెలంగాణ నిర్మాణంలోనూ క్రియాశీలక పాత్ర పోషిస్తూ, నేడు ప్రతిపక్షపాత్రను కూడా సమర్థవంతంగా పోషిస్తుందని మహేష్ బిగాల తెలిపారు. ప్రస్తుత అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి గత 6 సంవత్సరాలుగా యూకే లో పార్టీకి ఎంతో సేవ చేసిన ఎన్నో కార్యక్రమాలు చేపట్టి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని మహేష్ బిగాల అభినందించారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి, రానున్న రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపుకి స్పందించి కెసిఆర్ గారి నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చెయ్యాలని మహేష్ బిగాల మరియు అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం నూతన కమిటీ సభ్యులని కోరారు.

అధ్యక్షులుగా నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా హరి నవాపేట్, గొట్టిముక్కుల సతీష్ రెడ్డి, సత్య మూర్తి చిలుముల, రవి కుమార్ రేటినేని, ప్రధాన కార్యదర్శిగా రత్నాకర్ కడుదుల, అడ్వైజరీ బోర్డు చైర్మన్‌గా సీక చంద్ర శేఖర్ గౌడ్, అడ్వైజరీ బోర్డు వైస్ చైర్మన్లుగా శ్రీకాంత్ జెల్ల, గణేష్ కుప్పాల, అడ్వైజరీ బోర్డు సభ్యులుగా దొంతుల వెంకట్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ వీర, మధుసూదన్ రెడ్డి, సేరు సంజయ్, కార్యదర్శులుగా సతీష్ రెడ్డి బండ, సురేష్ గోపతి, మల్లా రెడ్డి, అబ్దుల్ జాఫర్, శివ కుమార్ గౌడ్ చలపురం, కార్యదర్శి - ఐటీ, మీడియా, పీఆర్‌గా రవి ప్రదీప్ పులుసు, కోశాధికారిగా సురేష్ బుడగం, కమ్యూనిటీ అఫైర్స్ చైర్మన్‌గా రమేష్ ఇస్సంపల్లి, కమ్యూనిటీ అఫైర్స్ వైస్ చైర్మన్లుగా శ్రీధర్ రావు తక్కలపల్లి, గణేష్ పాస్తం, లండన్ ఇంచార్జ్‌గా సత్యపాల్ రెడ్డి పింగలి, సంయుక్త కార్యదర్శులుగా నవీన్ మాదిరెడ్డి, ప్రశాంత్ రావు కటికనేని, రామకృష్ణ కలకుంట్ల, యూత్ వింగ్ కార్యదర్శిగా ప్రశాంత్ మామిడాల, శ్రావణ్ ముద్దుబిడ్డ, అధికార ప్రతినిధులుగా రవి ప్రదీప్ పులుసు, రవి కుమార్ రేటినేని, రమేష్ ఇస్సంపల్లి, గణేష్ కుప్పాల, సురేష్ గోపతి, సాయి బాబా కోట్ల, సతీష్ రెడ్డి బండ, అబ్దుల్ జాఫర్, సోషల్ మీడియా కన్వీనర్స్‌గా సత్య మూర్తి చిలుముల, రవి ప్రదీప్ పులుసు, సాయి బాబా కోట్ల, అంజన్ రావు, రమేష్ కట్టా, మెంబర్షిప్ కో ఆర్డినేటర్‌గా అంజన్ రావు, రీజినల్ ఇంచార్జ్‌గా రాజేష్ వర్మ (మిల్టన్ కీన్స్), సతీష్ రెడ్డి బండ (రీడింగ్), శివ గౌడ్ (లీడ్స్), రమేష్ కట్ట (కోవెంట్రీ),నార్త్ ఐర్లాండ్ ఇంచార్జ్‌గా సాయి బాబా కోట్ల, ఈవెంట్స్ ఇంచార్జ్‌గా తరుణ్ లునావత్, ఇస్మాయిల్ (అబ్బు) ఎంపికయ్యారు.

అమృత్ టెండర్లపై తప్పుడు ఆరోపణలు

- కెటిఆర్‌పై క్రిమినల్ పిటిషన్ వేసిన సృజన్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 23 (జనంసాక్షి) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలైంది. కేటీఆర్‌పై వ్యాపారవేత్త సూదిని సృజన్ రెడ్డి క్రిమినల్ పిటిషన్ ఫైల్ చేశారు. అమృత్ టెండర్లపై నిరాధారమైన ఆరోపణలు చేస్తుండడంతో తాను కోర్టుకెక్కినట్లు సృజన్ రెడ్డి తెలిపారు. అమృత్ టెండర్ల విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించేలా ఎమ్మెల్యే కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ సృజన్ రెడ్డి పిటిషన్ వేశారు. 2011లో శోధ కన్‌స్ట్రక్షన్స్ ప్రారంభమయ్యిందని, ఆ కంపెనీకి ఎండీగా కందాల దీప్తిరెడ్డి వ్యవరిస్తున్నారని ఆయన తెలిపారు. ఆ సంస్థలో తనకు ఎటువంటి షేర్లు లేవని చెప్పారు. కనీసం తాను కంపెనీ డైరెక్టర్ కూడా కాదని స్పష్టం చేశారు. అయితే శోధ కన్‌స్ట్రక్షన్స్‌తో తనను లింక్ చేస్తూ కేటీఆర్ అందర్నీ తప్పుదారి పట్టిస్తున్నారంటూ సృజన్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. అమృత్-2లో ప్యాకేజీ-1 కాంట్రాక్ట్‌ను ఏఎమ్ఆర్-శోధ-ఐహెచ్‌పీ జాయింట్ వెంచర్ కింద దక్కించుకున్నారని ఆయన తెలిపారు.

తెలంగాణలో త్వరలో రిక్రూట్‌మెంట్ ర్యాలీ

హైదరాబాద్, నవంబర్ 23 (జనంసాక్షి) : సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలనుకునే యువతకు అద్భుతం అవకాశం.. అలాంటి వారి కోసం తెలంగాణలో త్వరలో రిక్రూట్ మెంట్ ర్యాలీ జరగనుంది. తెలంగాణలోని 33 జిల్లాల నుండి సైన్యంలోకి ఆభ్యర్థులను అగ్నివీరులుగా చేర్చుకొవడానికి ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ నిర్వహించనుంది.. సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలనుకునే యువతకు అద్భుతం అవకాశం.. అలాంటి వారి కోసం తెలంగాణలో త్వరలో రిక్రూట్ మెంట్ ర్యాలీ జరగనుంది. తెలంగాణలోని 33 జిల్లాల నుండి సైన్యంలోకి ఆభ్యర్థులను అగ్నివీరులుగా చేర్చుకొవడానికి ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ నిర్వహించనుంది.. 08 డిసెంబర్ 2024 నుంచి 16 డిసెంబర్ 2024 వరకు రంగారెడ్డి జిల్లాలోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియం (గచ్చిబౌలి స్టేడియం) లో తెలంగాణ అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ 2024 జరగనుంది.. తెలంగాణ లోని 33 జిల్లాలైన ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కుమురంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మెదక్, మంచిర్యాల, మేడ్చల్-మల్కాజిగిరి, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి అభ్యర్థులకు అగ్నివీర్ జనరల్ డూటి, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్ / స్టోర్ కీపర్ అగ్నివీర్ ట్రెడ్స్ మెన్ 10వ తరగతి ఉత్తీర్ణత, అగ్నివీర్ ట్రేడ్స్ మెన్ 8వ తరగతి ఉత్తీర్ణత కేటగిరీలకు ర్యాలీ నిర్వహించనున్నారు.మహిళా మిలిటరీ పోలీస్ అభ్యర్థులకు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు కేంద్ర పాలిత ప్రాంతం, పుదుచ్చేరి (కరైకల్ - యానాం) నుంచి మహిళా మిలిటరీ పోలీస్ అభ్యర్థులు, ఫిబ్రవరి 12, 2024 నాటి ర్యాలీ నోటిఫికేషన్ ప్రకారం ర్యాలీ సైట్ కి అన్ని డాక్యుమెంట్ లను తీసుకురావాలని ఆర్మీ అధికారులు ప్రకటనలో తెలిపారు.రిక్రూట్ మెంట్ ప్రక్రియ పూర్తిగా అటోమేటేడ్, ఫెయిర్, పారదర్శకంగా ఉంటుంది. ఎవరైనా ఉత్తర్ణత సాధించడానికి లేదా నమోదు చేసుకోవడానికి సహాయం చేయగలమని క్లెయిమ్ చేసే మోసపూరిత ట్వీట్లు / మోసగాళ్ల నుంచి అభ్యర్థులు జాగ్రత్త వహించాలి. రిక్రూట్ మెంట్ కార్యాలయం (టెలి నంబర్ 040-27740059, 27740205) నుంచి అన్ని రిక్రూట్ మెంట్ సంబంధిత సందేహాలను అడిగి తెలుసుకోవచ్చు..

అబద్దాల ప్రచారంలో కెటిఆర్, హరీష్ పోటీ

- ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుసాయి

హైదరాబాద్, నవంబర్23 (జనంసాక్షి) : మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు అబద్దాలు చెప్పడంలో పోటీ పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుసాయి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణకు అవార్డు వస్తే మాజీ సీఎం కేసీఆర్ వల్లే అవార్డు వచ్చిందని కేటీఆర్ అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. దినం దినం కేటీఆర్ దిమాక్ చిన్నగా అవుతోందని విమర్శలు చేశారు. శనివారం)గాంధీభవన్‌లో మెట్టుసాయి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్, తాగడం వల్లనో కానీ కేటీఆర్ పిచ్చోడిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అబద్దాల యూనివర్సిటీలో పట్టా పొందిన వ్యక్తి కేటీఆర్ అని దెప్పిపొడిచారు. దాచేసిన సత్యం అంటూ అసలు సత్యాన్ని కేటీఆర్ దాచేశారని ఆరోపించారు.కేటీఆర్ జీవితంలో ఒక్కరోజైనా అబద్దాలు చెప్పకుండా ఉంటాడా అని ప్రశ్నించారు. కేసీఆర్ అబద్దాల రికార్డు బ్రేక్ చేసేందుకు కేటీఆర్ కష్టపడుతున్నారని అన్నారు. కేటీఆర్ మెదడుకు చిల్లు పడితే తమ ప్రభుత్వం తరపున వైద్యం చేయిస్తామని అన్నారు. కేటీఆర్ మాటలకు మత్స్యకారులు నవ్వుతున్నారని విమర్శించారు. తమ హయాంలో చేసిన పనిని కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే అది తమ ఘనత అంటూ కేటీఆర్ చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఇందిరా మహిళా శక్తికి అవార్డు వచ్చింది. అది ఎవరిదో కేటీఆర్ చెప్పాలని అన్నారు. రేవంత్ ప్రత్యేక శ్రద్ధతో మహిళాభివృద్ధికి పథకం తీసుకువస్తే ఆ క్రెడిట్ మీరు తీసుకుంటారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మహిళలకు ఇచ్చిన సబ్సిడీని తాము పెంచామని గుర్తుచేశారు. 32 మొబైల్ ఫిష్ క్యాంటీన్లు ప్రారంభించామని గుర్తుచేశారు. రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచేందుకు తీసుకున్న నిర్ణయాలకు తమకు అవార్డు వచ్చిందని తెలిపారు. బీమా పథకం ద్వారా 4 లక్షల 16 మంది సభ్యుల జీవితాలు కాపాడేందుకు రూ.139 కోట్లు ప్రీమియం చెల్లించినందుకు అవార్డు వచ్చిందని మెట్టుసాయి పేర్కొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎల్టీఐ మైండ్‌ట్రీ అధ్యక్షులు సుధీర్ చతుర్వేది
- ఉత్సుకత, ధైర్యం, ఏకాగ్రత వీడకూడదు
- ఘనంగా విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ 30వ స్నాతకోత్సవం

హైదరాబాద్, నవంబర్ 23 (జనంసాక్షి) : ప్రపంచంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్య అతిథి ఎల్టీఐ మైండ్‌ట్రీ అధ్యక్షులు సుధీర్ చతుర్వేది తెలిపారు. విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (వీజేఐఎం) 30వ స్నాతకోత్సవాన్ని బాచుపల్లి క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు సర్వం అందుబాటులో ఉన్నట్లు చెప్పాలని ఉందన్నారు. కానీ, నిజాయితీగా చెప్పాలంటే అత్యంత అనిశ్చిత కాలంలో ఉన్నామన్నారు. భౌగోళిక, వాతావరణ, జనాభా, శక్తి సంక్షోభంలో ఉన్నామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మార్పులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. అయితే, ప్రతి సంక్షోభం ఒక ప్రమాదాన్ని, ఒక అవకాశాన్ని అందిస్తుందని చెప్పారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడం అంత సులభం కాదన్నారు. దీని కోసం పోరాడాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాలను చేజిక్కించుకోవడానికి కొన్ని విషయాలలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉత్సుకతతో ఉండాలని తెలిపారు. మనలో ఉన్న ప్రత్యేకతను తెలుసుకోవాలన్నారు. దానిని సమర్థవంతంగా ఉపయోగించాలని చెప్పారు. ధైర్యంగా ఉండాలన్నారు. శక్తివంతంగా ఉండాలని తెలిపారు. పాజిటివ్ దృక్పథం అలవర్చుకోవాలన్నారు. మంచి వ్యక్తిగా ఉండాలని పేర్కొన్నారు. శాంతి దూతగా పేరు తెచ్చుకోవాలన్నారు. పని పూర్తి చేసే వ్యక్తిగా గుర్తింపు పొందాలన్నారు. మార్పు తీసుకురావడానికి ప్రయత్నించాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలన్నారు.

వ్యక్తిగత విషయాలు కొన్ని పంచుకోవాలని ఉందన్నారు. ఆయన మాటల్లో.. 'నేను రెండు ఎంబీఏలు చేశాను. అందులో మొదటి ఎంబీఏలో ప్రేమలో పడిపోయాను. అయితే, నోట్స్ చదవడం ద్వారా నేను డిస్టింక్షన్ సాధించాను. నేను ట్రేడర్ కావడానికి లీడ్స్ యూనివర్శిటీలో ఫైనాన్స్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్‌లో ఎంబీఏ చేశాను. నేను నేర్చుకున్న ఏకైక విషయం ఏమిటంటే.. మార్కెటింగ్‌కు కట్టుబడి ఉండాలని అనుకున్నాను. అందులో ఒక పాఠం ఉంది. దేవుడు మీకు కొన్ని సూపర్ పవర్స్ ఇస్తాడు, వాటిని ఉపయోగించుకోవాలి. నేను డ్యూక్, హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, వార్టన్‌లలో చదువుకున్నాను. నేను జీవితకాల అభ్యాసాన్ని నమ్ముతాను' అని తెలిపారు. ఈ సందర్భంగా విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ భరత్ భూషణ్ సింగ్ మాట్లాడుతూ నాణ్యత, నిజాయితీ విజ్ఞాన ఇనిస్టిట్యూట్ ప్రధాన విలువలు అన్నారు. ఈ విలువలను కొనసాగించడానికి నిబద్ధతతో ఉన్నామని చెప్పారు. ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, థాయ్‌లాండ్, హార్వర్డ్ బిజినెస్ పబ్లికేషన్‌తో విద్యాపరమైన సహకారాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా విజ్ఞాన జ్యోతి వైస్ ప్రెసిడెంట్ వీ

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
24 నవంబర్ 2024

ఝార్ఖండ్ ఎన్నికల ఫలితాలు

చాలా నేర్పాయి..!!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమికి ఏమి నేర్పాయి? ఝార్ఖండ్ ఎన్నికల ఫలితాలు బీజేపీకి ఏమినేర్పనవి? ఝార్ఖండ్‌లో ఒక వర్గం ప్రజలను, మీరు బాంగ్లాదేశ్ చొరుబాటు దారులు అంటూ, బీజేపీ అధికారంలోకి వస్తే చొరుబాటుదారులను బయటకు పంపుతామని పీఎం నరేంద్ర మోడీ, హెూమ్ మంత్రి అమిత్ షా సహా పేర్కొన్నారు. యూపి సీఎం యోగి ఆదిత్యనాథ్, అసోమ్ సీఎం హేమంత్ బిస్వ శర్మ లు అయితే మరీ దారుణంగా ప్రచారం చేసారు. విషపు విద్వేషాలు రెచ్చ గొట్టే ఉపన్యాసాలు చేసారు.

జెఎంఎం సీఎం హేమంత్ సోరెన్ మీద, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మీద దుష్ప్రచారం చేశారు. ఇక్కడ బీజేపీ గెలువడం ద్వారా ప్రకృతి ఇచ్చిన ఖనిజ సంపదను అంతా అదాని పాలు అవుందని ఇండియా కూటమి చెప్పిన విషయాలను జనం నమ్మారు. మాజీ సీఎం చంపాయ్ సోరెన్ బీజేపీ లో చేరిన ప్రభావం అక్కడ పనిచేయలేదు. ఆదివాసీల హక్కులు ఒక జార్ఖండ్‌లో మాత్రమే కాదు, దేశం మొత్తంలో ఎలా హరించబడినారో జార్ఖండ్ ఆదివాసీలు అర్థం చేసుకున్నారు. అందుకే అక్కడ బీజేపీని తిప్పికొట్టారు. హేమంత్ సోరెన్‌ను అక్కడి ప్రజలు నమ్మారు. ఇండియా కూటమి ఐక్యతను ఆమోదించారు. బీజేపీకి మంచి ఝట్కా ఇచ్చారు. సౌత్ ఇండియా మాదిరి జార్ఖండ్‌లో మెజారిటీ ప్రజలు బీజేపీని ఆమోదించ లేదు. మహారాష్ట్రలో ఎన్‌సిపి, శివసేన పార్టీల రాజకీయాల్లో ఇప్పుడు ఉద్ధవ్ ఠాక్రే, శరద్ పవార్‌లకు కోలుకోలేని దెబ్బ తగిలింది. కాంగ్రెస్ కూడా భారీగా నష్టపోయింది. ధారవి అనేది ఉండ కుండా అవుతుంది. అదానికి మొత్తం అప్పజెబుతారని, ఐదు లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్న పెద్ద ప్రాజెక్ట్ ముంబై నుంచి గుజరాత్ కు తరలించుకుని పోయారని, రైతులకు ఇస్తామన్న ఎమ్మెస్పి ఇవ్వని వస్తావ విషయాలను ఇండియా కూటమి వివరించినప్పటికి జనం స్పందించలేదు. రైతుల ఆత్మహత్య ల పైనను స్పందన లేదు. బీజేపీ, అజిత్ పవార్ ఎన్సిపి, సీఎం ఏక్నాథ్ షిండే శివసేన కు ఆమోదం తెలిపారు. ఒరిజినల్, వారసులు ఆయా పార్టీ లకు వారే అని వారికి మెజారిటీ సీట్లు ఇచ్చిన వాళ్ళు తెల్చేశారు. మళ్ళీ ఎన్డిఏ కూటమి కి షిండే సీఎం అవుతారా? అజిత్ పవార్ సీఎం అవుతాడా లేక బీజేపీ నేత పడ్నవిస్ సీఎం అవుతారా! తెలితే గాని, తదుపరి మహారాష్ట్ర రాజకీయాల గురించి మాట్లాడలేము! ఆ రాష్ట్రంలో ఎప్పుడు ఎవరు ఏ పార్టీ లో ఉంటారో తెలియదు! ఎవరికి ఎవరు చేయిస్తారో తెలియదు. అక్కడ పవర్ మొత్తం ఒక మ్యూజికల్ చైర్ లాంటింది. వెయిట్ అండ్ సీ! బీజేపీ హిందూ, ముస్లిం రాజకీయాలు కొంత మహారాష్ట్రలో పని చేసాయా?లేక ఎంఐఎం,బిఎస్పి, ప్రకాష్ అంబేద్కర్ లాంటి నేతల కూటమి వల్ల ఓట్లు చీలిపోయి ఇండియా కూటమికి ఘోర పరాజయం లభించిందా? ఇంకా రెండు,మూడు రోజులైతే ఓట్ల లెక్కలు చూస్తే విషయం మీద ఒక క్లారిటీ వస్తుంది. ఏదైమైనా ఝార?ండ్ ఓటర్లు, మహారాష్ట్ర ఓటర్లకన్నా గొప్ప వాళ్ళు అని అనక తప్పదు. వారే పిడిత, తాడిత ప్రజల మార్గదర్శకులు. అక్కడి ప్రజల తీర్పు చాలా విషయాలకు దిక్సూచిలాంటివి అనక తప్పదు. ఇక కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వదిలిన సీటులో సోదరి ప్రియాంక గాంధీ రాహుల్ కన్నా అత్యధిక నాలుగు లక్షల మెజారిటీ తో గెలిచి పార్లమెంట్ లోకి వెళు తుందడం, కాంగ్రెస్ కు, ఈ దేశానికీ శుభసూచం కాగా, బీజేపీకి మింగుడు పడని విషయం.

జనంసాక్షి

ఇక పార్లమెంటులో.. ఈ కాలపు ఇందిరమ్మ

ఇందిరాగాంధీ రూపురేఖలకు దగ్గరగా ఉండే ప్రియాంకా గాంధీ సేవలను వ్యూహాత్మకంగానే కడపటి తెలంగాణ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ వినియోగించింది. తాతల కాలం నుంచి చెక్కు చెదరని ఓటు బ్యాంకు గల సెక్షన్లను ఆ విధంగా పార్టీ ఆకర్షించింది. ఇందిరమ్మ పోలికలు గల ప్రియాంకా గాంధీలో ముఖ్యంగా పాత తరం వారు ఇందిరమ్మనే చూస్తారు. అయాచితంగా హస్తం పార్టీకి అడ్వాంటేజ్. పోయిన ఎలక్షన్లలో రేవంత్ రెడ్డి నాయకత్వంపై గరిష్ట అంచనాలు హెూరెత్తాయి. అందుకు తగ్గట్టుగానే ఫలితాలు దక్కాయి. వైఎస్సార్ వస్త్రధారణ జ్ఞప్తికి వచ్చేలా భట్టి విక్రమార్క మల్లు ఆహార్యమూ తన పాదయాత్రకు జనాకర్షణలో కలిసొచ్చింది. రాహుల్ గాంధీ కూడా భట్టి గెటప్ ఇలానే కొనసాగాలని కోరుకుంటారట. ఆ రకమైన బహుముఖ ఎత్తుగడలు మొత్తానికి అపుడు అధికారంలోకి వచ్చే స్థాయిలో పని చేశాయి. ఇప్పుడిక ప్రియాంకా గాంధీ పార్లమెంటులో మొట్టమొదటిసారి అడుగిడడం ఖాయమైంది. కేరళలోని వయనాడ్ ప్రజలు అఖండ మెజారిటీతో లోక్ సభకు ఇందిరమ్మ మనుమరాలిని పంపిస్తున్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో తొలిసారి పోటీ చేయడంతోనే ఈ కాంగ్రెస్ దిగ్గజం విజయతీరాలకు అలవోకగా చేరుకున్నారు.

దక్షిణాన ప్రియాంకా గాంధీ ముద్ర

ఇందిరాగాంధీ మెదక్ నుంచి పార్లమెంటుకు అప్పట్లో ప్రాతినిధ్యం వహించారు. ఆ రకంగా దక్షిణాదితో గాంధీ కుటుంబానికి 1980లలో దృఢమైన అనుబంధం ఏర్పడింది. తదనంతరం మళ్ళీ కేరళలోని వయనాడ్ లో రాహుల్ గాంధీ పోటీ ద్వారా ఉత్తరాది నుంచి గాంధీ కుటుంబానికి దక్షిణాదిన ఆ అనుబంధం తిరిగి చిగురించింది. పోయిన లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ నార్త్ లో యూపీలోని రాయ్ బరేలీలోనూ, సౌత్ లోని కేరళ వయనాడ్ లోనూ భారీ ఆధిక్యంతో గెలుపొందారు. ఏదో ఒకటి అనివార్యంగా వదలాల్సినందున వయనాడ్ స్థానాన్ని విడిచారు. ఫలితంగా అంతే అనివార్యంగా వయనాడ్‌కు ఉప ఎన్నిక వచ్చింది. ఆ స్థానంలో ప్రియాంక గాంధీ పోటీ చేశారు. రాహుల్‌కు మించిన ఓట్లు ఆమెకు పోలయ్యాయి. ఏకంగా 4 లక్షలకు పైగా మెజారిటీ నమోదు అయింది. ప్రియాంక ఎంపీగా సౌత్ ఇండియా నుంచి ప్రాతినిధ్యం కాంగ్రెస్ పార్టీకి సరికొత్తగా అనుభవంలోకి వస్తుంది. నిజానికి మన ఖమ్మం నుంచి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలలో ఎవరో ఒకరు గత ఎన్నికల్లో పోటీ చేయాలనే చర్చ కాంగ్రెస్ పార్టీలోనే జరిగింది. భారత్ జోడో యాత్ర తదనంతరం రాహుల్ గాంధీ నాయకత్వం మీద నమ్మకం, గౌరవం, దీమా పెరిగినప్పటికీ తాజాగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆ పార్టీని నిరాశ పరిచేవే. ఝార్ఖండ్‌లో మాత్రం జేఎంఎం కూటమి గట్టెక్కడం కాంగ్రెస్, రాహుల్ లీడర్షిప్ కు ఎంతోకొంత రిలీఫ్ ఇచ్చింది. మహారాష్ట్రలోనూ ఝార్ఖండ్ మాదిరి రిజల్ట్స్ వచ్చి ఉంటే రాహుల్ నాయకత్వ పటిమ తిరుగులేనిదిగా ఎస్టాబ్లిష్ అయ్యేది. మళ్లీ ఇప్పుడు యువ నాయకుడి నాయకత్వంపై భిన్నాభిప్రాయాలకు ఆస్కారముంది. రాహుల్ గాంధీ రానురాను ఉత్తరాదిలో, బై పోల్‌లో ఎంపీగా గెలిచిన ప్రియాంకా గాంధీ దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీకి తలో దిక్కు స్థిరమైన సేవలు అందించి, తమదైన ముద్ర వేస్తారనే భావనలు ఏర్పడవచ్చు. సౌత్ లో ప్రియాంక గాంధీ నాయకత్వాన కాంగ్రెస్ కేడర్ పని చేసే ఛాన్స్ ఉండదనుకోలేము. సౌత్ లో కర్నాటక తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. భవిష్యత్తు కాంగ్రెస్‌లో ప్రియాంకా గాంధీ పాత్రపై మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ నేతల అంచనాలు ఆసక్తికరం. ప్రధానమంత్రి మోదీ ప్రభుత్వం పదునైన యోచన మేరకు మున్ముందు 2027లో జమిలి ఎన్నికల ఊహలు వాస్తవరూపం దాల్చితే గనుక ఎలాగూ సౌత్ నుంచి ఎంపీ అయ్యారు కాబట్టి ప్రియాంక గాంధీ ఫోకస్ ముందు నుంచే ఇక్కడ ప్రభావమంతంగా ఉండొచ్చు.

ఇల్లెందుల దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు
హైదరాబాద్, 9440850384

జనంసాక్షి

మోడీజీ .. అదానీపై మాట్లాడరేందుకు ?

ప్రపంచ కుబేరుల జాబితాలో ఒకడైన అదాని అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. దేశ సంపదను అదానీ, అంబానీలకు మోడీ, అమిత్ షా దోచి పెట్టుతున్నారని ప్రజలు గగ్గోలు పెట్టినప్పటికీ బురద చల్లుతున్నారని రాజకీయంగా కొట్టిపారేసింది. అత్యంత సంపన్నుల జాబితాలో మైక్రోసాఫ్ట్ సహా వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ను, రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీని వెనక్కి నెట్టి ముందు వరసలో నిలిచారు. అదానీ పెట్టుబడుల విషయంలో అవకతవకలకు పాల్పడ్డారంటూ అమెరికాలో నమోదైన కేసుతో ఆయన నైజం బయటపడింది. కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తున్నదని అనేక సందర్భాల్లో ప్రతిపక్షాలు మొత్తుకుంటే హేళన చేసారు. అదానీ పై ఈగ కూడా వాలనీయకుండా మోడీ కాపాడుతున్నారనే అభిప్రాయం ఉండేది. తాజాగా భారత్ లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును దక్కించుకోవడానికి గౌతమ్ అదానీ తో సహా గ్రూఫ్ ఏడుగురు సభ్యులు అధికారులకు పరిహారం ఇచ్చే ప్రయత్నం చేసినారని అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వేష్టిగేషన్ (ఎఫ్బిఐ) ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అగ్రరాజ్యం అమెరికా అందరిపై కేసు నమోదు చేసింది. శీతాకాల సమావేశాల్లో ప్రతిపక్షానికి సరిపడా చేతినిండా పని, నోటి నిండా ప్రశ్నలు దొర్లుతున్నాయి. అదానీపై జేపీపి వేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సెబీ చీఫ్ మాధాబి పూరీ బచ్ పైనా విచారణ జరిపించి ఆదానీని తక్షణమే అరెస్టు చేయాలంటూ ఒంటికాలు మీద లేస్తున్నారు. నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అసంబంధమైన నిర్ణయంతో తన సంపద ఎగ్గడు,బగ్గడుగా పెరగడానికి కారణమైందని విమర్శ ఉంది.

భారత బిలియనీర్ అదానీ గ్రూపు మొదటి నుండి వివాదాలకు నిలయంగా మారింది. మూడు దశాబ్దాల కింద అదానీ గ్రూపుకు రాటుదేలిన బలమైన చరిత్ర ఏమిలేదు. ఒక్కొక్క ఇటిక పేర్చినట్టుగా తన వ్యాపార సామ్రాజ్యం విస్తరించుకుంటూ నిలదొక్కోవడం జరిగింది. తెలుగు రాష్ట్రాలను శాసించే స్థాయికి ఎదిగినారు. వ్యాపారంతో పాటు స్వయంప్రకాశితం ఉండడం మూలాన తక్కువ కాలంలో ప్రపంచ కుబేరుల జాబితాలో చోటు సంపాదించారు.అయితే మోడీ ప్రధాని గా ప్రమాణం చేసిన తర్వాత ఆయన వెనుక షాడో లా ఎదిగిన అదానీ ఎంత వేగంగా ఎదిగినారో ,ఆయన ఆరోపణలు కూడా అదే మాదిరిగా ఎదుర్కొన్నారు. మొదటగా ఆస్ట్రేలియాలో బొగ్గుగని విషయంలో, మయన్మార్ భూములు లాక్కోవడం, శ్రీలంక విధ్యుత్ ప్రాజెక్ట్ మోడీకి అపఖ్యాతి తెచ్చిపెట్టినారనే భావించాలి. 2023లో హిండెన్ బర్గ్ అదాని గ్రూపు మోసాలను వెలికితీసింది. ఈ రచ్చ కారణంగా దేశీయ మదుపర్లు 56 బిలియన్ డాలర్లు నష్టపోయారు. హిండెన్ బర్గ్ ఆరోపణలపై ప్రభుత్వ రంగ సంస్థలు క్లిన్ చిట్ ఇచ్చినప్పటికీ సర్వత్రా విమర్శ ఎదుర్కొనక తప్పలేదు. దీనిపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని అదానికి వత్తాసు పలుకుతుందని ఎదురుదాడి చేసింది. షేర్ల విషయంలో కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని,ధారావి డ్రైనేజి పునర్నిర్మాణం కాంట్రాక్ట్ మోడీ ప్రభుత్వం దక్కేలా చేసిందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఇంకా విధ్యుత్, విమానాశ్రయ విస్తరణ ఎంఓయూ కెన్యా ప్రభుత్వం రద్దు చేసుకుంది.లంచం ఆరోపణలు

ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను కూడా విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేయడం గమనార్హం.

ప్రముఖ వ్యాపార వేత్త గౌతమ్ అదానీ,ప్రధాని మోడీ బంధం పెవికాల్ లాంటిది, మోడీ అధికారంలో ఉన్నంత వరకు భారత్ చట్టాలను ఉల్లంఘించిన ఏ అధికారి ఆయన వైపు కన్నెత్తి చూడలేదు.ఇదే రీతిలో అమెరికా చట్టాలను మోసగించే ప్రయత్నంలో అడ్డంగా దొరికి చేతులు పిసుక్కుంటున్నారు.కొన్ని నెలల క్రితం 'హిండెన్ బర్గ్' రీసెర్చ్ అదానీ గ్రూపు అక్రమాలను బయటపెట్టినప్పటికీ భారత్ లోని సెబీ చీఫ్ అవన్నీ ఉత్తుత్తయేనంటూ తోసిపుచ్చింది. పలుకుబడితో ఆయనను కాపాడే ప్రయత్నంలో నోటీసుల ఆధారంగా సివిల్, క్రిమినల్ కేసులు అమెరికా దర్యాప్తు సంస్థలు నమోదు చేయడం లేదని అధికార వర్గాలను ఉటంకిస్తూ 'బ్లూంబర్గ్' వార్త కథనాన్ని ప్రచురించింది. అయితే ఒకసారి ఆస్ట్రేలియా, శ్రీలంకలో దేశ పరువు, ప్రతిష్టలను భంగం కల్గించారనే ప్రచారం స్వంత పార్టీ లోనే ఉంది. ఇప్పటికే అమెరికన్ సంస్థాగత ఇన్వెస్టర్లకు విచారణకు హాజరు కావాలని యూ ఎస్ అటార్నీ నోటీసులు పంపిందనే ప్రచారం జరుగుతుంది. అపర కుబేరుడు గౌతం అదానీకి హిండెన్బర్గ్ దూకుడు తో మళ్ళీ కష్టాలు మొదలైనాయి. అదానీ గ్రూపు సంస్థలకు షేర్లు 10శాతం నష్టంతో కొట్టుమిట్టాడుతోంది. వెల్లడించిన కథనంతో అదాని గ్రూపు సంస్థలు కాకవికలమైనాయి. విదేశాల్లో అదానీ గ్రూపు షేర్ల విలువ భారీగా పెంచుకున్నదని అయితే ఆదాయం కంటే అప్పులే ఎక్కువ అని 'హిండెన్ బర్గ్' రీసెర్చ్ సంచలన ప్రకటన చేసింది. అమెరికాలో కేసు కారణంగా నష్టపోయిన అదానీ గ్రూపు షేర్లు మాత్రం ఇండియన్ స్టాక్ మార్కెట్ లో లాభాల్లో ట్రేడవుతున్నక్రమంలో ఊపిరి పీల్చుకున్నారు. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి) సెక ఒడిశా, తమిళనాడు,ఛత్తీస్ గడ్, ఆంధ్రప్రదేశ్ ఐదు రాష్ట్రాలను పుట్టి ముంచే ప్రమాదం ఉంది. ఇక్కడ భయమంతా అమెరికా చట్టాల ప్రకారం ముడుపులు ఇవ్వడం ఎంత నేరమో, తీసుకోవడం అంతే నేరంగా పరిగణిస్తారు. నిరాధారమైన ఆరోపణలంటూ అదానీ గ్రూపు ఖండించింది. మనీ లాండరింగ్, లిక్కర్ కేసుల్లో సీఎంలను సైతం ఇరికించిన ఈ డి, సిబిఐ లకు ఆదాని అక్రమాల గురించి అమెరికా నివేదిక ఇచ్చేంత వరకు ఎందుకు స్పందించలేదు. ప్రధాని మోడీ నోరు విప్పితే గానిఅసలు విషయం బయటకు రాదని అభిప్రాయం అందరిలో నెలకొంది.



డాక్టర్ సంగని మల్లేశ్వర్
విభాగాధిపతి, జర్నలిజం శాఖ,
కాకతీయ విశ్వవిద్యాలయం,
వరంగల్, 9866255355

ఒబేసిటీ.. వ్యవస్థాగత వైఫల్యం

కేశవ్
ఆర్థిక సామాజిక
విశ్లేషకులు

గతంలో లేనంతగా నేడు ఒబేసిటీ (ఊబకాయం) పెరుగుతోంది. కొత్త జీవిత విధానం కొత్త ఆహారపు అలవాట్లను మోసుకుంటూ వచ్చింది. ప్యాకెట్ ఫుడ్స్ , జంక్ ఫుడ్స్ పెరిగాయి. ప్రపంచీకరణ ఫలితంగా అసంఖ్యాకమైన అల్ట్రా ప్రాసెస్డ్ ఆహార పదార్థాల ప్యాకెట్లు మన కిచెన్ లోకి జొరబడుతున్నాయి. చిన్న చిన్న పిల్లలకు కూడా ఇదే ఫుడ్స్ అలవాటు చేస్తున్నాం. ఈ మధ్యనే ల్యాన్సెట్ అనే పత్రికలో వచ్చిన ఒక పరిశోధనాత్మక వ్యాసం ప్రకారం అమెరికాలో ప్రతి నలుగురులో ముగ్గురు ఒబేసిటీతో బాధపడుతున్నారు. 1990లో ఈ సంఖ్య సగం నుండి ఇప్పుడు నాలుగు వంతుల్లో మూడు వంతులు పెరిగారు. ఇటీవల వచ్చిన ట్రంప్ హెల్త్ సెక్రటరీగా పదవిలోకి రాబోయే రాబర్ట్ ఎఫ్ కెన్నెడీ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంటామని అంటున్నారు. ఊబకాయం, డయాబెటిస్ ఈ రెండు విషయాలు, దాంతో పాటు ఆటిజం వీటిని ఆరోగ్య పాలిసీలో ప్రాధాన్యతలో ఉంచబోతుంది. అయితే ఆహార పదార్థాలు ఉపయోగించే కెమికల్స్ విషయంలో కూడా జాగ్రత్త తీసుకోవాలని ఆలోచిస్తున్నది. బిఎమ్ఐ 30కి దాటితే ఊబ కాయులుగా పరిగణిస్తారు. టీన్స్‌లో కూడా 1990లో 29 శాతం మాత్రమే ఊబకాయంతో ఉండేవారు.నేడు జనాభాలో సగం కంటే ఎక్కువ మంది టీనేజర్స్ ఎక్కువ బరువు ఉన్నారు.లేదా ఊబకాయంతో బాధపడుతున్నారు. జెనెటిక్స్ పాత్ర కాదనలేం. కానీ, తినే జంక్ ఫుడ్, అల్ట్రా ప్రోసెస్డ్ ఫుడ్,వ్యాయామం లేని జీవనశైలి, ఒత్తిడి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రతి వందమందిలో 75 మంది అనారోగ్యం కారణంగా ఊబకా యులుగా మారిపోయిన తర్వాత ఇప్పుడు ఎంత జాగ్రత్తలు తీసుకుంటే మాత్రం అది ఎంతవరకు ఫలితం వస్తుంది?

గతంలో ఇంగ్లాండ్‌లో కూడా ఈ ఊబకాయం మీద చాలా వ్యతిరేకత వచ్చింది. వాడే అల్ట్రా ప్రోసెస్డ్ ఆహార పదార్థాలు వీటికి చాలా కారణమవుతున్నాయని కోర్టులో కేసులు నడిచాయి. అమెరికాలో కూడా చాలా సంస్థలు కేసులు పెట్టడం మనం చదివాం. ఇప్పుడు మన భారతదేశం కూడా అదే దారిలో ఉంది. ప్రపంచీకరణ నేపథ్యంలో స్వేచ్ఛా వాణిజ్యం అంటూ పనికిరాని అల్ట్రా ప్రాసెసింగ్ ఫుడ్స్ మన షాపింగ్ కార్ట్‌లో నిండిపోతున్నాయి. చిన్నపిల్లలకు చిన్నప్పటినుండి రకరకాల కంపెనీల చిప్స్ అందమైన ప్రకటనలతో అలవాటు చేస్తున్నాం. పిల్లల అల్లరి తీర్చడానికీ, వారి అల్లరిని తగ్గించడానికీ మనమే ఈ రకమైన ప్యాకెట్లను నిరంతరం కొని వారికి ఇస్తూ సంతృప్తి కలిగిస్తున్నాం. అలా వారి శరీరంలోకి అల్ట్రా ప్రాసెస్డ్ ఆహార పదార్థాలు చిన్నప్పటినుండి పంపించేస్తున్నాం. ఏ దుకాణాల్లో చూసినా ఈ ప్యాకెట్లే. వద్దు అన్నా పిల్లలు ఒప్పుకోరు. ప్రకటనలు వారిని అలా మార్చాయి. ఈ పనికిరాని రసాయనాలన్నీ కూడా మెల్లమెల్లగా అనర్థాలకు దారి తీస్తున్నాయని ఎంతోమంది శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కానీ, బలమైన ప్రకటనల పరిశ్రమ, అందమైన మిరుమిట్లు గొలిపే ప్రకటనల కటౌట్లు ప్రజల్ని ఆకర్షిస్తున్నాయి. చాలామంది ఎలా వాదిస్తుంటారు అంటే మరి అలాంటప్పుడు టీవీల్లో ఎందుకు అలా చూపిస్తున్నారు? అని. బలమైన కంజుమర్ ఉద్యమం ఇతర అభివృద్ధి చెందిన దేశాల్లో లాగా మన దేశంలో లేదు. ఇలాంటి ప్రొడక్ట్ ల మీద కేసులు పెట్టే మంచి ఉద్యమాలు ఇంకా మన దేశంలో ఆరంభం కాలేదు. ఎంతసేపూ, ఫలానా మతం వాడు ఏం తింటున్నాడు? పలానా మతం ఎంత ప్రమాదంలో ఉంది? ఇలాంటి అప్రధానమైన

చర్చల్లో మనకు ముంచెయ్యడం తప్ప జీవితాలను ప్రభావితం చేసే వాస్తవాలు మనం ఆలోచించే పరిస్థితి లేదు.

గతంలో ప్రజలు క్రిముల ద్వారా వచ్చిన జబ్బులతో బాధపడ్డారు. సైన్స్ లో వచ్చిన అద్భుతమైన మార్పు ద్వారా సూక్ష్మ క్రిముల నుండి అంత భయంకరమైన సమస్యలు నేడు జనాలు ఎదుర్కోవడం లేదు. కరోనా అనే ఒక మహమ్మారి విడిచిపెడితే, మరలా అంత అధిక స్థాయిలో ప్రతిరోజు క్రిములతో బాధపడే సమస్య చాలా ఎక్కువ మంది జనాలకు లేదు. కానీ, దానికి బదులుగా ఈరోజు లైఫ్ స్టైల్ డిజార్డర్స్ ఇబ్బంది పెడున్నాయి. జీవన విధానంలో వచ్చిన మార్పులు మనుషులను అనారోగ్యులుగా మార్చేస్తున్నాయి.ఒబేసిటీ కూడా అలాంటిదే.

ఇదంతా కూడా వ్యక్తిగతమైన కారణమని చెప్పలేం. వ్యవస్థాగతమైన చాలా రకాల కారణాలు దీనికి దోహదం చేస్తాయి . ఈ మాట డాక్టర్ ఆర్మ్ స్ట్రాంగ్ కూడా అంటున్నారు. ఆహార పదార్థాలు ఒక కారణమైతే, భౌతిక శ్రమ లేని జీవిత విధానం మరో కారణం. ఈరోజు నడుస్తూ కనిపించే ప్రజలు తగ్గిపోతున్నారు. గతంలో నడక అనేది చాలా సాధారణమైన విషయం. ప్రతి పనికి కూడా నడిచే వెళ్లే జీవన విధానం ఉండేది. ఈరోజు అవసరాలకు అనుగుణంగా వచ్చిన వాహనాలు ఒకవైపు మన జీవితం సుఖమయంగా మారుస్తునే, మరోవైపు మనకు ఏ రకమైన భౌతిక శ్రమ లేకుండా మనల్ని ఊబకాయులుగా మార్చేస్తున్నాయి.

మరోవైపు, సర్వీస్ పరిశ్రమ ప్రారంభమైంది. ప్రతి ఒక్కరు కూడా ఆఫీసుల్లోకి వెళ్లి కూర్చొని గంటలు గంటలు పని చేయాల్సిన అవసరం ఉంది. ప్రైవేట్ కంపెనీలో అయితే 12 నుంచి 14 గంటలు పనిచేస్తే తప్ప శాంతించని యజమానులు ఉన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో పనిచేసే శ్రామికులు మేధా శ్రామికులైనప్పటికీ కూడా మరో దారి లేక ఆఫీసు గదులకు అతుక్కుని సర్దుకోవాల్సి వస్తోంది . రాత్రి అలసిపోయి ఇంటికి వచ్చిన తర్వాత వ్యాయామం చేసే పరిస్థితి ఉండదు .ఉదయం చాలా వేగం వెళ్లాల్సి ఉండడం వల్ల, ట్రైన్లు, బస్సులు పట్టి వెళ్లాల్సి ఉండడం వల్ల ఉదయం కూడా వ్యాయామం చేయాల్సిన పరిస్థితి ఉండదు .ఇక ఏదో ఆదివారం సమయం దొరుకుతుందీ అంటే ఆరోజు కూడా ఎన్నెన్నో పనులు వేచిఉంటాయి. వ్యాయామం చేసే అవకాశం అక్కడ కూడా ఉండదు. ఇలా నడక గానీ, వ్యాయామం గానీ లేని ఒక కొత్త రకమైన జీవిత విధానం ప్రారంభమైంది. దానికి తోడు అనవసరమైన ఒత్తిడి. పనిలో ఒత్తిడి. ఇంట్లో ఒత్తిడి. జీవితంలో ఒత్తిడి. టార్గెట్లు. డబ్బు కోసం ఆరాటం. సందిగ్ధ పరిస్థితి. పనులు ఎప్పుడు ఊడిపోతాయో తెలియని అస్థిరత .అప్పులు. సొంత ఇల్లు కొనడానికీ, ప్లాట్లు కొనడానికీ చాలా సునాయసంగా లోన్లు ఇచ్చే బ్యాంకులు. పెరిగిన రియల్ ఎస్టేట్ పరిశ్రమకు న్యాయం చెయ్యడానికి గతంలో కంటే అప్పులు సునాయాసంగా దొరుకుతున్నాయి. నగరాల్లో అద్దెలు పెరిగాయి. ఇంతేసి అద్దెలు చెల్లించేకంటే ఏకంగా ఫ్లాట్ తీసుకుంటే అదే అద్దె ఈ ఎమ్ ఐ గా బ్యాంకులకు చెల్లించవచ్చు అని ఎంతోమంది విపరీతంగా అప్పుల్లో కూరుకుపోతున్నారు. ఇది మరలా ఒత్తిడిని పెంచుతుంది. ఉద్యోగాలు అటూ ఇటూ అయితే,ఇక కుటుంబంలో ఉన్న శాంతి కరువవుతోంది. అలానే , చదువు పేరుమీదే పిల్లలకు బండెడు పుస్తకాలు వెన్నెముక మీద వేసేసి వ్యాయామం లేక,ఆటలు లేక వారిని కూడా ఒబీస్‌గా మార్చేశారు. పైగా, వారికి షార్ట్ కట్ ఫుడ్స్ అలవాటు చేశాం. అవి మరింత నష్టం చేస్తున్నాయి. కొత్త జీవన విధానం ఇలా లైఫ్ స్టైల్ డిజార్డర్స్ కు కారణం అవుతుంది. ఇదంతా కూడా వ్యక్తిగతమైన పొరపాటు అని ఎల్లవేళలా అనలేం.వ్యవస్తాగతమైన కారణాలు అనేకం ఉంటాయి. కాబట్టి, ఊబకాయం, డయాబెటిస్, బ్లడ్ ప్రెషర్ మొదలైన రోగాలు నేడు పెట్టుబడిదారీ వ్యవస్థ మనకు ప్రసాదించిన బహుమానాలు. ట్రంప్ ఎంతగా ప్రయత్నించినా, వ్యవస్థాగత మార్పులు ప్రజల ప్రయోజనాల కోసం తీసుకు రానంత వరకూ అమెరికాలో అయినా, మనదేశంలో అయినా ప్రయోజనం శూన్యం. అయితే, ప్రజలు వ్యక్తిగతంగా మరింత అప్రమత్తంగా ఉండడం అవసరం.

జనంసాక్షి

ఆమెవరు...?

కంటికి వెలుగు..! ఇంటికి దేవత..!!
మొన్న... ఇష్టపడి ఇద్దరం అల్లిబిల్లిగా
కలల పందిరి అల్లుకున్నాం..!
అందమైన
చందమామతో ఆడుకున్నాం..!
మా చిలిపి చేష్టలకు
చిమ్మ చీకటిని బలి చేశాం..!

మొన్న...
రాత్రి ఆమె"ప్రేమగీతం" పాడితే
స్వర్గం నాకు స్వాగతం పలికింది
మొన్న పగలు
ఆమె"సుప్రభాతం" ఆలపిస్తే
సూర్యుడు నాకు చుట్టమయ్యాడు

నిన్న...
నా బ్రతుకు
చెట్టుకు పెనువేసుకున్న
మమతల లత ఆమె
నిన్న...
నా సంసార వీణపై
పలికిన శివరంజని రాగం ఆమె
ఆమొక త్యాగమయి..!
ఆమొక అనురాగమయి..!

ఆమె ఎప్పటికీ
నా ఊహల ఊర్వశినే
కాటుక కళ్ళతో
కలల పాఠాలు నేర్పిన
నా కలల రాణి ఆమె
నా పెదవుల మీద
ప్రేమ సంతకం చేసిన
నా ప్రియురాలు ఆమె
ఆమె నాకు ఒక తీపి జ్ఞాపకం
ఆమె నా ఊపిరి పరిమళం

నేడు...
మేము విల

300 కోట్లతో అనంతగిరి అభివృద్ధి

200 ఎకరాల్లో అనంతగిరి అర్బన్ పార్క్ ఏర్పాటు

- నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు
- తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 23 (జనం సాక్షి): పర్యాటకులకు ఆహ్లాద వాతావరణాన్ని కల్పించేందుకు అనంతగిరి అర్బన్ పార్కును అభివృద్ధి చేయడం జరుగుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం అనంతగిరి అటవీ ప్రాంతంలో అర్బన్ పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన, నూతనంగా నిర్మించిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ క్వార్టర్‌ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అటవీశాఖ జోనల్ చీఫ్ కన్జర్వేటర్ ప్రియాంక వర్గీస్‌లతో కలిసి స్పీకర్ ప్రారంభించారు. కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి మాట్లాడుతూ..అనంతగిరి అటవీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 300 కోట్లతో ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా 200 ఎకరాల్లో అనంతగిరి అర్బన్ పార్కును ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. విదేశీ కంపెనీలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుదిరించుకున్నారని త్వరలోనే రెండు కంపెనీలు పనులు ప్రారంభిస్తాయని అన్నారు. పర్యాటక ప్రాంతాన్ని ఏర్పాటు చేయడంతో నిరుద్యోగ యువతతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద నీటి నిల్వలు ఉండే విధంగా చెక్ డ్యాముల నిర్మాణాలు, మరమ్మత్తుల పనులు చేపట్టాలని సభాపతి అధికారులకు సూచించారు. పర్యాటక ప్రాంత అభివృద్ధితో పాటు వికారాబాద్ పరిసర ప్రాంతాలు ఎంతగానో అభివృద్ధి చెందతాయని అని అన్నారు. మూసి కాలుష్యానికి గురికాకుండా ఇక్కడి నుండి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ కోసం 18 వేల కోట్లు విడుదల చేసేమని రైతులందరూ రుణమాఫీ జరుగుతుందని అన్నారు. రెండు లక్షల పైబడి రైత్ను రుణాల మాఫీ కోసం 31 వేల కోట్లు ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. రెండు లక్షల పైబడి రుణం ఉన్న రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని వారి గాడిలో పడి ప్రభుత్వం పై రైతులు విమర్శ చేయకూడదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే 6 గ్యారంటీ పథకాలను అమలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి నా వంతు సహకారం

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

మల్కాజిగిరి, నవంబర్ 23(జనంసాక్షి) మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మౌలాలి డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని ఇంకా అభివృద్ధి చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్పష్టం చేశారు. మౌలాలి డివిజన్ పరిధిలోని సాయినాథ్ పురం ఆఫీసర్స్ కాలనీలో మైనంపల్లి హనుమంతరావు స్థానిక సమస్యలపై కాలనీవాసులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు షెడ్డు వేయడానికి సహకరించి పార్కులు, మౌలాలి కమాన్,ఆర్సీసీ డ్రైనేజీ, తదితర అభివృద్ధి పనులకు, సహకరించినం దుకు మైనంపల్లికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఏ సమస్య ఉన్న స్థానికులు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, వెంకటేష్ యాదవ్, చంద్రశేఖర్, వినోద్ యాదవ్, చుంకు శ్రీనివాస్, లోహిత్ రెడ్డి, వేంకటేశ్వర రావు, వంశీ, మోహన్, శ్రీనివాస్, సలీం, ఫారుక్, లోకనాథం, సంపత్ గౌడ్, మిర్యాల రామచందర్, ఇస్తారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు మహర్దశ

- ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వ ఆమోదం
- రూ. 5 కోట్లతో త్వరలోనే నిర్మాణాలకు శ్రీకారం
- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి బ్యూరో నవంబర్ 23 (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో వనపర్తి నియోజకవర్గంలో 5 కోట్ల రూపాయలతో ఇందిరా మహిళా శక్తి భవనం ఏర్పాటుకు ఆమోదం తెలిపిందని నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడే ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ,ఉప ముఖ్యమంత్రి స్పందించి వనపర్తి నియోజకవర్గంలో "ఇందిరా మహిళా శక్తి భవనం" నిర్మాణానికి శనివారం ప్రభుత్వపరమైన అనుమతులు జారీ చేశారు. నియోజకవర్గంలోని మహిళా సంఘాల అభివృద్ధి కోసం మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన కోసం ఈ భవన నిర్మాణం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రణాళికలు లేని అభివృద్ధి పనులు

నిరుపేదలకు నష్టం జరిగితే ఊరుకోను

ప్రత్యామ్నాయ మార్గం చూడాలని ఎమ్మెల్యే ఆదేశం

మల్కాజిగిరి, నవంబర్ 23 (జనంసాక్షి) వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని జెకె కాలనీ వడ్డెర బస్తీలో మంజూరైన బాక్స్ డ్రైన్ పనులు సరైన ప్రణాళిక లేకుండా ఇంజనీరింగ్ అధికారులు మ్యాప్ చేశారని, దీనివల్ల చిన్న ఇండ్లు అంటే 50 గజాల రేకుల ఇండ్లకు నష్టం జరుగుతుందని, బాక్స్ డ్రైన్ గురించి తవ్వకాలు మొదలుపెడితే పక్కనే ఉన్న ఇండ్లకు సంబంధించిన పునాథులు కూలిపోయే అవకాశం ఉన్నదని ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కోరడం జరిగింది. అధికారులతో కలిసి బాక్స్ డ్రైన్ నిర్మించే స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదల ఇండ్లకు నష్టం జరిగేలా బాక్స్ డ్రైన్ నిర్మించడం కుదరదని, నాలాలు ఆక్రమించుకొని బహుళ అంతస్తులు నిర్మించుకున్న వారిని ఉపేక్షించిన అధికారులు, మరి 50 గజాల స్థలంలో ఇండ్లు కట్టుకున్న పేద ప్రజలకు అన్యాయం చేయడం సమంజసం కాదని, ప్రజలకు నష్టం జరిగే ఏ ఒక్క పనికి కూడా నా సహకారం ఉండదని అన్నారు. ప్రత్యామ్నాయ మార్గం నుండి బాక్స్ డ్రైన్ నిర్మించే విధంగా మ్యాపింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సత్యాలక్ష్మి, సీనియర్ నాయకుడు బద్దం పరశురామ్ రెడ్డి, చందు, శేఖర్ గౌడ్, పేపేర్ సీను, సాయి గౌడ్, వడ్డెర రాజు తదితరులు ఉన్నారు.

అన్ని వర్గాలకు అండగా ప్రజా ప్రభుత్వం

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచిపూడి రాజేష్ రెడ్డి

బిజినేపల్లి నవంబర్ 23 (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి. షాదీ ముబారక్. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై చెక్కుల పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. త్వరలో పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ కానున్నట్టు ఆయన తెలిపారు. ప్రజలు ఎవరు అధైర్యపడవలసిన అవసరం లేదని ఇందిరమ్మ ఇండ్లు. కొత్త పెన్షన్లు మంజూరవనున్నట్లు ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఇంటిగ్రేడ్ స్కూల్ కొరకు దాదాపు 200 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. 550 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూర అయిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం కావస్తున్న సందర్భంలో ప్రజలకు తీపి కబురు వస్తుందని ఆయన అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలలో చిన్న చిన్న పనులు చేయాలంటే అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని అది మా దృష్టికి వచ్చిందని అలాంటివి గనక ఉంటే బంజేసుకోవాలని అధికారులకు హెచ్చరించారు లేదంటే అట్టి అధికారి పైన కేసులు తప్పవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో. తాసిల్దార్ శ్రీరాములు. భారతి. భగవంతు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు. గంగనముని తిరుపతయ్య. మస్కూరి బంగారయ్య. డి సైదులు. నజీర్. ముక్తార్. అమృత్ రెడ్డి. పర్వతాలు. హరీశ్వర్ రెడ్డి. రామ్ చందర్. కొండ నాగేష్. బాలరాజ్. అంజి. వాల్యా నాయక్. పండ్ల భాష. శంకర్. శ్రీనివాస్ గౌడ్.. వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వే నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి): సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఫారాలలోని వివరాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం ఆమె జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ, ఎంపీడీవో కార్యాలయాల్లో కొనసా గుతున్న డాటా ఎంట్రీని పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ డాటా ఎంట్రీలో ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండరాదని, ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుని కుటుంబాల వివరాలను కంప్యూటర్లో నమోదు చేయాలని చెప్పారు. డాటా ఎంట్రీ కి అవసరమైన కంప్యూటర్లు, ల్యాబ్ ట్యాప్ లనుసమకూర్చుకోవాలన్నారు. డాటా ఎంట్రీ సమయంలో ఎన్యూమరేట్అందుబాటులో ఉండాలన్నారు. వార్డులు, గ్రామాల వారీగా సర్వే పూర్తయిన ఫారాలను ఎక్కడ భద్ర పరిచారని అడిగి తెలు సుకున్నారు. ఎట్టి పరిస్థి తుల్లోనూ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఫారాలు బయట ఎక్కడా కనిపించ రాదని, సర్వే పూర్తయిన ఫారాల వివరాలను కంప్యూటర్ లో నమోదు చేశామని, ఇక వాటితో పని లేదని ఎక్కడపడితే అక్కడ పడేయకుండా భద్ర పరచా లన్నారు. నమోదు ప్రక్రియ ను ఉదయం నుంచి రాత్రి వీలైనంత వరకు కొనసాగిం చాలని, డాటా ఎంట్రీకి సంబంధించి ఆపరేటర్లకు రెమ్యూ నరేషన్ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఎంపీడీవో కార్యాల యంలో నమోదును పరిశీలించిన కలెక్టర్ గ్రామీణ ప్రాంతాల డాటా ఎంట్రీ స్పీడ్ అప్ చేయాలన్నారు. వీలైనన్ని కంప్యూటర్లు, ల్యాబ్ ట్యాప్ లను సమకూర్చుకుని స్థానిక చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటుచేసి సర్వే ఫారాల డాటా ఎం ట్రీని ఈ నెలాఖరు వరకు నిర్విరామంగా చేపట్టాలన్నారు. కార్యక్రమ ంలో మున్సిపల్ కమిషనర్ సునీత ఎంపీడీవో సుదర్శన్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి

మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 23(జనం సాక్షి): బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మరెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక స్థితిగతులు బాగాలేక వైద్యం చేయించుకునే స్థోమతలేక అనేక మంది అప్పులు చేసి ఇబ్బందులపాలవుతున్నారు. కావున వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నర్సాపూర్ మండలం తుల్జారాం పేట గ్రామానికి చెందిన పాట్లోత్ సక్రి గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్య మంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన రూ.48,000/- చెక్కును నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో తాజా మాజీ సర్పంచ్ సామ్యా నాయక్ సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు. నర్సాపూర్ బ్యాగరివాడకి కి చెందిన నజీమాబేగం గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన రూ.60,000/-చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం గౌడ్, గూడూరు యాధా గౌడ్, మర్రి మహేందర్ రెడ్డి, షేక్ హుస్సేన్, ప్రసాద్, షేక్ లాయక్, రాజేష్ జగుపతి, ఆనంద్ కుమార్, సామ్యా నాయక్, బెస్త లక్ష్మణ్, అండూరి గణేష్, నియోజకవర్గస్థాయి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు కఠిన చర్యలు తప్పవు

జాయింట్ సిపి జోయల్ డేవిస్

శేరిలింగంపల్లి, నవంబర్ 23 (జనంసాక్షి) : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి రవాణా సౌకర్యాలు మెరుగుపరచడానికి అవసరమైతే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ విభాగం జాయింట్ సిపి జోయల్ డేవిస్ పేర్కొన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన ట్రాఫిక్ రివ్యూ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాఫిక్ రివ్యూ సమావేశాలు ఎంతో అవసరమని, ప్రతినెల రెండు డివిజన్లకు సంబంధించిన సమావేశాలను నిర్వహిస్తే బాగుంటుందన్నారు. సైబర్బాద్ కమిషనరేట్ పరిధిలోని అత్యంత ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాల రద్దీతో ట్రాఫిక్ సమస్య తలెత్తే ప్రాంతాలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం పలు సూచనలను వివరిస్తూ... ప్రధానంగా నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపై ప్రయాణించే వాహనాలపై ప్రత్యేక దృష్టిని సారించి వాటికి తప్పకుండా జరిమానాలు విధించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులను, మరవత్త పనులు తొందరగా పూర్తి చేసి సులువైన రవాణా సౌకర్యాలు మెరుగుపరచడానికి సంబంధిత అధికారులతో సమన్వయాన్ని కొనసాగించాలని తెలిపారు. అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించడంతోపాటు ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్న ఆక్రమణలను తొలగించటానికి సంబంధిత అధికారులకు సూచన చేయాల్సిందిగా పోలీసు అధికారులకు సూచించారు. పెండింగ్ ట్రాఫిక్ చలానా పై ప్రత్యేక దృష్టిని సారిస్తూ వాటిని వీలైనంత త్వరగా పూర్తిచేయాలని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ ను చేపడుతున్న వాహనాలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ విభాగం అధికారులను ఆయన ఆదేశించారు. అనవసరమైన రోడ్డు ప్రమాదాలను నివారించడంతోపాటు రోడ్లపై వ్యర్థంగా ఉన్న ప్యారికేడ్లను సైతం తొలగించి మెరుగైన రవాణా సదుపాయాన్ని పెంపొందించాల్సిన ఆవశ్యకతను ఆయన ఎత్తి చూపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ విభాగం అధికారులు వీరన్న, కె. సత్యనారాయణ, ఎ. బాలాజీ, కె. వెంకటయ్య, ఎస్. శ్రీనివాసులు, కె. వెంకటరెడ్డి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ప్రతి పశువు డాటాను సేకరించాలి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) ప్రతి పశువు డాటాను సేకరించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న పశు గణన సర్వే కు చెందిన పోస్టర్‌ను శనివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క పశువు డాటాను క్షేత్ర స్థాయిలో సేకరించాలని, భవిష్యత్తులో పశువులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు కలగకుండా సంరక్షణ గురించి వాటి యజమానులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన సూచించారు. పశువుల యజమానులు కూడా పశువుల గణనకు వచ్చే అధికారులకు పూర్తి సమాచారం అందించి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ గౌడ్, డాక్టర్ వేంకటేశ్వర్లు, డాక్టర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యం బయటకు తీయడానికే సైన్స్ ఫేర్

ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కె. రామేశ్వర్ రెడ్డి

శామీర్ పేట్ (జనంసాక్షి): విధ్యార్థు లకు విజ్ఞానంతో పాటు సంస్కారం ఎంతో ముఖ్యమని ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కె. రామేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాలిటీలోని శ్రీ విజ్ఞాన భారతి హై స్కూల్లో స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ఎల్సి) కార్య క్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లి దండ్రులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చదువు సంస్కారం ఉన్న పిల్లలు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పాఠశాల కరస్పాండెంట్ గోనె హనుమంత రెడ్డి, రాజపేట మాజీ ఎంపీపీ కె.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బి.ఆంజ నేయులు, ఖుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, మండల కార్యదర్శి జె.కృష్ణారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ బి. జంగారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ కె. వంశీ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు గోనె సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ మున్సిపల్ మేయర్ అమర్ సింగ్‌కు గౌరవ డాక్టరేట్

బోడుప్పల్ (జనంసాక్షి): రాజకీయ నాయకుడిగా, సామాజిక సేవకుడిగా ప్రజా సేవలో అనేక సేవ కార్యక్రమాలు అందించిన పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్‌కు ప్రఖ్యాత హెచ్ఎస్సీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ మేరకు శనివారం నాడు నగరంలోని సికింద్రాబాద్ హెచ్ఎస్సీ యూనివర్సిటీ డైరక్టర్ బిషప్ ఆనంద్ కుమార్, సలహాదారు డాక్టర్ రమేష్‌ల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే రాజకీయాల్లో వచ్చిన అమర్ సింగ్ తనవంతు బాధ్యతగా సామాజిక బాధ్యతగా పేద ప్రజలకు సేవ చేస్తూ వచ్చారని గుర్తు చేశారు. పీర్జాదిగూడ కార్పొరేటర్‌గా ఉన్న ఆయన అనతి కాలంలోనే పీర్జాదిగూడ మున్సిపల్ మేయర్‌గా బాధ్యతలు చేపట్టి ప్రజా సేవలో మరింతగా ముందుకు సాగుతున్నారని తెలిపారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ముందడుగు

ఉప్పల్ కాలనీల్లో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, రజితాపరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి విస్తృత పర్యటన

బోడుప్పల్ నవంబర్ 23 (జనంసాక్షి) డివిజన్ పరిధిలోని కాలనీలలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేసుకొని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. శనివారం ఉదయాన్నే డివిజన్ పరిధిలోని కాలనీలు దేవేందర్ నగర్, ఇందిరా నగర్, శేషసాయి నగర్, పద్మావతి కాలనీలలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీవాసులు పలు రకాల సమస్యలను జడ్సీ, కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కారం చేయనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ ఆంజనేయులు ఈఈ హరి లాల్, ఏఈ మోనికా, పద్మావతి కాలనీ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ రెడ్డి, శేష సాయి నగర్ కాలనీ అధ్యక్షులు ప్రభాకర్, మోదుగు మోహన్ రెడ్డి, బీమా నాయక్, నర్సయ్య, బాకారం లక్ష్మణ్, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి ,విప్లవ్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, బి విజయ్ రాములు, జి లక్ష్మా రెడ్డి, వి మల్లేష్, బాలరామ్ నాయుడు, భాస్కర్ రెడ్డి, ఆనంద్ నగర్ కాలనీ అధ్యక్షులు మధు, బాల భాస్కర్, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు నర్సింహా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
24 నవంబర్ 2024

బిఆర్ఎస్ నేతలు శవ రాజకీయాలను మానుకోవాలి

నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి

కల్వకుర్తి రూరల్ నవంబర్ 23(జనంసాక్షి):

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు శవ రాజకీయాలు చేస్తున్నారని వాటిని మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి విమర్శించారు. శనివారం కొండారెడ్డిపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుళ్ల రాజేష్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమీషన్ సభ్యుడు, స్థానిక మాజీ జడ్పిటిసి కెవిన్ రెడ్డిలతో కలిసి ఎంపీ డాక్టర్ మల్లు రవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పరుగులు పెడుతున్న సందర్భంలో ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది పల్లెలన్నింటిని ఏ విధంగా తీర్చిదిద్దాలో ఆ విధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలను గ్రామంలో నిర్మించేందుకు శంకుస్థాపనలు చేసి ముందుకు సాగుతుంటే పాముకుంట్ల సాయిరెడ్డి మరణాన్ని కూడా రేవంత్ రెడ్డికి అంటగట్టేందుకు కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కుట్ర రాజకీయాలు తెలంగాణ రాష్ట్రంలో నిలబడవని బిఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న నాటకీయ రాజకీయాలన్ని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక మాజీ సర్పంచ్, ఎంపీటీసీ,లు నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రత్యేక ఓటర్ నమోదు పరిశీలన

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి
- సంగారెడ్డి, అందోల్ ఆర్డిఓ కార్యాలయాలు తనిఖీ
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా

ఎన్నికల అధికారికి కలెక్టర్ వివరణ

సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 23(జనం సాక్షి)

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెనింగ్ లను జిల్లాలోని సంగారెడ్డి, అందోల్ నియోజకవర్గాలలో పర్యటించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి, అందోల్ ఆర్డీవో కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి , అందోల్ ఆర్డిఓ కార్యాలయాలలో నూతన ఓటరు పరిశీలించారు. ఆన్లైన్ వేగవంతంగా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సంగారెడ్డి తార డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బిఎల్ఓ లతో మాట్లాడి ఫారం 6, 7, 8 ఆన్లైన్, సాధారణ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించారు. అనంతరం సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం అయ్యారు. జిల్లాలో ఎస్ ఎస్ ఆర్ 2025 ఓటరు నమోదు వివరాలు, ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు వివరాలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు జిల్లాలోని ఆర్డీవోలు పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీలో ప్రభుత్వ నిర్లక్ష్యం

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట నవంబర్ 23(జనం సాక్షి)

చేప పిల్లల పంపిణీలో ప్రభుత్వం జ్యాపం చేసిందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సదాశివపేట మున్సిపల్ పరిధిలోని ఉభ చెరువులో శనివారం చేప పిల్లలను మత్స్యశాఖ అధికారులతో కలిసి వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ జూన్, జూలై నెలలోనే చేప పిల్లలను పంపిణీ చేసి ఉంటే ఇప్పటివరకు వాటి ఎదుగుదల ఉండేది అన్నారు. చెరువులపై ఆధారపడే జీవనోపాధి పొందుతున్న మత్స్యకారులకు అన్ని రకాల చేపలను సకాలంలో అందించాలని అన్నారు. ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ విషయంలో నిర్లక్ష్యం వహిస్తుందని, 50% చేప పిల్లలను పంపిణీ చేయడం ద్వారా మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటాయని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వంద శాంతం చేప పిల్లలను పంపిణీ చేసామని అన్నారు. మత్స్యకారుల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేసి మత్స్య కారుల కుంటుంబలను ఆదుకోవాలని అన్నారు. అనంతరం మత్స్యశాఖ అధికారి జిల్లా నరసింహారావు మాట్లాడుతూ ఫిషరీస్ డెవలప్మెంట్ స్కీం ద్వారా వంద శాంతం సబ్సిడీతో నేడు సదాశివపేట ఉభ చెరువులో 28 వేల చేప పిల్లలను పంపిణీ చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్, మత్స్యకార సంఘం అధ్యక్షుడు చాపల హనుమంతు, మున్సిపల్ కౌన్సిలర్ లు ఇంద్ర మోహన్ గౌడ్, ఆకుల శివ, శ్రీనివాస్, నాయకులు శివరాజ్ పాటిల్, సాతాని శ్రీశైలం, మొబీన్, నాసిర్, కామిల్, మత్సకార సంఘం సభ్యులు నల్ల శంకర్, నల్ల సుధాకర్, చాపల ప్రవీణ్, చాపల రవి, చాపల అనిల్, మత్స్య శాఖ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

170 కోట్లతో మక్తల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్

- పట్టణ శివారులో గొల్లపల్లి సమీపంలో త్వరలో ఏర్పాటు
- సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులకు ధన్యవాదాలు
- మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

మక్తల్ నవంబర్ 23 (జనంసాక్షి)

మక్తల్ నియోజకవర్గ కేంద్రానికి దాదాపు 170 కోట్ల రూపాయలతో అత్యంత భారీ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైందని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చొరవతో మక్తల్ నియోజవర్గ కేంద్రానికి రెండో విడతలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయిందని తెలిపారు. ఇందుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. తొలి విడతలో కేవలం పైలట్ ప్రాజెక్టు కింద 20 వరకు మాత్రమే మంజూరు కాగా వాటికి 50 కోట్లకు మించి నిధులు మంజూరు కాలేదని తెలిపారు. రెండో విడతలో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ప్రత్యేక చొరవ చూపించి మక్తల్ నియోజవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఉండాలని సూచించారు. అందులో భాగంగా రెండో విడతలో మంజూరైన 26 ఇంటిగ్రేటెడ్ స్కూల్ లలో మక్తల్‌కు చోటు లభించిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్, ఇతర మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మొత్తంగా తొలి రెండు విడతలలో కలిపి దాదాపు 50 వరకు ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లకు మంజూరు కాగా కేవలం మూడు నాలుగు చోట్ల మాత్రమే వీటికి సంబంధించిన స్థలం, ఇతరత్రా అనుమతుల ప్రక్రియలు పూర్తయ్యాయని అందులో మక్తల్ కూడా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. మక్తల్ పట్టణ శివారులోని గొల్లపల్లి సరిహద్దు వద్ద దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 2500 మందికి పైగా విద్యార్థులు దాదాపుగా కేజీ నుంచి పీజీ వరకు చదువుకునే విధంగా భవిష్యత్తులో సైతం అన్ని రకాలుగా ఉపయోగపడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను దాదాపు 170 కోట్ల రూపాయలు నిధులతో ఏర్పాటు చేసుకోబోతున్నా మని అన్నారు. సర్వే తో పాటు, కలెక్టర్, ఇతర రెవెన్యూ అధికారులు అందరూ స్థలానికి సంబంధించి అన్ని ప్రక్రియ పనులు పూర్తి చేయగా రాబోయే రోజుల్లో వీలైతే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగానే ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులకు ప్రారంభోత్సవం చేసుకుందామని అన్నారు. దీంతోపాటు నారాయణపేట జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్ కాలేజ్ కోసం నారాయణ పేట ఎమ్మెల్యే పర్నికా రెడ్డి తో కలిసి సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే 26 కోట్లతో నర్సింగ్ కాలేజీని సీఎం మంజూరు చేశారని తెలిపారు. ఇక మక్తల్ పట్టణంలో 150 పడకల ప్రభుత్వాసుపత్రికి గతంలో కేవలం మంజూరు మాత్రమే ఉందని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత స్థలానికి సంబంధించి సర్వే, ఇతరత్రా పనులను పూర్తిచేసుకుని అది కూడా త్వరలో పనుల ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు. దీంతో పాటు కృష్ణాలో పీహెచ్ సీ సెంటర్ నిర్మాణ పనుల సైతం ప్రారంభించుకున్నామని తెలిపారు. మక్తల్ పట్టణంలో అతి త్వరలో ఏర్పాటు కానున్న కోర్టుకు సంబంధించి పరిధి ప్రాంతం కోసం ఇటీవలే గెజిట్ విడుదలైందని అందులో భాగంగా ఐదు మండలాలు మక్తల్, మాగనూరు, కృష్ణ, ఉట్కూరు, నర్వలను కలిపి మక్తల్ కోర్టు కిందే నిర్ణయించారని అన్నారు. ఇటీవలే సిసి రోడ్లు, ఇతర రోడ్లు మరమ్మత్తు కోసం ఇప్పటికే 15 కోట్లు మంజూరు కాగా ఆ పనులు ప్రారంభించుకున్నా మని అన్నారు. వీటితోపాటు అదనంగా మరికొన్ని రోడ్ల కోసం 50 కోట్ల నిధులు అతి త్వరలో విడుదల కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ముంపు గ్రామాల సమస్యకు సైతం అతి త్వరలో పరిష్కారం లభిస్తుందని ఆ దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయని అన్నారు. మక్తల్ నియోజవర్గ అభివృద్ధి తన ప్రధాన ధ్యేయమని ఇందుకోసం ఎవరు సలహాలు, సూచనలు ఇచ్చిన వాటిని స్వీకరిస్తామని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, కట్ట సురేష్ గుప్తా, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, చంద్రకాంత్ గౌడ్, గొల్లపల్లి నారాయణ, గాయత్రి అనిల్, కట్ట వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, బోయ వెంకటేష్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి తదితరులు పాల్గొన్నారు.

విద్య వ్యవస్థను గాలికొదిలేసిన బీఆర్ఎస్

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ పట్టణంలోని డైట్, బిఇడి కళాశాలలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బిఇడి కళాశాలలో విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే విద్యార్థులకు టాయిలెట్లు ఏర్పాటు చేస్తామని, అక్కడే ఉన్న కాంట్రాక్టర్‌ని పిలిచి వెంటనే విద్యార్థులకు టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల క్రితం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నెలకొల్పిన డైట్ కళాశాల ఉమ్మడి రాష్ట్రంలో సైతం అత్యున్నతమైన కళాశాలగా పేరు తెచ్చుకుందని, ఇక్కడ కొన్ని భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి కాబట్టి, 30 వ తేదీ నూతన భవనానికి శంకుస్థాపన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత దశాబ్ద కాలంలో విద్యావ్యవస్థ వైపు తిరిగి చూడలేదని, కాని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధిలో ముందుకు పోతుంటే వాళ్ళు చేయనిది మేము అభివృద్ధి చేస్తున్నందుకు వారు జీర్ణించుకోలేకపోతు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ మెరజుల్లా ఖాన్, బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ గోవింద రాజు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, జిల్లా మత్సకారుల సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జంగం రాఘవేంధర్, ఫయాస్, గుండా మనోహర్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఖాతాల్లో రూ. 500 బోనస్

అన్నదాతల్లో ఆనందోత్సాహాలు

వనపర్తి, నవంబర్ 23(జనంసాక్షి):

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మరో మాటను నిలబెట్టుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ సీజన్ నుంచే కనీస మద్దతు ధరతోపాటు సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ మేరకు రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులను జమ చేసింది దీంతో అన్నదాతల్లో ఆనందోత్సాహాలు వెల్లివెరిశాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తోంది. సన్న వడ్లు పండించిన రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అదనంగా చెల్లిస్తోంది. దీంతో ప్రభుత్వం ఇచ్చే ఈ బోనస్ వల్ల తమకు అదనపు ఆదాయం వస్తోందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తామని ప్రకటించడంతో సన్న రకాల ధాన్యం మార్కెట్లోకి పోటెత్తుతోంది. ఈ వానాకాలం సీజన్లో రాష్ట్రంలో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. గతంలో కంటే భిన్నంగా దొడ్డు వడ్ల సాగు తగ్గి, సన్న వడ్ల సాగు భారీగా పెరిగింది. సన్న వడ్లకు బోనస్ ప్రకటించడంతో గతం కంటే 61 శాతం పంట సాగు పెరగడం గమనార్హం. గత వానాకాలంలో వరి సాగు విస్తీర్ణంలో సన్నాల వాటా 25.05 లక్షల ఎకరాలు (38 శాతం) కాగా.. ఈసారి అది 40.44 లక్షల ఎకరాలకు (61 శాతం) పెరిగింది. మరోవైపు, గత వానాకాలంలో 40.89 లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్లు సాగైతే.. ఈసారి అది 26.33 లక్షల ఎకరాలకు తగ్గింది. సాగు గణనీయంగా పెరగడంతో దిగుబడిలోనూ సన్న వడ్లు రికార్డు సృష్టిస్తోంది. ఈసారి సన్న వడ్ల దిగుబడి దాదాపు 93.33 లక్షల టన్నులు ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. వడ్ల కొనుగోళ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 7,500 సెంటర్లు ఏర్పాటు చేసింది. దీంతో రైతులు కొనుగోలు కేంద్రాలకు తమ సన్న వడ్లను తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. తాజాగా, బోనస్ కూడా వస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అసెంబ్లీలో చర్చించినా చర్యలు తీసుకోరా?

- ఇలాగైతే అసెంబ్లీలో మాట్లాడి ప్రయోజనం ఏమిటి?
- రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మెన్‌పై ప్రివిలేజ్ మోషన్ పెట్టండి
- అరబిందో ఫార్మాపై చర్యలు తీసుకోండి
- ఉదండాపూర్ భూసేకరణ అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేయండి
- స్పీకర్‌కు వినతి పత్రం సమర్పించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

అసెంబ్లీలో మాట్లాడితే తమ సమస్యలు తీరిపోతాయని ప్రజలు నమ్ముతారని, కానీ అసెంబ్లీలో లేవనెత్తిన సమస్యలపై కూడా అధికారులు చర్యలు తీసుకోకపోతే ఇక అసెంబ్లీలో మాట్లాడి ప్రయోజనం ఏమిటని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రశ్నించారు. తాను అసెంబ్లీ లో చర్చించిన సమస్యలపై అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకోలేదని, ఈ విషయంపై శనివారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు ఆయన వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. తన నియోజవర్గంలోనీ ఉదండాపూర్ రిజర్వాయర్ కు సంబంధించిన భూ సేకరణలో భారీగా అక్రమాలు జరిగాయని తమ దృష్టికి రావడంతో ఈ విషయమై తాను అసెంబ్లీలో సభ దృష్టికి తీసుకెళ్లానని ఈ అక్రమాలపై విచారణ జరిపించాలని కోరానని చెప్పారు. అయితే ఈ వ్యవహారంలో అధికారులు ఇంతవరకు స్పందించలేదని అన్నారు. ఉదండపూర్ భూ సేకరణ పై విచారణ చేయించాలని, ఇందులో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పీకర్ ను కోరారు. అలాగే జడ్చర్ల ఫార్మా సెజ్ లో ఉన్న అరబిందో ఫార్మా కంపెనీ

విడుదల చేస్తున్న కలుషిత నీరు కారణంగా ముడిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెరువు పూర్తిగా కలుషితమై అందులో చేపలు చచ్చి పోతున్నాయని, పంటలు పండడం లేదని, ప్రజలు కూడా అనారోగ్యాల బారిన పడుతున్నారని తాను అసెంబ్లీ లో ఫిర్యాదు చేశానని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ విషయం గురించి కూడా ఇప్పటి వరకూ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోగా అరబిందో ఫార్మా కంపెనీ ఇప్పటికీ కలుషిత నీటిని చెరువు లోకి వదులుతూనే ఉందని వాపోయారు. ఇట్టి సమస్యలపై వెంటనే చర్యలు తీసుకొని ముదిరెడ్డిపల్లి గ్రామాన్ని కాపాడాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కోరారు. అదేవిధంగా ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే కోనో కార్పస్ చెట్లను తొలగించాలని తాను కోరిన విషయంగా కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. అసెంబ్లీలో తాము లేవనెత్తిన సమస్య లను పరిష్కరించకుండా, తాము వేసిన ప్రశ్నలకు సమాధానాలు కూడా రాకపోతే ఇక అసెంబ్లీలో మాట్లాడి ప్రయోజనం ఏముందనే భావన ప్రజల్లో కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తాను అసెంబ్లీలో లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని, సమస్యలను పరిష్కరించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కోరారు.

పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ చైర్మన్‌పై ప్రివిలేజ్ మోషన్ పెట్టండి

రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మెన్ పై ప్రివిలేజ్ మోషన్ పెట్టాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పీకర్ ను కోరారు. పోలీస్ రిక్రూట్మెంట్ విషయం గా హై కోర్టు గత ఏప్రిల్ 29 న ఉత్తర్వులు జారీ చేసిందని అయితే దీనిని పూర్తిగా విస్మరించి నియామక ప్రక్రియ చేపడుతుండడంతో ఈ విషయం గురించి మాట్లాడడానికి తాను చైర్మెన్ కు అనేక సార్లు ఫోన్ చేసినా ఆయన తన ఫోన్ తీయలేదు అని చెప్పారు. ఒక ప్రజా ప్రతినిధిగా తాను తన దృష్టికి వచ్చిన విషయాన్ని ఆయనకు చెప్పాలని ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. అందుకే బోర్డు చైర్మెన్ పై ప్రివిలేజ్ మోషన్ పెట్టాలని అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ముఖ్యమంత్రి పర్యటననుకు బహిరంగ సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శనివారం స్థలాన్ని పరిశీలించారు. ముందుగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్ ఆర్ట్స్ సైన్స్ కళాశాల మైదానాన్ని పరిశీలించి, తర్వాత భూత్పూర్ మండలంలోని అమిస్తాపూర్ ప్రాంతంలో భహిరంగ సభ నిర్వాహణకు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు, అడిషనల్ ఎస్పీ రాములు, డిఎస్పీ వేంకటేశ్వర్లు, ఆర్డిఓ నవీన్, మహబూబ్ నగర్, భూత్పూర్ మండలాల తహసిల్దార్‌లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణానికి నిధులు మంజూరు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 23 (జనం సాక్షి):

మెదక్ జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మహిళా శక్తి భవన నిర్మాణానికి కేటాయించే భూమిని శనివారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శక్తి భవన నిర్మాణానికి పట్టణ సమీపంలోని జాన్సన్ చౌరస్తా ఐటిఐ కళాశాల వెనుక భాగంలో గల సర్వే నెంబర్145/2లో ఒక ఎకరం భూమి కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. మహిళాశక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈఈ నర్సింలు, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు పాల్గొన్నారు.

విద్యార్థుల భోజనం పట్ల అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ సిక్త పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

విద్యార్థులకు సూచి శుభ్రమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని హాస్టల్ నిర్వాహకులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మాగనూరు ఘటనతో అప్రమత్తమైన కలెక్టర్ శనివారం ఉదయం 6.50 ని.లకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ జూనియర్ కళాశాలను, బిసి. కాలేజీ బాయ్స్ హాస్టల్ ,బీసీ గర్ల్స్ హాస్టల్స్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా కిచెన్ స్టోర్‌లోని ఆహార పదార్థాలను, సామాగ్రిని స్టార్ట్ రిజిస్టర్ను, ఫుడ్ క్వాలిటీ రిజిస్టర్ను, స్టూడెంట్ అటెండెన్స్ రిజిస్టర్ను తనిఖీ చేశారు. అలాగే కిచెన్ రూమ్, డైనింగ్ హాల్, డార్మెటరీ,దుప్పట్లు,డ్రెస్ లను,క్లాస్ రూమ్స్, టాయిలెట్స్, స్టాఫ్ రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించారు. అల్పాహార సమయంలో విద్యార్థులతో పాటు కూర్చొని అల్పాహారాన్ని భుజించారు ఫుడ్ కమిటీ విద్యార్థులతో ఆహార నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదే విధంగా ఆహార నాణ్యత కొనసాగించాలని ప్రిన్సిపాల్ జగదీశ్వర్, డిప్యూటీ వార్డెన్ ఇంతియాజ్ లకు కలెక్టర్ ఆదేశించారు. బీసీ హాస్టల్‌లో బియ్యం తనిఖీ చేసి వంటలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు మైనారిటీ అధికారి ఎం.ఎ.రషీద్, ఈడిఎస్సి కార్పొరేషన్ ఖలీల్, తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ,వార్డెన్ మాసూద్ మొదలైన అధికారులు పాల్గొన్నారు.

దగ్గరయ్యాడు... ఓడించాడు

అజయ్ కుమార్‌కు తీరని అన్యాయం చేసిన బచ్చు

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి) :

సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీయడమే కాకుండా, అతనిని నమ్మి స్థాయికి మించిన పదవి సుడా చైర్మన్ ను కట్టబెట్టిన మాజీ మంత్రి అజయ్ కుమార్‌కు రాజకీయంగా తీరని అన్యాయం చేశాడు. ఖమ్మం జిల్లాకు మంత్రి తర్వాత తానే మంత్రి అనేవిధంగా ఆయన వ్యవహార శైలి ఉండడంతో అజయ్ అనుచరులు సైతం జీర్ణించుకోలేకపోయారు. పట్టుమని పది ఓట్లు కూడా వేయించలేని బచ్చు అందరిపై పెత్తనం చేయడంతో పువ్వాడ అనుచరులు లో లోన రగిలిపోయారు. అవకాశం కోసం ఎదురు చూశారు.

అన్ని వర్గాలు అజయ్‌కు దూరం

బచ్చుకు ఎనలేని ప్రాధాన్యం ఇవ్వడంతో ఖమ్మం నియోజవర్గంలోని వ్యాపార వర్గాలతో పాటు, కుల సంఘాలు సైతం అజయ్ కు పూర్తిగా దూరమయ్యాయి. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని బచ్చు విజయ్ కుమార్ కు స్థాయికి మించిన పదవి ఇవ్వడం మిగిలిన వర్గాలను ఆగ్రహానికి గురిచేసింది. ఇలాంటి నిర్ణయం మున్నూరు కాపు సామాజిక వర్గం అజయ్ కుమార్ కు పూర్తిగా దూరమైంది. ఈయన వ్యవహార శైలితో వారు పూర్తిగా గత ఎన్నికల్లో అజయ్ కుమార్ కు వ్యతిరేకంగా పనిచేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఇబ్బంది పెట్టడంతో వ్యాపారులతో పాటు, ఆ రంగంపై ఆధారపడి జీవించే ఏజెంట్లు, వారికి అనుసంధానంగా ఉండే కస్టమర్లు పువ్వాడ అజయ్ కుమార్ ను ద్వేషించారు.

మాజీ మంత్రికి, ప్రజలకు అంతరం పెంచిన బచ్చు

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ప్రజలతో మమేకమయ్యే అలవాటు ఉంది. ఆయన ఎక్కువగా నియోజకవర్గంలో పర్యటిస్తూ ఉండేవారు. బచ్చు విజయ్ కుమార్ పదవి చేపట్టిన తర్వాత ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పువ్వాడ కోటరీ లో ముఖ్య నేతగా తనకు తానే ప్రకటించుకునేవాడు. అజయ్ కుమార్ ఎప్పుడు ఖమ్మం వచ్చిన ఆయన చుట్టూ తిరుగుతూ ద్వితీయ శ్రేణి కార్యకర్తలను, నాయకులను మంత్రికి కలవనిచ్చేవాడు కాదు. ఎవరైనా మంత్రిని కలవాలంటే, ఏదైనా సమస్య

పర్సనల్గా కలిసి చెప్పుకోవాలన్న నిత్యం ఆయన అక్కడే ఉండేవాడు. దీంతో చాలామంది తమ సమస్యలను మంత్రికి చెప్పుకోలేక వెను తిరిగేవారు. ఫలితంగా ఆయా డివిజన్లు, గ్రామాల్లోని ద్వితీయ శ్రేణి నాయకత్వం పువ్వాడకు పూర్తిగా దూరమైంది. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఖమ్మంలో ఓటుకు 5000 పంచారు అనే ప్రచారం జరిగింది. అయినప్పటికీ ప్రజలు భారీ మెజారిటీతో అజయ్ కుమార్ ను ఓడించారు. దీనికి ముమ్మాటికి బచ్చు విజయకుమార్ వైఖరి, వ్యవహార శైలి కారణం అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో ఒక ఎమ్మెల్యే బచ్చును నమ్మి దగ్గరకు తీస్తే ఆయనను మోసం చేయడమే కాకుండా, రాజకీయంగా కోలుకోలేని విధంగా దెబ్బతీశాడు. సుదీర్ఘ విరామం తర్వాత పువ్వాడ ఈయనను నమ్మి దగ్గరకు తీశాడు. చివరికి ఖమ్మం నియోజవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీ తేడాతో ఓటమి పాలయ్యాడు.

సిసి కెమోరాలతోనే నేరాల నియంత్రణ

పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు :

శామీర్‌పేట్, దొంగతనాలు, నేరాల నియంత్రణకు సిసి కేమోరాలు చాలా ఉపయోగపడు తాయని పేట్ బషీరాబాద్ ఎసీపీ రాములు అన్నారు. శనివారం శామీర్ పేట్ లోని రామాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సి సి కేమోరాలను కట్ట మైసమ్మ కమిటీ చైర్మన్ విల సాగరం అశోక్ ఆధ్వర్యంలో ఎసీపీ రాములు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కేమోరాలు పోలీసులకు ఉపయోగ పడుతా యన్నారు. గ్రామంలోని అన్ని గుడిలల్లో సిసి కేమోరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గ్రామంలో ఇండ్ల వద్ద సీసీ కేమోరాలు స్వయంగా ఏర్పాట్లు చేసుకొని పోలీసులకు నేరాల నియంత్రణలో సహకరించాలని సూచించారు. అనంతరం శామీర్ పేట్ లోని వీరన్న గుడిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సి సి కేమోరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీటేక్టివ్ ఇన్స్పెక్టర్ గంగాధర్, ఎస్సై హారిక, కట్ట మైసమ్మ గుడి కమిటీ చైర్మన్ అశోక్, కోశాధికారి వెంకటేష్, నారాయణ, సభ్యులు కుమార్, గణేష్, కృష్ణ, గ్రామస్తులు, పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ ద్వారా మోసపోయిన లబ్ధిదారునికి తిరిగి నగదు ఇప్పిచ్చిన మర్పల్లి పోలీసులు

మర్పల్లి నవంబర్ 23 (జనం సాక్షి) : సైబర్ క్రైమ్ ద్వారా మోసపోయిన లబ్ధిదారునికి తిరిగి రూపాయలను ఇప్పించిన మర్పల్లి పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మొగిలిగుండ్ల గ్రామానికి చెందిన మల్లేశం మార్చి నెలలో అనుకోకుండా ఒక అకౌంట్ కి డబ్బులు వేయబోయి మరొక అకౌంట్‌కి 10 వేల రూపాయలను వేశాడు. తను వేయవలసిన డబ్బులు వేరే అకౌంట్ కి వెళ్ళాయని గ్రహించిన అతను. వెంటనే 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తెలిపాడు. వెంటనే సైబర్ క్రైమ్ వారు వెంటనే అకౌంటును ఓల్డ్ చేశారు. బాధితుడు మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేసి శనివారం బాధితునికి 10 వేల రూపాయలను ఇప్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి ఎస్సై సురేష్, కానిస్టేబుల్ నరేష్ పాల్గొన్నారు.

నవాంద్గీ,అల్లకోడ్ 1.15 కోట్లతో రోడ్డు శంకుస్థాపన

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

బషీరాబాద్, నవంబర్ 23 (జనం సాక్షి) : బషీరాబాద్ మండల పరిధిలో నవాంద్గీ గ్రామం నుండి కర్ణాటక రాష్ట్రం అల్లకోడ్ గ్రామం వరకు 1.15 కోట్లతో రోడ్డు పనులు శంకుస్థాపనకు తాండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర వైద్య,విద్య శాఖ మంత్రివర్యులు శరణ్ ప్రకాష్ రుద్రప్ప పాటిల్ కలిసి రోడ్డు పనులు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర వైద్య,విద్య శాఖ మంత్రివర్యులు శరణ్ ప్రకాష్ రుద్రప్ప పాటిల్ సహకారంతో సరిహద్దు ప్రాంతాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం. అదేవిధంగా మైల్వార్ నుండి కర్ణాటక ఆడ్కే గ్రామం వరకు అనుసంధానమైన రోడ్డు కోసం సహకరించాలని మంత్రి నీ కోరడం జరిగింది.రోడ్ పనులు పూర్తయ్యాక

సేడం,జెట్టూర్,పోతంగల్ ,బషీరాబాద్ మీదుగా తాండూరు కు బస్సు సౌకర్యం కల్పించాలని కర్ణాటక మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నేను ఎమ్మెల్యే గెలవడానికి మంత్రి తాండూరులో కృషి చేయడం జరుగిందని సభలో గుర్తు చేస్తూ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయవాది నర్రి స్వామికి సేవా అవార్డుని అందజేసిన మాతృదేవోభవ సంస్థ

ఎల్బీనగర్ (జనంసాక్షి) : పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్‌లో మాతృ దేవోభవ ఆర్గనైజేషన్ అనేక సంస్థల అనుబంధంగా వివిధ రంగాల్లో సేవలందించిన వారందరికీ అవార్డులను అందజేయ డం జరిగింది. సమాజంలో చైతన్యం కోసం తెలంగాణ సామాజిక చైతన్య వేదికను స్థాపించి అనేకమైన సేవా కార్యక్రమాలు చేస్తున్న నర్రి స్వామి కుర్మ కి అవార్డుని మాతృదేవోభవ సంస్థ అందజేసింది ఈ సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి మెమొంటోను అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సెంట్రల్ మినిస్టర్ వేణుగోపాల చారి, మాజీ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదినారాయణ ప్రస్తుత ఆది లీల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ డిజిపి సీ. ఎన్ గోపీనాథ్ రెడ్డి, మాతృదేవోభవ సంస్థ జాతీయ అధ్యక్షులు శ్రీధర్ జాతీయ వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షురాలు ఉదయలక్ష్మి నరి స్వామి కి అవార్డు అందజేశారు. రాష్ట్రంలోని అతిరథ మహారథుల సమక్షంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మాజీ సెంట్రల్ మినిస్టర్ లక్ష్మీ దేవమ్మ పేరు మీద ఈ అవార్డుని మాతృదేవోభవ సంస్థవారుఅవార్డును ప్రదానం చేశారు కార్యక్రమంలో మాతృదేవోభవ సంస్థ సభ్యులు వాసుదేవరావు, శ్రీవాణి, అంజలీదేవి, ప్రముఖ రియల్ టర్ నున్న శ్రీనివాసరావు, వందనం రాజు, డాక్టర్ లక్ష్మీ అన్నదాత, కొండలరావు సరిత తదితరులు పాల్గొన్నారు

తెలంగాణలో అగ్నివీరుల రిక్రూట్‌మెంట్ ర్యాలీ తేదీలు ఖరారయ్యాయి. డిసెంబర్ 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఈ నియామక ర్యాలీలు నిర్వహించనున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో ఈ ర్యాలీలు జరగనున్నాయి.

లగచర్ల ఘటనలో బీఆర్ఎస్ పార్టీపై కక్ష సాధింపు

- ఆరు గ్యారెంటీల అమలుకు అమడదూరం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం
- తెలంగాణ రాష్ట్ర బీ సీ కమీషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్

తాండూరు. నవంబర్ 23 (జనంసాక్షి) : లగచర్ల ఘటనలో బీఆర్ఎస్ పార్టీపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ పేర్కొన్నారు. శనివారం తాండూరు పట్టణం లోని ఎన్ఎస్పి ట్రస్టు కార్యాలయంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ కమీషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తివైపుల మైందని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మా సిటీకి 14వేల ఎకరాలు సేకరిస్తే సీఎం రేవంత్ రెడ్డి దానిని రద్దు చేసి.. తన సొంత వారి కోసం లగచర్లలో ఫార్మాసిటీని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేశారని అన్నారు. దీనిపై ఎస్సీ, ఎస్టీ, బీసీల సామాజిక వర్గాల ప్రజలు వ్యతిరేకించారని

అన్నారు. ప్రభుత్వం కుట్రపూరితం గా ముందుకు సాగడంతో ప్రజలు తిరుగుబాటు చేశారని అన్నారు. అధికారులపై జరిగిన దాడి ఘటనను బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిలపై దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఇందులో మూడు కేసులు నమోదు చేయగా.. తెరమీదకు ఒకటే కేసును తీసుకవచ్చారని అన్నారు. మొత్తం 46 మందిపై కేసులు చేస్తే ఇందులో 12 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లు ఉన్నారని, బీజేపీ నేతలు కూడా ఉన్నప్పటికీ సురేష్ ఒక్కన్నే చూపిస్తూ బీఆర్ఎస్ పార్టీపై కక్ష్య సాధింపుకు పాల్పడిందన్నారు. జమ్మూ కాశ్మీర్ తరహాలో 144 సెక్షన్, ఇంటర్నెట్ సేవల బంద్ పాటించి కాంగ్రెస్ నేతలకు అనుకూలంగా ఉంటూ బీఆర్ఎస్. బీజేపీ పార్టీ, వామ పక్షాల పార్టీ నేతల పట్ల వ్యతిరేకంగా చర్యలకు పాల్పడిందన్నారు. కోర్టులో చట్టం ద్వారా న్యాయం లభిస్తుందన్నారు. అదేవిధంగా ఆరు గ్యారెంటీల లో ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీసీ బస్సు ప్రయాణం మినహాయించి మిగతా వాటిని అమలు చేయలేక పోయిందన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ నిధులు అటు, ఇటు మళ్లించి సర్దుబాటు పాలన చేసిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని అన్నారు. ఆరు గ్యారెంటీలకు ఎగనామం పెడుతూ రైతులకు, ప్రజలను మభ్యపెడుతూ వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. జిల్లాలో జాతీయ రోడ్డుకు కేంద్ర మంత్రి ద్వారా శంకుస్థాపన చేసి 31 నెలలు గడిచినా పనులు చేపట్టలేదన్నారు. తాండూరు వికారాబాద్ రోడ్డు అస్తవ్యస్తంగా మారిందని, రోడ్డుపై ప్రయాణించాలంటేనే నరక యాతన ఎదురవుతుందని మండిపడ్డారు. సర్పంచులు, ఎంపీటీసీల పదవి కాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించే సమర్థత ప్రభుత్వాని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదన్నారు.

అంగట్లో సైబర్ నేరగాళ్లు

- ప్రజలు వ్యాపారస్తులు సెల్ ఫోన్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- మోమిన్ పేట ఏఎస్ఐ పుండరీకం

వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 23 (జనం సాక్షి): వికారాబాద్ జిల్లా మోమిన్ పేట లోని బసవేశ్వర విగ్రహం వద్ద అంగట్లో లో శనివారం సైబర్ నేరాల పట్ల మోమిన్ పేట పోలీస్ సిబ్బంది సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ పుండారికం మాట్లాడుతూ అంగడిలో కూరగాయలు కొనే సమయంలో కూరగా యలు అమ్మే సమయంలో సెల్ ఫోన్లు దొంగతనం జరుగుతుంటా యన్నారు. సెల్ ఫోన్లు ఎప్పుడైనా షర్ట్ జేబులో పైకి కనిపించేట ట్లుగా పెట్టుకోరాదు. చిల్లర డబ్బులే పెట్టు కోవాలని సూచించారు. సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల, ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒకవేళ మీరు మీ బంధువులు వ్యాపారస్తులు సైబర్ నేరాల లో డబ్బులు కోల్పోయినచో ఎక్కడ ఉన్నా కూడా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ (1930) కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలపాలని సూచించినారు. ఎవరైనా వచ్చి అపరిచిత వ్యక్తులు o923230268518 ఈ సిరీస్ నా ఫోన్ నెంబర్ నుండి వాట్సప్ కాల్ పోలీస్ డిపి కాల్స్ వస్తే ఫోన్ మాట్లాడవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తులకు ఫోన్ పే గూగుల్ పే ద్వారా డబ్బులు పంప వద్దని మోసపూరిత మాటలు నమ్మి డబ్బులు వేయవద్దు అని సూచించినారు. ఎవరైనా కొత్త వ్యక్తులు

వ్యాపారస్తుల వద్దకు వచ్చి మా బంధువులు ఆసుపత్రిలో ఉన్నారని మా వద్ద ఆన్లైన్లో డబ్బులు ఉన్నాయని మాకు నగదు ఇవ్వమని మోసపూరిత మాటలు చెప్పి, ఫోన్ పే ద్వారా డబ్బులు వేసినట్లుగా చూయించి నగదు డబ్బు తీసుకొని పరారీ అవుతారని అన్నారు. ఫోన్లలో డబ్బులు జమ కావు. అందువల్ల ఇలాంటి మోసాలు నమ్మి మీరు మోసపోవద్దు అని సూచించినారు. మేకల వ్యాపారుల వద్దకు మేకలు కొనుగోలు చేస్తామని బేరం ఆడి మేకల వ్యాపారులకు ఫోన్‌పేలో డబ్బులు వేసినట్లుగా చూయించి మేకలను తీసుకెళ్తారు, ఆ తరువాత సంబంధిత మేకల్ వ్యాపారుల వద్ద డబ్బులు జమ కావు. ఇలాంటి మోసాలు అంగడిలో చాలా జరుగు తు న్నాయని అన్నారు. వ్యాపారస్తులు జాగ్రత్తగా ఉండాలి అన్ని సూచించినారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట పోలీసు హెడ్ కానిస్టేబుల్ బలరాం, కానిస్టేబుల్స్ శ్రీశైలం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏసీపీ దౌర్జన్యం

ఎదురు తిరిగిన ప్రజానీకం

కొడుకుతో తగాదా పెట్టుకున్నాడని పోలీస్ దురుసు ప్రవర్తన

మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు

బోడుప్పల్-జనంసాక్షి :

ఓ అమాయకుడిపై పోలీసు ఉన్నతాధికారి దౌర్జన్యానికి దిగడం అందరినీ నివ్వెరపరిచింది. తన కొడుకుతో తగాదాకు దిగాడని రుసరుసలాడిన సదరు అధికారి.. ఆ అమాయకుడితోపాటు మరో వ్యక్తిపై దాడికి దిగాడు. ఈ దౌర్జన్యాన్ని చూడలేని స్థానికులు పోలీసు అధికారికి ఎదురు తిరగడం గమనార్హం. మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన "సామాన్యులకు రక్షణ ఎక్కడ" అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది. పూర్తి వివరాల్లోకి వెళితే..

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి చెంగిచెర్లలోనీ హెచ్ పి పెట్రోల్ బంక్ లో కనకదుర్గ కాలనీలో నివాసముంటున్న లక్ష్మీనారాయణ పెట్రోల్ పోసుకొని వెళ్తుండగా వెనుక ఉన్న ఏసిపి కొడుకు బైక్ కి లక్ష్మీనారాయణ బండి తగిలింది. దీంతో ఇద్దరి మధ్య మాట మాట పెరగడంతో బైక్ తాళం తీసుకొని నీ సంగతి చెపుతానంటూ నాన్న ఏసీపి అరుణ్ కుమార్ ఫోన్ చేసి పిలిపించాడు. దీంతో ఏసిపి అరుణ్ కుమార్ హడవుడిగా పెట్రోల్ బంక్‌కు పోలీ స్ స్టిక్కర్‌తో ఉన్న స్కార్పియో వాహనంలో వస్తూ వస్తూనే లక్ష్మి నారాయణతొ పాటు అడ్డుగా వచ్చిన వ్యక్తి గల్లా పడుకొని ఇష్టారాజ్యంగా బూతులు తిడుతూ పోలీస్ వాహనం ఎక్కించే ప్రయత్నం చేయగా అక్కడి ప్రజలు ఎదురుతిరిగి మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఆక్టోపస్ ఏసిపి అరుణ్ కుమార్ పై ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల సాక్షిగా పోలీస్ అధికారి సామాన్యులపై ప్రతాపం చూపిస్తే తమకు రక్షణ ఎక్కడ అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పోలీసులు ఎలాంటి విచారణ జరిపి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

ఫిర్యాదు అందింది విచారణ జరుపుతున్నాము
మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి

వాహనాలు తగిలిన సంఘటనలో ఇరు వర్గాల వ్యక్తులు పరస్పరం దాడులు చేసుకున్న సంఘటనపై ఇరు వైపులా నుండి ఫిర్యాదులు వచ్చాయి.సంఘటన జరిగిన స్థలంలో ఉన్న సీసీ టీవీ పూటేజి ఆధారంగా విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తాం.

ప్రాణాలు తీస్తున్న శ్రీచైతన్య

శ్రీ చైతన్య కళాశాలలో షాద్ నగర్ విద్యార్థి ఆత్మహత్య

- కూమారుడి కౌశిక్ మృతి పై అనుమానాలు వ్యక్తం చేసిన తల్లి తండ్రులు
- హాస్టల్ గదిలో ఊరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డ విద్యార్థి
- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

షాద్ నగర్ (జనంసాక్షి) : పై చదువులు చదివి భవిష్యత్తులో పైస్థాయికి ఎదగాలని ప్రైవేటు కళాశాలలకు వెళ్లే విద్యార్థులు అదే కళాశాలలో మెడకు ఉరితాలు వేసుకొని మృత్యువాత పడుతున్నారు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ని గాంధీ నగర్ కాలనీకి చెందిన కౌశిక్ రాఘవ (17) సంవత్సరాలు మియాపూర్ లోని కల్వరి టెంపుల్ వద్ద ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు అర్ధరాత్రి తన హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు అయితే విద్యార్థి ఆత్మహత్య విషయాన్నీ కాలేజీ యాజమాన్యం గోప్యంగా ఉంచింది మృతదేహా న్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలి ంచారు విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు బంధువులు శ్రీ చైతన్య కళాశాల కు చేరుకొని నిరసన తెలిపారు విద్యార్థి మృతిపై విద్యార్థి తల్లిదండ్రులు పలు రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు శ్రీ చైతన్య కళాశాలలో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని మానసిక వేధింపుల వల్లే కౌశిక్ రాఘవ ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆరోపించారు వెంటనే కాలేజీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు షాద్ నగర్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో నివాసం ఉంటు న్న విద్యార్థి తల్లిదండ్రులు శ్రీనివాస్ మాధవిలు విజయ వాడ నుండి బ్రతుకుతేరువుకై చాలా కాల క్రితం పట్టణానికి వలస వచ్చారు పట్టణంలో పూల షాపు నిర్వహిస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు..

లక్షల రూపాయలు ఫీజులు తీసుకొని ప్రాణాలు తీస్తున్నారు..

లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసి తన కొడుకు ప్రాణం తీశారని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో చదువు కోసం చేర్పిస్తే తన కుమారుని చంపి శావాన్ని ఇస్తున్నారని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా రోదిస్తున్నారు పైసా తక్కువైనా కళాశాల లోపలికి కూడా రానివ్వని యాజమాన్యం తమ పిల్లాడిని ఎంత భద్రతగా చూసుకోవాలో తెలియదా అని ప్రశ్నించారు తన కుమారుడు చనిపోతే ముందస్తుగా ఎందుకు సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం చనిపోతే తమకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని తన కుమారుని ఎలా వేధించారో ఎందుకు ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చిందో మొత్తం అనుమానంగా ఉందని వెంటనే శ్రీ చైతన్య జూనియర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు కౌశిక్ ఆత్మహత్య కు మొత్తం కళాశాల యాజమాన్యమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను
విజయవంతం చేయాలి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్ నగర్, నవంబర్ 23 (జనంసాక్షి): ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను విజయవంతం చేయాలని తెలంగాణా రాష్ట్రం నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7 నాటికి సంవత్సరం పూర్తి చేసుకుని విజయవంతంగా రెండో సంవత్సరం లోకి అడిగిడుగుతున్నందున రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో బాగంగా ఈ నెల 24 ఆదివారం సాయంత్రం 5 గంటలకు హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో ఉంటుందన్నారు. ఈ విజయోత్సవాల కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసేందుకు గాను ముగ్గురు సభ్యులతో కూడిన సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. హుజూర్ నగర్ మున్సిపల్ చైర్పర్సన్ గెల్లి అర్చనరవి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ లు ఇందులో సభ్యులుగా ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రామాలయం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది..

ఇప్పటికే 70 కోట్ల రూపాయలను రామాలయం మాడవీదుల అభివృద్ధి కొరకు విడుదల చేసాం..

భద్రాచలం పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..

భద్రాచలం, నవంబర్ 23, (జనంసాక్షి): భద్రాద్రి రామయ్యను తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి వరిపట్టం పెట్టి స్వామి వారి యొక్క క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రామాలయంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారి కోవెలలో మంత్రి పొంగులేటికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్, ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... భద్రాచలం రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనిలో భాగంగా ఇప్పటికే 70 కోట్ల రూపాయలను రామాలయం మాడవీదుల అభివృద్ధి కొరకు విడుదల చేయడం జరిగిందని ఈ మాడవీధుల అభివృద్ధికి సుమారు రెండు ఎకరాలకు పైగా భూమి కావాలని ఇప్పటికే అధికారులు దానికి సంబంధించి నటువంటి ల్యాండ్ కూడా ప్రజల వద్ద నుండి ప్రజలకు వ్యాల్యూ చేసి భూమిని గుర్తించడం జరిగిందని త్వరలోనే రామాలయం అభివృద్ధి జరగడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం ఆలయ అధికారులతో కలిసి రామాలయ మాడవీధుల అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులం ఉన్నామని ముగ్గురం కలిసి భద్రాచలం రామాలయం అభివృద్ధిలో ముందుంటామని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి తుమ్మల కూడా రామాలయం అభివృద్ధికి వెనకడుగు వేయరని పేర్కొన్నారు. భద్రాచలం రామాలయం మీద ప్రేమ ఉంది కనుక భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం జరిగిందని మరొకసారి ఆయన గుర్తు చేశారు.

వంటిపై కిరోసిన్ పోసుకొని రైతు దంపతులు
ఆత్మహత్య యత్నం..

- ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన సంఘటన..
- ధాన్యం తిరుగురావడంతో తీవ్ర మనస్తాపం..
- రంగు మారిన ధాన్య మంటూ దిగుమతి చేసుకోకుండా కొర్రీలు పెడుతున్న మిల్లులు..
- క్వింటాకు 3 కిలోలు కట్టింగ్..

తుంగతుర్తి నవంబర్ 23 (జనంసాక్షి) : ఓ రైతుకు చెందిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటా అయ్యి మిల్లుకు వెళ్లిన ధాన్యం రైస్ మిల్లు వారు తీసుకోమని చెప్పడంతో అట్టి దాన్యం మళ్లీ వెనక్కి రావడంతో తీవ్ర మనస్తాపానికి చెందిన రైతు దంపతులు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన మండల పరిధిలోని అన్నారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గ్రామానికి చెందిన మట్టపల్లి వీరయ్య58 బస్తాలు పూస పెళ్లి శ్రీనివాస్ 205 బస్తాలు. పోగుల రామకృష్ణారెడ్డి 245 బస్తాలు చావుల తండాకు చెందిన గుగులోతు కీమా 180 బస్తాలు మొత్తంగా 688 బస్తాల వరి ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమ శాతం పరిశీలించి సంబంధిత ఏ ఈ ఓ ధ్రువీకరించి ధాన్యాన్ని కాంట వేసి లారీలు ఎక్కించి కోదాడలోని వెంకటరమణ ట్రేడర్స్ బాల భాస్కర రైస్ మిల్లుకు ఈనెల 17న పంపించారు. కానీ మిల్లు వారు ధాన్యాన్ని పరిశీలించి ధాన్యం రంగు మారిందని మాకొద్దు అంటూ కోర్రెలు పెట్టారు. దీంతో ధాన్యం యజమానులు మిల్లు వారితో మాట్లాడి క్వింటాకు మూడు కిలోల చొప్పున కటింగ్ ఉంటుందని చెప్పారు. ఆ తదుపరి క్వింటాకు 7 కిలోలు చొప్పున కటింగ్ ఉంటేనే ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటామని కరాకండిగా చెప్పారు. దీంతో 17వ తారీఖున మిల్లుకు వెళ్లిన లారీ 23 వ తారీకు రోజు శనివారం వడ్లు దిగుమతి చేసుకోమని వెనక్కి పంపించారు. దీంతో తీవ్రంగా మనస్థాపానికి గురై గుగులోతు కీమా దంపతులు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు దీంతో అక్కడ ఉన్న కొంతమంది రైతులు పెట్రోల్ బాటిల్ తీసుకొని వారించారు దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. అంతకుముందు ధాన్యం లోడుతో కోదాడ లోని వెంకటరమణ బాల భాస్కర రైస్ మిల్లుకు వెళ్లగా దాన్యం బాగాలేదని క్వింటాకు మూడు కిలోలు చొప్పున తగ్గిస్తామని చెప్పడంతో తప్పని పరిస్థితుల్లో మిల్లు వారు పెట్టిన కండిషన్ కు ఒప్పుకున్నామని దీంతో తాము చాలా నష్టపోయా మని రైతు బింగి సోమయ్య అధికారుల ముందు వాపోయారు దీంతో అక్కడే ఉన్న రైతులు వారిం చడంతో ప్రమాదం తప్పినట్లు అయ్యింది. విషయం తెలుసుకున్న తుంగతుర్తి తాసిల్దార్ దయానందం ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చి రైతుల యొక్క గోసను విన్న అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ పౌరసరఫరాల అధికారితో మాట్లాడి రైతులకు చెందిన దాన్యంతో కూడిన లారీని వేరే మిల్లుకు పంపిస్తున్నట్లు చెప్పడంతో సమస్య సద్దుమణిగింది ఈ కార్యక్రమంలో ఏపీఎం రాంబాబు సిసి గడ్డం యాదగిరి రైతులు పాల్గొన్నారు.

మీడియా సమాజానికి అద్దం లాంటిది

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ బ్యూరో, నవంబర్ 23, (జనంసాక్షి) మీడియా సమాజానికి అద్దం లాంటిదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి చౌరస్తాలో జిల్లా ప్రెస్ క్లబ్ ను కలెక్టర్ ప్రారంభించారు. అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమా లలో మంచితో పాటు,కొన్ని లోపాలు ఉంటాయని, వాటిని తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా యంత్రాంగం తరపున తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మీడియా సమాజా నికి పారదర్శకంగా,స్ఫూర్తితో పనిచేసి సమాజా నికి మంచి చేసేందుకు కృషి చేయా లన్నారు. మీడియా ప్రతినిధులకు సంబంధిం చిన సమ స్యలను సానుకూలంగా పరిష్క రించేందుకు కృషి చేస్తామని, జర్నలిస్టుల ఇంటి స్థలాల విష యం తనతో పాటు,రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టిలో ఉందని,ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమైంద న్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జర్నలిస్టులు అణచి వేయబడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉంటే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని అభిప్రాయపడ్డారు. ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయం ప్రారం భోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ లోగోను ఆయన ఆవిష్కరించారు. ఆవిష్కరించారు. నూతన ప్రెస్ క్లబ్ కార్య వర్గానికి అభినందనలు తెలిపారు. జర్నలిస్టులు వార్తల కవరేజీలో నిక్కచ్చిగా వ్యవహరించా లని,అదే సమయంలో వాస్తవ,అవాస్తవాలు నిర్ధారణ చేసుకొని వార్తలు రాయాలని కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారి చొరవతో సీనియార్టీ ప్రకారం అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అందజేసేందుకు ప్రయత్నం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ కు శాశ్వత భవనం ఏర్పాటు కు తనవంతుగా సహకారం ఉంటుందని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ సంధర్భంగా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం పదవీ బాధ్యతలు స్వీకరింఛారు. ఈ కార్యక్ర మంలో సమాచార శాఖ ఏడీ వెంకటేశ్వర్లు, నల్గొండ ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,గౌరవాధ్యక్ష్యులు గార్లపాటి కృష్ణారెడ్డి,ట్రెజరర్ గుండాల యాదగిరి, సీనియర్ పాత్రికేయుడు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

వైకల్యం లక్ష్యసాధనలో అడ్డు కావద్దు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఏ అంశంలోనూ దివ్యాంగులు నిరుత్సాహ పడవద్దు

దివ్యాంగుల క్రీడా స్ఫూర్తి అందరికీ ఆదర్శం

దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం , (జనంసాక్షి): డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించు కుని శనివారం జిల్లా కలెక్టర్ స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన దివ్యాంగుల ఆటల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి ఏదో ఒక సమయంలో వైకల్యంతో బాధ పడతారని కానీ ఆ వైకల్యం మన లక్ష్య సాధనలో అడ్డు కావద్దని తెలిపారు. దివ్యాంగులు ఇతరులకు ఏ విధంగా కూడా తీసిపోకుండా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారని, వారు క్రీడల్లో చూపిస్తున్న ప్రతిభ, స్ఫూర్తి అందరికీ ఆదర్శమని , వైకల్యం లక్ష్యసాధనలో అడ్డుకావద్దని, ఆత్మ స్థైర్యం, పట్టుదలతో ముందుకు వెళ్తూవైకల్యం శరీరానికే తప్ప మనస్సుకు, ఆలోచనకు కాదని నిరూ పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. క్రీడా పార్టీలలో పాల్గొనేందుకు వచ్చిన ప్రతి ఒక్క దివ్యాంగుడిని పలకరిస్తూ, వారికి కరచలనం చేస్తూ, సెల్ఫీ ఫోటోలు దిగుతూ వారి సంతోషంలో పాలు పంచుకున్నారు. దివ్యాంగులను ఉత్సాహపరిచేందుకు క్యారమ్స్ క్రీడా పోటీల్లో కలెక్టర్ సైతం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 250 మంది శారీరక, మానసిక, మూగ చెవిటి, అంధ మొదలైన నాలుగు కేటగిరీల దివ్యాంగులు ఇట్టి ఆటల పోటీలలో పాల్గొన్నారు. క్రీడా పోటీలలో దివ్యాంగులు ట్రై సైకిల్, పరుగు, చెస్, క్యారమ్స్, షార్ట్ ఫుట్ ఆటలు ఆడారు. గెలుపొందిన క్రీడాకారులకు క్రీడల్లో పాల్గొన్న వారందరికీ డిసెంబర్ 3న జరిగే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు అంద ́జేయనున్నట్లు తెలిపారు. అనంతరం దివ్యాంగులకు కలెక్టర్ భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సునీల్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను
కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- కిచెన్, స్టోర్ రూమ్స్ తనిఖీ, రిజిస్టర్ల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్
- వంటగదితో పాటు పాఠశాల పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించిన కలెక్టర్
- ఇంటర్ ప్రథమ, ద్వితీయ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

కొండమల్లేపల్లి, నవంబర్ 23 జనంసాక్షి : రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో చదివే విద్యార్థులకు పరిశు భ్రంగా నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిన బాధ్యత సంబంధిత ప్రిన్సిపల్స్ పై ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండల కేంద్రంలోని రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలను శనివారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు భోజనం పాఠశాలల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. వంటగదిని, స్టోర్ రూమ్ తరగతి గదులను తనిఖీ చేశారు. వంటగదిలో వంట వారితో మాట్లాడుతూ ఎంత మంది వంట వాళ్ళు ఉన్నారని వివరాలు ఆరా తీశారు. కొత్త పాత బియ్యం కలిపి పెడుతున్నారా విడివిడిగా పెడుతున్నారా అని వంట నిర్వాహకులను ప్రశ్నించారు. అక్కడే కట్ చేసిన కూరగాయల చెత్త ఉండగా గమనించి దూరంగా ఎందుకు ఉంచలేదని ప్రశ్నించారు అలాగే వంట గదిలో పొగ చూరడంపై శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. చేతులు శుభ్రంగా కడుక్కున్న తర్వాతే వంట వండాలని కూరగాయలు కడిగిన తర్వాతే వండాలని బియ్యం సైతం బాగా శుభ్రం చేసి కడగాలని ఆదేశించారు వంటవారు టీచర్ల నిర్లక్ష్యం కారణంగా ఏ ఒక్క విద్యార్థి అనారోగ్యానికి గురికావడానికి వీలులేదని ఒకవేళ అలాంటిది జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రిన్సిపల్ గదిలో పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయుల రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్, ఇండెంట్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. రిజిస్టర్ల నిర్వహణ సరిగా లేకవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి తప్పులు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హెల్త్ సూపర్వైజర్ వస్తున్నారా విధులకు సరిగా నిర్వహిస్తున్నారా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ పరిశీలిస్తూ స్టాక్ ఎంత వస్తుంది అని అడిగారు గుడ్లు, చికెన్ పరిశీలిస్తూ గత 15 రోజులుగా పాఠశాలకు గుడ్లు సరఫరా లేకపోవడంపై ఇండెంట్ ఎందుకు పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్కడినుండి గుడ్ల సరఫరా కాంట్రాక్టర్ తో చరవాణిలో మాట్లాడి గుడ్లు ఎందుకు తీసుకు రాలేదని ప్రశ్నించారు. ఇన్చార్జ్ ప్రిన్సిపల్ సరిత, కేర్ టేకర్ కవితలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం నిలువ ఉంచిన గదిని తనిఖీ చేసి బియ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఎంత బియ్యం వచ్చాయి రిసీవ్ చేసుకున్నప్పుడు ఉన్న వివరాలన్నిటిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విద్యార్థులతో ఆర్గానిక్ ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీ గురించి అడిగారు. వాటికి సంబంధించి బ్లాక్ బోర్డ్ పై వివరించారు పీరియాడిక్ టేబుల్ చదివారా కెమిస్ట్రీలో ఉన్న స్కోప్ భవిష్యత్తులో బాగా ఉంటుందని కెమిస్ట్రీకి రకరకాల ఉపకార వేతనాలు లభిస్తాయని కెమిస్ట్రీ ముఖ్యమని అన్నారు. అనంతరం ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపిసి తరగతి గదికి వెళ్లి కలెక్టర్, టీచర్, మంచి ఇంజనీర్, డాక్టర్ కావాలంటే ఏం చేయాలి ఎలా చదవాలి అని విద్యార్థులను ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఆశావాద దృక్పథం ఉంటే దేన్నైనా సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. వారి వెంట డిపిఆర్ఓ శ్రీనివాస్,తహసీల్దార్ ముహ్మద్ అన్వర్ హుస్సేన్, రెసిడెన్షియల్ కళాశాల సిబ్బంది, అధికారులు తదితరులు ఉన్నారు.

అర్హులైన గిరిజనులకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు పంపిణీ చేయాలి..

- డిసెంబర్ నెల నాటికి మరమ్మత్తులు పూర్తి చేయాలి..
- అధికారులను ఆదేశించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

భద్రాచలం, నవంబర్ 23 (జనంసాక్షి): ఎవరి సిఫార్స్ లేకుండా అర్హులైన గిరిజన లబ్ధిదారులకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు అందించాలని, లబ్ధిదారులను అధికారులు గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ, రెవెన్యూ గృహ నిర్మాణ, శాఖమత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో నిర్మాణం పూర్తయి ఖాళీగా ఉన్న ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన పరిశీలించారు. 250 ఇండ్లు పూర్తయినా చిన్న చిన్న రిపేర్ల కారణంగా ఖాళీగా ఉంచడంతో అవి పాడైపోవడానికి ఆస్కారం ఉంటుందని రూ. 12.62 కోట్లతో నిర్మాణం చేపట్టిన ఇండ్లు తప్పనిసరిగా పేదవారైనా గిరిజన లబ్ధిదారులను గుర్తించి అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్, పిఓ ద్వారా అనుమతులు తీసుకొని కరెంటు సమస్యలు గానీ మైనర్ రిపేర్లు ఏమన్నా ఉంటే పనులు ప్రారంభించాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన వెంటనే సంబంధిత కాంట్రాక్టర్లకు గతంలో చూపిన రేట్ల ప్రకారమే పైకము అందించడం జరుగుతుందని, ఆ దిశగా సంబంధిత ఈ ఈ లు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి డిసెంబర్ నాటికి లబ్ధిదారులందరికీ అందచేయాలని ఆదేశించారు.

భారత ఆర్థిక, రాజకీయాలపై అదానీ వ్యవహారం ప్రభావం



న్యూఢిల్లీ, నవంబర్ 23 (జనంసాక్షి) : అమెరికాలో ఇంధనం, మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టుల్లో రూ. 84,492 కోట్ల (10 బిలియన్ డాలర్లు) పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నట్లు అమెరికా కొత్త అధ్యక్షుడిగా డోనల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ ప్రకటించారు. ఇప్పుడు అదానీపై అమెరికాలో కేసు నమోదు కావడం అటు రాజకీయ రంగంతోపాటు ఇటు వ్యాపార రంగంలోనూ తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. భారత్‌లో సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడానికి అదానీ గ్రూప్.. వివిధ రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులకు 265 మిలియన్ డాలర్లు (రూ. 2,238 కోట్లు) లంచంగా ఇవ్వజూపినట్టు న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టులో అభియోగాలు నమోదయ్యాయి. ఇదే విషయమై ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారానికి సంబంధించి గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు, అదానీ గ్రీన్ ఎనర్జీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సాగర్ అదానీతో పాటు మరో ఆరుగురిపై కేసులు నమోదవ్వడమే గాకుండా యూఎస్ కోర్టు అరెస్టు వారెంట్ కూడా జారీ చేసింది. ఈ వ్యవహారంపై తాజాగా అమెరికా స్పందించింది. ఈ సంక్షోభాన్ని ఇరు దేశాలు అధిగమించగలవని తాము విశ్వసిస్తున్నట్లు అధ్యక్ష భవనం శ్వేతసౌధం ఓ ప్రకటనలో తెలిపింది. భారత్-అమెరికా సంబంధాలు దృఢంగా ఉన్నాయని, ఈ సంక్షోభాన్ని ఇరు దేశాలు కలిసి అధిగమిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అసలేం జరిగిందంటే...ప్రపంచ దేశాలు పునరుత్పాదక శక్తి రంగంవైపు అడుగులు వేస్తున్న క్రమంలో సౌర విద్యుత్తు రంగంలో పెద్దయెత్తున పెట్టుబడులు పెట్టాలని అదానీ గ్రూప్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా భారత్‌లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో ఎలాంటి పోటీ లేకుండా కాంట్రాక్ట్ టెండర్లను దక్కించుకొనేందుకు ఏపీ, ఒడిశా, తమిళనాడు, జమ్ముకశ్మీర్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులకు అదానీ గ్రూప్ ప్రతినిధులు రూ. 2,238 కోట్ల మేర లంచాలు ఆఫర్ చేసినట్టు అమెరికా ఎఫ్‌బీఐ తన ఆరోపణల్లో వెల్లడించింది. తద్వారా వచ్చే 20 ఏండ్లలో కనిష్ఠంగా 2 బిలియన్ డాలర్లు లబ్ది పొందేందుకు అదానీ గ్రూప్ ప్రణాళిక సిద్ధం చేసినట్టు ఆరోపించింది. ఈ లంచం సొమ్మును సేకరించడానికి బ్యాంకులు, పెట్టుబడిదారులకు తప్పుడు సమాచారం ఇచ్చి మోసపుచ్చే ప్రయత్నాలు చేసినట్టు తెలిపింది. అమెరికా ఫెడరల్ కోర్టులో అదానీకి సంబంధించి ముఖ్యంగా రెండు అభియోగాలు నమోదైనట్టు అంతర్జాతీయ పత్రిక రాయిటర్స్ వెల్లడించింది. అందులో ఒకటి.. తప్పుడు సమాచారం చూపించి 2 బిలియన్ డాలర్ల మేర రుణాలకు అర్జీ పెట్టడం కాగా రెండోది.. అంతర్జాతీయ ఫైనాన్షియల్ సంస్థలు ఇచ్చిన భరోసాను చూపించి అమెరికాతో పాటు ఇతర దేశాల్లోని మదుపర్లకు 1 బిలియన్ డాలర్ల విలువైన బాండ్లను ఆఫర్ చేయడం.ఈ రెండు అభియోగాలపై న్యూయార్క్‌లోని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ కోర్టు అదానీ సహా ఏడుగురికి నోటీసులు జారీ చేసింది. మరోవైపు, ఫెడరల్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించిన కారణంగా గౌతమ్ అదానీ, సాగర్ అదానీతో పాటు ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న అజురా పవర్ అనే కంపెనీకి కూడా ఇదే కేసులో తాము నోటీసులు పంపించినట్టు యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) ఒక ప్రకటనలో వెల్లడించింది. కాగా, ఈ కేసులో నిందితులు ఎఫ్‌బీఐ, ఎస్ఈసీ దర్యాప్తును అడ్డుకోవడానికి కుట్ర పన్నినట్టు కోర్టు ఈ సందర్భంగా పేర్కొనడం గమనార్హం. అదానీపై అమెరికాలో కేసు నమోదుకావటం ఇప్పటికే భారత ఆర్థిక వ్యవస్థపై, అదానీ గ్రూపుపై ప్రభావం చూపుతున్నాయి. తాజా ఆరోపణలకు కేంద్రంగా ఉన్న అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ కూడా 60 కోట్ల డాలర్ల (సుమారు రూ. 5 వేల కోట్లు) బాండ్ల జారీ విషయంలో ముందుకు వెళ్లలేమని ప్రకటించింది. అదానీతో భారత దేశ ఆర్థిక వ్యవస్థ లోతుగా ముడిపడి ఉంది. ఆయన దేశంలో 13 ఓడరేవులు (30 శాతం మార్కెట్ వాటా), ఏడు విమానాశ్రయాల(ప్రయాణికుల రద్దీలో 23 శాతం)తో పాటు సిమెంట్ వ్యాపారం (20 శాతం మార్కెట్ వాటా) నిర్వహిస్తున్నారు. దేశంలో రెండో అతిపెద్ద సిమెంట్ వ్యాపారం అదానీదే. ఆరు బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్‌లు కూడా ఆయన సొంతం. దేశంలోని విద్యుత్ రంగంలో ఆయనే అతిపెద్ద ప్రైవేట్ ప్లేయర్. ఆయన వద్ద 45,000 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. దురుద్దేశపూర్వకంగా, తప్పుడు సమాచారంతో ఈ నివేదికను రూపొందించారని అదానీ గ్రూపు తోసిపుచ్చింది. ఆ తర్వాత దాదాపు రెండేళ్లుగా తన ఇమేజ్‌ను పునర్నిర్మించుకునేందుకు అదానీ ప్రయత్నిస్తున్న తరుణంలో తాజాగా లంచానికి సంబంధించిన ఆరోపణలు మరోసారి ఆయనను చుట్టుముట్టాయి. తాజా ఆరోపణలు మార్కెట్ సెల్-ఆఫ్‌ను, దర్యాప్తును ప్రేరేపించాయి.

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ జోరు

- అక్టోబర్‌లో 20 శాతం పెరిగిన రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్, నవంబర్ 23 (జనంసాక్షి) : హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుంది. గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. అక్టోబర్‌లో హైదరాబాద్ లో స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు 20 శాతం పెరిగాయని, రియల్ ఎస్టేట్ మార్కెట్ కార్యకలాపాలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను కనిపించిందని ఈ సంస్థ సర్వే రిపోర్టు తెలిపింది. అక్టోబర్ నెలలో మొత్తం 5,985 రెసిడెన్షియల్ యూనిట్లు విక్రయించారు. రూ. 3,617 కోట్ల గృహాల అమ్మకాలు జరిగాయని సర్వే తెలిపింది. హైదరాబాద్ నగరంలో నివాస ప్రాపర్టీ లావాదేవీలలో ఏడాదికి 14 శాతం పెరుగుదల నమోదు అవుతున్నట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టు, సెప్టెంబరులో రియల్ ఎస్టేట్ అమ్మకాలు క్షీణించాయని, అయితే అక్టోబర్ బలమైన రికవరీ సాధించినట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టులో 27 శాతం, సెప్టెంబరులో 24 శాతం రియల్ ఎస్టేట్ విక్రయాలు క్షీణించాయి. అక్టోబర్‌లో 20 శాతం స్థిరాస్తి మార్కెట్ పుంజుకున్నట్లు సర్వేలో స్పష్టమైంది. అక్టోబర్ నెలలో రంగారెడ్డి 43 శాతం, మేడ్చల్-మల్కాజిగిరి 41 శాతం, హైదరాబాద్ 16 శాతం ఆస్తి రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఇండ్ల విక్రయాలు బలంగా ఉన్నాయి. 59 శాతం గృహాలు రూ. 50 లక్షల కంటే తక్కువ ధరకు విక్రయించారు. అలాగే ప్రీమియం ఇళ్ల కొనుగోలుపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతున్నట్లు నివేదిక పేర్కొంది. అలాగే రూ. 1 కోటి కంటే ఎక్కువ ధర ఉన్న ఆస్తుల విక్రయాలు గత ఏడాదితో పోలిస్తే 36 శాతం పెరిగాయి. దీంతో పాటు పెద్ద ఇళ్లకు అంటే 2 వేల చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణం ఇండ్లకు డిమాండ్ పెరిగిందని ఈ సంస్థ తెలిపింది. వీటి రిజిస్ట్రేషన్లలో 12 శాతం పెరిగిందని పేర్కొంది. ఇది గత సంవత్సరంలో 11 శాతంగా ఉందని వెల్లడించింది. హైదరాబాద్‌లో రెసిడెన్సియల్ ప్రాపర్టీల సగటు ధర కూడా అక్టోబర్‌లో 7 శాతం పెరిగింది. సంగారెడ్డిలో 13 శాతం పెరుగుదలలో నమోదైంది. ఆగస్టు నెలలో హైదరాబాద్ లో 6439 ఇళ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీటి విలువ రూ.4043 కోట్లు. గతేడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్లు 17 శాతం పెరిగాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు 8 నెలల్లో 54,483 ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ నివేదిక పేర్కొంది. తాజా లెక్కలతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు తగ్గలేదని అర్థమవుతోంది గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ నగర స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని ప్రముఖ స్థిరాస్తి కన్సల్టెన్సీ అన్ రాక్ ప్రకటించింది. 2023 - 2024 ప్రథమార్థంతో పోల్చితే 2024 - 25 మొదటి ఆరు నెలల్లో ఇళ్ల ధరలు 37 శాతం పెరిగాయని అన్ రాక్ విశ్లేషించింది.

విపణి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా రాప్ ఎకో మోటార్స్ ఎలక్ట్రిక్ ఆటో 'ఈ-రాజా' ఆవిష్కరణ

హైదరాబాద్, నవంబర్ 23, 2024: రాప్ ఎకో మోటార్స్ తన తొలి ఎల్5 సెగ్మెంట్ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ 'ఈ రాజా'ను ఖైరతాబాద్ లో గల అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఏఎస్సీఐ)లో నీటి పారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెంటర్ ఫర్ ఎనర్జీ స్టడీస్ (అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా) డైరెక్టర్ ప్రొఫెసర్ రాజ్‌కిరణ్ బిలోలికర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ వాహనాల (ఈవీ) తయారీ, విడి భాగాల రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు మద్దతుగా నిలుస్తుందన్నారు. ఈ చర్యలు ఒకవైపు ఉద్యోగ అవకాశాలను పెంచుతాయని, మరోవైపు ట్రాన్స్‌పోర్ట్ రంగంలో విద్యుత్ వాహనాలు, క్లీన్ మొబిలిటీ మార్పుల దిశగా ముందుకు నడిపిస్తాయని తెలిపారు. ఇది ప్రయాణీకులు, సరకు రవాణా కోసం విభిన్న విద్యుత్ వాహన మోడల్స్ అందుబాటులోకి వచ్చేలా చేస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా రాప్ ఎకో మోటార్స్ సీఈవో ఆర్ బాలకృష్ణన్ మాట్లాడుతూ అత్యాధునిక ఎలక్ట్రిక్ ఆటో ఈ-రాజా విస్తృత పరిశోధన, అభివృద్ధి తర్వాత రూపొందించామని తెలిపారు. 100 శాతం భారతీయ డిజైన్, భాగాలతో తయారయ్యిందన్నారు. ఇది అధిక నాణ్యతతో కూడినదన్నారు. సరసమైన ధరలో లభ్యమవుతుందన్నారు. దేశవ్యాప్తంగా మెరుగైన నెట్‌వర్క్‌తో అందుబాటులో ఉందన్నారు. ఇది 3o1 సీటర్ ఆటో అన్నారు. గరిష్టంగా 50 కిలోమీటర్ల వేగం నడుస్తుందన్నారు. వాహనంలో 8 కేడబ్ల్యు/150 ఏహెచ్ సామర్థ్యంతో ఉన్న బ్యాటరీని మూడు గంటల్లో పూర్తిగా చార్జ్ చేయవచ్చన్నారు. ఒక్కసారి చార్జ్ చేస్తే ఈ ఆటో 120 నుంచి 140 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని తెలిపారు. ఈ వాహనం రెండు వెర్షన్లలో, ఐదు రంగులలో లభిస్తుందన్నారు. కార్గో వెర్షన్‌ను వివిధ రకాల పిక్-అప్ వ్యాన్‌లకు అనుకూలంగా మార్చుకోవచ్చన్నారు. ఉదాహరణకు ఐస్‌క్రీమ్, కుల్ఫీ, కూరగాయలు, మాంస ఉత్పత్తులు (లైవ్ కట్, క్లీన్), బేకరీ ఉత్పత్తుల వంటి వ్యాపార అవసరాల కోసం ఉపయోగించవచ్చని తెలిపారు.

జాతీయం అంతర్జాతీయం

ఇవిఎంల ట్యాంపరింగ్ వల్లే నా భర్త ఓడారు

- నటి స్వర భాస్కర్ సంచలన ఆరోపణ

ముంబై, నవంబర్23 (జనంసాక్షి) : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తన భర్త ఫహాద్ అహ్మద్ ఓటమి చెందడంపై నటి స్వరా భాస్కర్ స్పందించారు. ఫహాద్ ఓటమికి ఈవీఎంలు కారణమై ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఫహాద్ అహ్మద్ ఎన్సీపీ (ఎస్సీపీ) తరపున అనుశక్తి నగర్ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచారు. అయితే, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ నేత సనా మలిక్ చేతిలో 3378 ఓట్ల తేడాతో ఓటమి చెందారు. ఫహాద్‌కు 45,963 ఓట్లు పోలవగా సనాకు 49,341ఓట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఫహాద్ రీకౌంటింగ్ కోసం డిమాండ్ చేశారు. బీజేపీ ఫలితాలను తారుమారు చేసిందని ఆరోపించారు. మరోవైపు, స్వరా కూడా తన భర్త ఓటమికి ఈవీఎంలో లోపాలు కారణమని మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె ఓ పోస్టు పెట్టారు. 'అనుశక్తి నగర్ నియోజకవర్గంలో ఫహాద్ తొలి నుంచీ ఆధిపత్యంలో కొనసాగారు. కానీ 17, 18, 19 రౌండ్ల తరువాత 99 శాతం చార్జింగ్ ఉన్న ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. అప్పటి నుంచీ అజిత్ పవార్ ఎన్సీపీ నేత ముందంజలోకి వచ్చారు. అసలు రోజంతా ఓటింగ్ కోసం వినియోగించిన ఈవీఎంలలో చార్జింగ్ 99 శాతం ఎలా ఉంటుంది? 99 శాతం చార్జింగ్ ఉన్న ఈవీఎంలో ఓట్లు బీజేపీ, దాని మిత్రపక్షాలు ఖాతాలోకి ఎలా చేరాయి?' అని ఆమె ప్రశ్నించారు. అంతా పద్ధతి ప్రకారం జరిగితే ప్రజాతీర్పు శిరసావహించేందుకు తాము సిద్ధమేనని అన్నారు.

ఓబిసి ఓట్ల సమీకరణలో బీజేపీ విజయం

- మహిళలను ఆకట్టుకోవడంలోనూ పైచేయి
- మహాయతి విజయంలో వీరే కీలకం

ముంబై, నవంబర్ 23 (జనంసాక్షి) : పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే సర్కారుకు షాకిచ్చిన మహారాష్ట్ర ఆరు నెలలు తిరగక ముందే మళ్లీ అక్కున చేర్చుకుంది. అక్కడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి బలంగా పుంజుకొంది. విజయమే పరమావధిగా 'మహాయతి' ప్రదర్శించిన శక్తి'యుక్తు'లు కూటమికి విజయాన్ని కట్టబెట్టాయి. మహాయతిలో ఓట్ల బదలాయింపు సజావుగా సాగినట్లు ఫలితాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు మహావికాస్ అఘాడీలో సీట్ల సర్దుబాటు వేళ తలెత్తిన విభేదాలు ఎన్నికలపై ప్రతికూల ప్రభావం చూపాయి. కాంగ్రెస్ నిర్ణయాలకు దిల్లీ అనుమతులుండాలంటూ సంజయ్ రౌత్ విమర్శించడం, దీనికి హస్తం నేత నానా పటోలే స్పందన వంటివి ఇరు పార్టీల ఓటర్లను ఏకం కాకుండా చేశాయి. అఘాడీ కూటమిని నష్టపర్చాయి. ముఖ్యంగా మహిళ, ఓబీసీ, రైతుల అండతో బిజెపి కూటమి అధికారాన్ని నిలుపుకొంది. లోక్‌సభ ఎన్నికల్లో వ్యతిరేకతను అధిగమించి మరోసారి అధికారం చేపట్టబోతోంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని మహాయుతి సర్కారు పట్టు నిలుపుకొంది. 2019 నుంచి ముగ్గురు ముఖ్యమంత్రులు, నలుగురు డిప్యూటీ సీఎంలను చూసిన ఈ రాష్ట్ర ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. ఓబీసీ ఓట్ల సమీకరణ, ఆకర్షణీయమైన పథకాలు, మహిళల ఓట్లు విజయంలో కీలక భూమిక పోషించాయి. భాజపా, శివసేన శిందే, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ.. ఇలా మూడు పార్టీలు మెరుగైన ప్రదర్శన చేయడం కూటమి విజయానికి దోహదం చేశాయి. ఈసారి ప్రధాన పార్టీలైన భాజపా- కాంగ్రెస్ 76 సీట్లలో ముఖాముఖి తలపడ్డాయి. గత కొన్నేళ్లుగా పలుచోట్ల జరిగిన ఇలాంటి పోరులో హస్తం పార్టీ పక్షాన సానుకూల ఫలితాలు వచ్చిన సందర్భాలు అతి తక్కువ. ఈసారి ఫలితాలను జాగ్రత్తగా గమనిస్తే.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 44 సీట్లను గెలుచుకోగా.. ఈసారి ఆ సంఖ్య గణనీయంగా పడిపోయింది. ఆ మేరకు భాజపాకు సీట్ల సంఖ్యలో పెరుగుదల కనిపించింది. మహారాష్ట్ర రాజకీయాల్లో 11 జిల్లాలున్న విదర్భలో విజయాన్ని అధికారానికి ద్వారంగా భావిస్తారు. ఇక్కడ 62 స్థానాలున్నాయి. కొన్నేళ్లుగా ఇక్కడ భాజపా ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. కానీ, 2019లో కొంత మెజార్టీ తగ్గింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడ భాజపా తీవ్రంగా దెబ్బతింది. ఫలితంగా మహావికాస్ అఘాఢీ 10 మంది ఎంపీలను దక్కించుకొంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమదే హవా అనుకుంది. కానీ ప్రచారం మొదలయ్యాక, ఎన్నికల దగ్గర పడ్డాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ముఖాముఖి తలపడ్డ స్థానాల్లో దాదాపు 40 సీట్లలో మహాయుతి విజయం సాధించింది. ఈ ప్రాంతం వ్యవసాయాధారితమైంది. పత్తి, సోయాబీన్ ప్రధాన పంటలు. కాంగ్రెస్ ఇక్కడి వారిని ఆకట్టుకొనేందుకు చేసిన ప్రచారం అంతగా ఫలితం చూపలేదు. సోయా రైతులకు రూ.7,000 మద్దతు ధర ఇస్తామని చెప్పినా ఫలితం రాలేదు. విదర్భ ప్రాంతంలోని నాగ్‌పుర్‌లో ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉంది. ఆ సంస్థ ప్రభావం అక్కడా, ఆ చుట్టుపక్కల ప్రాంతాలపై బలంగా పనిచేసింది. గత ఎన్నికల్లో కమలం విషయంలో ఆర్ఎస్ఎస్ కాస్త కినుక వహించిందన్న ప్రచారం జరిగింది. ఈసారి మాత్రం వారి మద్దతు మహాయుతికి బాగా లభించినట్లు చెబుతున్నారు.ఈ ఎన్నికలను అత్యధికంగా ఓబీసీ సమీకరణ ప్రభావితం చేసిన అంశంగా చూడాలి. కీలకమైన మరాఠా ఓటర్లు మహావికాస్ అఘాడీలోని కాంగ్రెస్ వైపు కొంత మొగ్గు చూపుతున్నట్లు గ్రహించిన కమల బృందం తన వ్యూహానికి పదును పెట్టింది. మరాఠా వంటి బలమైన వర్గం కాకుండా ఉన్న ఇతరత్రా వర్గాలన్నింటినీ భాజపా ఏకీకృతం చేసింది. ముఖ్యంగా ఓబీసీ ఓట్ల పైనే ప్రధానంగా దృష్టి పెట్టింది. భాజపా ఈ రాష్ట్రంలో 90ల నుంచే వీరిని తమ వైపు ఆకర్షించడానికి యత్నాలు మొదలుపెట్టింది. ముఖ్యంగా మాలి, ధంగర్, వంజరి వర్గాలు కమలనాథులకు అండగా ఉన్నాయి. మరాఠాలకు ఓబీసీ రిజర్వేషన్లు ప్రకటిస్తే తమ వాటా తగ్గుతుందని చాలా జాతుల్లో భయాలున్నాయి. వాటిని కమలం పార్టీ ఓట్లుగా మలుచుకుంది. మరోవైపు మహావికాస్ అఘాడీ మాత్రం పూర్తిగా మరాఠా రిజర్వేషన్ల అంశంపైనే ఆధారపడింది. అధికారంలోకి వస్తే వారికి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. చిత్రం ఏంటంటే, మరాఠా వర్గానికి ఏక్‌నాథ్ శిందే అక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. 'మహాయుతి' ముఖ్య నేతగా పేరొందారు. దాంతో మహావికాస్ అఘాడీ ఆశించిన స్థాయిలో పెద్ద ఎత్తున మరాఠా ఓట్లు వాళ్లకి పడలేదు. రాష్ట్రంలోని మహిళా ఓట్లను 'లడ్కీ బెహన్ పథకం' కూడగట్టింది. రూ.1,500 నేరుగా వారి ఖాతాల్లో వేయడంతో లబ్దిదారులు 'మహాయుతి' వైపు నిలిచారు. ఈసారి ఆ మొత్తాన్ని రూ.2,100 చేస్తామని కూటమి హామీ ఇచ్చింది. కాంగ్రెస్ పోటీగా రూ.3,000 ఇస్తామని పేర్కొంది. అయినా ఓటర్లు భాజపా కూటమికే పట్టం కట్టారు.

బీరుట్‌పై ఇజ్రాయిల్ అటాక్..

11 మంది మృతి, 20 మందికి గాయాలు

బీరుట్, నవంబర్ 23 (జనంసాక్షి) : లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయిల్ చేసిన దాడిలో ఓ బిల్డింగ్ నేలమట్టం అయ్యింది. దీంతో 11 మంది మృతిచెందగా, 20 మంది గాయపడ్డారు. ఇజ్రాయిల్ జరిపిన దాడిలో 8 అంతస్తుల బిల్డింగ్ పూర్తిగా ధ్వంసమైంది. అధిక జనాభా సాంద్రత కలిగిన బస్తా జిల్లాపై 5 మిస్సైళ్లతో అటాక్ జరిగింది. ఇజ్రాయిల్ దాడితో నగరంలో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ ఘటన పట్ల ఇజ్రాయిల్ మిలిటరీ ఎటువంటి ప్రకటన చేయలేదు. బస్తాకు ఎమర్జెన్సీ దళాలు చేరుకున్నాయి. భారీ స్థాయిలో పొగ కమ్ముకున్నది. శిథిలాలను తొలగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ వారంలో నాలుగోసారి బీరుట్‌పై ఇజ్రాయిల్ అటాక్ చేసింది. సోమవారం జరిగిన దాడిలో హిజ్‌బొల్లా ప్రతినిధి మొహమ్మద్ అఫిఫ్ మృతిచెందాడు.

మహారాష్ట్రలో మహాయతి జోరు

- తదుపరి సిఎం ఫడ్నవీస్ అంటూ ప్రచారం
- నేడు ముంబైకి కేంద్ర పరిశీలకులు

ముంబయి, నవంబర్23 (జనంసాక్షి) : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో హాయుతి జోరు చూపిస్తోంది. 288 అసెంబ్లీ స్థానాల్లో 200కు పైగా సీట్లలో భాజపా కూటమి ఆధిక్యంలో ఉంది. ఈ తరుణంలో మహారాష్ట్ర తదుపరి సీఎంపై చర్చ మొదలైంది. భాజపా నేత దేవేంద్ర ఫడణవీస్‌కే ముఖ్యమంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఫడణవీస్ మహారాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరిస్తారని భాజపా నేత ప్రవీణ్ ధరేకర్ వెల్లడించారు. అలాగే ఆయనతో మహారాష్ట్ర భాజపా అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్కులే భేటీ కానున్నారు. మరోవైపు కమలం పార్టీ అగ్రనాయకత్వం ఆదివారం ముంబయికి కేంద్ర పరిశీలకులను పంపనుందని తెలుస్తోంది. వారు కూటమి పార్టీలతో చర్చలు జరపనున్నారు. ఈనెల 26తో మహారాష్ట్ర అసెంబ్లీ గడువు ముగుస్తున్న నేపథ్యంలో గెలిచిన కూటమి 72 గంటల్లోగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాల్సి ఉంది. ఇదిలాఉంటే.. నాగ్‌పుర్ సౌత్‌వెస్ట్ నియోజకవర్గం నుంచి వెలువడుతోన్న ఫలితాల్లో ఈ మాజీ ముఖ్యమంత్రి ఆధిక్యంలో కొనసాగుతున్నారు.మహాయుతిలోని భాజపా 149, శివసేన 81, ఎన్సీపీ 59 స్థానాల్లో పోటీ చేశాయి. విపక్ష ఎంవీఏలోని కాంగ్రెస్ 101, శివసేన 95, ఎన్సీపీ 86 సీట్లలో బరిలో దిగగా.. బీఎస్పీ 237 చోట్ల, ఎంఐఎం 17 స్థానాల్లో పోటీ చేశాయి. మహాయుతి తొలి విజయాన్ని దక్కించుకుంది. వడాలలో 59,764 ఓట్ల మెజార్టీతో భాజపా అభ్యర్థి కాళిదాస్ నీలకంఠ్ గెలుపొందారు.

వైసిపిని వీడిన మరో నేత

- పార్టీకి జయమంగళ రాజీనామా

అమరావతి, నవంబర్23 (జనంసాక్షి) : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత.. వైసీపీ నేతలు ఎవరిదారి వారు చూసుకుంటున్నారు. ఏపీలో పార్టీకి భవిష్యత్ లేదనే నిర్ణయానికి వస్తున్న పార్టీ నేతలు పక్క చూపులు చూస్తున్నారు. ఇప్పటికే చాలా మంది ముఖ్య నేతలు వైసీపీని వీడగా.. మరికొందరు అదే ఆలోచనలో ఉన్నారు. ఇక కొందరు నేతలైతే అసలు పార్టీలో ఉన్నారో, లేదో కూడా తెలియడం లేదు. పార్టీతో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే కీలక నేతలు వైసీపీకి రాజీనామాలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరికొంతమంది కూడా రాజీనామాల బాట పట్టనున్నట్లు సమాచారం. తాజాగా జయ మంగళ వెంకటరమణ శనివారం రాజీనామా చేశారు. గత కొంత కాలంగా వైసీపీపై, పార్టీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి వైఖరీని బాహాటంగానే నేతలు విమర్శిస్తున్నారు. ఎమ్మెల్సీ పదవికి జయ మంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. మండలి ఛైర్మన్‌కు జయమంగళ వెంకటరమణ రాజీనామా లేఖ పంపించారు. అయితే భవిష్యత్తు ప్రణాళికపై తన అనుచరులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. కూటమి పార్టీల్లోకి వెళ్తారని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఆయన నుంచి స్పష్టత రావాల్సి ఉంది. ఇలా ఎందరో నేతలు ఎన్నికల తర్వాత వైసీపీకి దూరంగా ఉంటున్నారు. ఈ పరిస్థితి బట్టి చూస్తే వైసీపీ దుకాణం త్వరలోనే బంద్ అవడం ఖాయం అని పొలిటికల్ సర్కిల్‌లో టాక్ నడుస్తోంది.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
24.11.2024

సంక్షిప్తంగా..

నాడు తండ్రి.. నేడు తల్లి.. మరణంతో అనాథగా చిన్నారి

కోనరావుపేట (జనంసాక్షి): తల్లిదండ్రులు ఇద్దరూ మృతి చెందడంతో ఓ చిన్నారి అనాథగా మారింది. వివరాల్లోకి వెళితే..కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ భాస్కర్, భారతి దంపతులకు నవ్యశ్రీ అనే కూతురు ఉంది. సంతోషంగా వారి జీవితాన్ని విధి వక్రచూపు చూసింది భాస్కర్ గత నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా భారతి తన కూతురితో కలిసి జీవిస్తోంది. ఈక్రమంలో భారతి కూడా అనారోగ్యానికి గురికావడంతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందింది.దీంతో వారి కూతురు నవ్యశ్రీ అనాథగా మారింది. కోనరావుపేట మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న నవ్యశ్రీ, గుండెలు పగిలేలా రోదిస్తున్న తీరు చూసి గ్రామస్తులు కంట తడి పెట్టారు. నవ్యశ్రీని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కవితను కలిసిన ఎడపల్లి బీఆర్ఎస్ నాయకులు

ఎడపల్లి(జనంసాక్షి) : ఎడపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. చాలా రోజుల తర్వాత ఎమ్మెల్సీ కవిత అధికార కాంగ్రెస్, బిజెపిలకు కౌంటర్ ఇచ్చిన విషయం తెలిసింది. ఈ మేరకు మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్, మాజీ ఎంపీటీసీలు బాబా, పద్మ ముత్తన్న, మనిషా రెడ్డి, వనజ నాగరాజుతో పాటు ఎడపల్లి మాజీ ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ఎమ్మెల్సీని కలిసిన వారిలో ఉన్నారు.

రాజన్నను దర్శించుకున్న హంపి పీఠాధిపతి

వేములవాడ(జనంసాక్షి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామిని హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి దర్శించుకున్నారు.స్వామి వారిని ఆలయ అర్చకులు వేద ఉచ్చారణలతో స్వస్తి స్వాగతించారు. కళ్యాణమండపంలో స్వామి వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం పాదపూజ నిర్వహించగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి పాదపూజ చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి చే భూమి పూజ చేసినచోట హంపి పీఠాధిపతి విద్యారణ్యా భారతి స్వామి వారు పూజ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ కుటుంబ సమేతంగా స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు..

అయ్యప్పమాలధారులకు నిత్యాన్నదానం

ప్రారంభించిన ప్రభుత్వ విప్ 'ఆది'

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): వేములవాడలోని మొదటి బైపాస్ రోడ్ లో అయ్యప్ప స్వామి అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి జనవరి 5 వరకు నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం (బిక్ష) చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఏర్పాటు చేశారు.శనివారం ప్రభుత్వ విప్,ఆది శ్రీనివాస్ అయ్యప్ప స్వామి పూజలో పాల్గొని, స్వయంగా స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం భిక్షను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని, సేవా కార్యక్రమాల్లో ముందున్న చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ట్రస్ట్ సభ్యులు నూగురి మహేష్, కూరగాయల శ్రీశైలం, రాచర్ల శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్, రాపెల్లి శ్రీధర్, ట్రస్టు సభ్యులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి, కోపరేటివ్ సొసైటీ సభ్యులు తోటరాజు, కౌన్సిలర్లు, నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, కాంగ్రెస్ నాయకులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్

- తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలకు ఖర్చు చేస్తున్నారు
- హామీల అమలులో మొండి చేయి
- కేంద్రమంత్రి బండి సంజయ్
- రూ.23 కోట్లతో గంభీరావుపేటలో అభివృద్ధి పనులు ప్రారంభం

గంభీరావుపేట (జనంసాక్షి): కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, ఈరోజు సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండలంలో రూ.23 కోట్ల కేంద్ర నిధులతో అభివృద్ధి, పనులను శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా లింగన్నపేట, నుండి కోరుట్లపేట, వరకు నిర్మించిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. అట్లాగే గంభీరావుపేట నుండి మల్లారెడ్డిపేటకు, వెళ్లే దారిలో రూ.8.30 కోట్ల కేంద్ర నిధులతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని, సైతం కేంద్ర మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గంభీరావుపేట లోని ఎల్లమ్మ దేవాలయం వద్ద బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే గతంలో గంభీరావుపేట ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు లింగన్నపేట నుండి కోరుట్లపేట, వరకు రూ.15 కోట్ల వ్యయంతో రోడ్డును నిర్మించాం. అట్లాగే గంభీరావు పేట నుండి మల్లారెడ్డిపేట వరకు రూ.8.30 కోట్ల వ్యయంతో నూతనంగా బ్రిడ్జిని నిర్మించాం. వాటిని ప్రారంభిం చుకోవడం సంతోషంగా ఉంది.గతంలోనూ కేంద్ర ప్రభుత్వం సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో నిధులిచ్చింది. అయితే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సొమ్ముగా ప్రచారం చేసుకున్నాయి. రాజకీయ వైషమ్యాలతో గత ప్రభుత్వం కుట్రలు చేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ తోవలో నడుస్తోంది. రాజకీయ వైషమ్యాలు స్రుష్టించి అభివృద్ధి జరగకుండా చేస్తోంది. కేంద్రంతో వైరం పెట్టుకుంటోంది. పేరు ప్రఖ్యాతుల కోసం మొండి పట్టుకు పోయి షో పొలిటిక్స్ చేస్తోంది. ఇది మంచి పద్ధతి కాదు. మితిమీరి విమర్శలు చేసి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయొద్దని కోరుతున్నా.తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల ఎన్నికల కోసం ఖర్చు పెట్టడం ఏ మాత్రం మంచి పద్ధతి కాదు. గతంలో కేసీఆర్ తెలంగాణ డబ్బును పంజాబ్, కర్నాటక రాష్ట్రాల్లో ఖర్చు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం తెలంగాణ సొమ్మును మహారాష్ట్ర ఎన్నికల్లో ఖర్చు చేసింది. ఇక్కడ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మొండి చేయి చూపింది. మహారాష్ట్ర ప్రజలు వాస్తవాలు గమనించారు. కాంగ్రెస్ ను ఓడించి బీజేపీకి పట్టం కట్టారు. జార్ఖండ్‌లో టఫ్‌పైట్ నడుస్తోంది. ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీజేపీ మెజారిటీ సీట్లు సాధించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆమోదం తెలిపారు. ప్రతి ఒక్క పార్టీ రాజకీయ వైషమ్యాలను పక్కనపెట్టి తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నా.. మీడియా సమావేశ అనంతరం పలు కుల సంఘాల అభివృద్ధి కొరకు వినతి పత్రాలు అందజేశారు. జిల్లా అధికార ప్రతినిధి రాని రుద్రమ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడబోయిన గోపి, మండల అధ్యక్షుడు ఘంటా అశోక్, శ్రీకాంత్, గడ్డమీది ప్రసాద్ రెడ్డి, దేవసాని కృష్ణ. పత్తి స్వామి, రాజేందర్ రెడ్డి, రాజు, మురళి గౌడ్, డాక్టర్ సత్యనారాయణ, కుల సంఘాలు, ప్రజలు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని, (జనంసాక్షి) : రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంథని మండలం గాజులపల్లి కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ ఆకుల రాజబాపు, గుమ్నూరు కేంద్రాన్ని డైరెక్టర్ లెక్కల కిషన్ రెడ్డి, లక్కేపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లింపు చేయడం తమ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తగు చర్యలు చేపడుతున్నామని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తూ వెనువెంటనే ట్యాబ్ లో రైతువారి ధాన్యం, ట్రాన్స్పోర్ట్ వివరాలు నమోదు చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు బోనస్ చెల్లింపు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు రైతుల పక్షాన ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, ఉడుత మాధవి – పర్వతాల్ యాదవ్, మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ–సురేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి కొండ శంకర్, నాయకులు పర్శవేన మోహన్, వేల్పుల రాజు, తొగరి ఓదెలు, ఇసంపల్లి శ్రీనివాస్, దాది క్రాంతి, పొనగంటి రమేష్, ఎరుకల నరేష్ రైతులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే..

పట్టణ సీఐ వీరాప్రసాద్

వేములవాడ(జనంసాక్షి) పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 24 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా 24 మందికి జరిమానా ,జైలుశిక్ష విధించినట్లు సి.ఐ వీరాప్రసాద్ ప్రకటనలో తెలిపారు ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో ఇబ్బందులు వచ్చే ప్రమాదమందున్నారు ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘినీచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి

- టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్

బోధన్(జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు సన్నాలు పండించిన రైతులకు నేరుగా రైతుల ఖాతాలో బోనస్ జమ చేసిన సందర్భంగా శనివారం బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో సహకార సంఘం చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ గింజుపల్లి శరత్ ఆధ్వర్యంలో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. గంగాశంకర్ మాట్లాడుతూ, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గత పాలకుల వైఫల్యాలతో రైతులు అనేక కష్టాలను చవిచూసిన సందర్భాలు కోకోల్లలు అని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలనలో పంటలు మంచిగా పండడంతో పాటు రైతులు లాభాలను గడిస్తున్నారని స్పష్టం చేశారు. రైతుల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండదండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్దుర్కి సహకార సంఘం చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గింజుపల్లి శరత్, రాంపూర్ కాంగ్రెస్ నాయకులు గణపతి రెడ్డి, బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, నాగన్ పల్లి మాజీ సర్పంచ్ శాఖమూరి శ్రీనివాస్, లాలు, గంగాధర్, మారుతిరావు పటేల్, విశ్వనాథ్ తో పాటు రైతుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సాలూరలో సంబరాలు

సాలూర మండల కేంద్రంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన మాటకు కట్టుబడి వరి పంట రైతులకు క్వింటల్ కు 500రూపాయల బోనస్ ఇస్తున్న శుభ సందర్భంగా రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రియతమ నాయకులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీలశంకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంధర్న రవి, సాలూర గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లే జనార్దన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లే రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు, ఖాజాపూర్ అశోక్, కేజీ గంగారాం, సాలూర క్యాంపు శీనన్న, జాడి దేవదానం, కుమ్మన్ పల్లి శ్రీనివాస్, మూర్గే శంకర్ హుంసా,విట్టల్, చంద్రశేఖర్, మైదపు నాగరాజు, బుద్దె లక్ష్మణ్, జోజయ్య, ప్రకాష్ రావు, గౌస్, ఖాజాపూర్ అనిల్, గోనెవార్ లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

వయానాడ్‌లో ప్రియాంక ఘనవిజయం

ప్రియాంక బద్దలు కొట్టారు. శనివారం మధ్యాహ్నం వయనాడ్‌లో ప్రియాంక గాంధీ మెజారిటీ 3 లక్షల 77 వేల 517 ఓట్లు దాటింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీకి వయనాడ్‌లో 3,64,422 ఓట్ల మెజారిటీ దక్కింది. ఈ రికార్డును బద్దలు కొట్టి అన్న మెజారిటీ రికార్డును తిరగరాసిన చెల్లిగా ప్రియాంక గాంధీ నిలిచింది. అన్ని రౌండ్ల కౌంటింగ్ పూర్తయ్యే సమయానికి వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి 4 లక్షల మెజారిటీ దక్కొచ్చనే అంచనాలున్నాయి. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీకి ప్రజలు రికార్డు స్థాయిలో విజయాన్ని అందిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం రేవంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. వయనాడ్ ప్రజలు ఆమెకు రికార్డు స్థాయి విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఘన విజయంతో తొలిసారిగా ప్రియాంక గాంధీ పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు.

నరేందర్‌రెడ్డి రెచ్చగొట్టడం వల్లే

లగచర్లలో దాడి జరిగింది

మఫ్టీలో వచ్చి నరేందర్‌రెడ్డిని ఓ ఉగ్రవాదిలా అరెస్ట్ చేసి తీసుకుపోయారని ఆయన తరపు న్యాయవాది గండ్ర మోహన్‌రావు కోర్టుకు తెలిపారు. అరెస్ట్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలను కోర్టుకు అందించారు. అరెస్ట్ సమయంలో పోలీసులు సుప్రీంకోర్టు నిబంధనలు పాటించలేదని వాదించారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది

వ్యాపారాభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని(జనంసాక్షి): స్వశక్తి మహిళా సంఘాల చే ఏర్పాటు చేసే వ్యాపారాల అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలోని ఏ.ఎల్.ఆర్ కన్వెన్షన్ హాల్ లో మహిళా సంఘాల తో వీ–హబ్ సీఈఓ పి.సీత , ఇతర ప్రతినిధులు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలకు వివిధ రంగాల్లో ఉన్న ప్రావీణ్యం, మహిళా సంఘాలకు ఉన్న అవసరాలు మొదలగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. మహిళా సంఘాల అవసరాలు తెలుసుకున్న వీ–హబ్ బృందాలు మరో వారం రోజుల్లో మరో సారి పర్యటించి ఒక్కొక్క సంఘంతో నేరుగా ఇంట్రాక్ట్ అవుతూ వ్యాపార అభివృద్ధికి పాటించాల్సిన సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తారని అన్నారు. మంథనిలోని మహిళా సంఘాలు ఆదర్శంగా నిలుస్తూ వ్యాపారాలు లాభసాటిగా చేయాలనే ఉద్దేశంతో వారికి అవసరమైన సహాయ సహకారాలు, మార్కెటింగ్ సౌకర్యం మొదలగు అంశాలలో శిక్షణ అందించేందుకు వీ– హబ్ కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసే వ్యాపారాలకు మంచి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అన్నారు. వీ–హబ్ ప్రతినిధులు అందించే సహకారాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, మన జిల్లాలో మహిళా సాధికారత దిశగా మనమంతా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ, వీ–హబ్ పోషకులు జహీద్ అక్తర్ షేక్, ముఖ్య సంపాదకులు సజ్జ ఉహ, సభ్యులు ప్రసన్న శ్రీరామ్ ,సాయిరాం, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఆలస్యానికి ముఖ్యమంత్రే కారణం

మరో యుద్ధానికి మాదిగ జాతిని సిద్ధం చేస్తాం

మంథని సామ్యేల్ మాదిగ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే హక్కు అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని గత ఆగష్టు 1 న భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇప్పటి వరకు తెలంగాణ లో అమలు కాక పోవడానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డే కారణం అని మంథని సామ్యేల్ గుర్తు చేస్తున్నాం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయడంలో తెలంగాణను దేశంలో మొట్టమొదటి స్థానం లో నిలబెడతానని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే నిండు శాసనసభలో ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు అమలు చేయకుండా కమిటీ లు, కమిషన్ ల పేరుతో కాలయాపన చేస్తున్నాడని తెలిపాడు.మరోవైపు మాదిగలు ముప్పై ఏండ్లుగా ఎన్నో ఉద్యమాలు, త్యాగాలు చేసి వర్గీకరణ సాధించుకున్న తర్వాత కూడా రాష్ట్రంలో అమలు చేయకుండా 1162 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి మాదిగ జాతికి తీరని ద్రోహం చేసిన మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.ఎలాంటి మాటలు చెప్పకుండా ఆచరణలో చిత్తశుద్ధి ప్రదర్శించి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు లోకి తీసుకు వచ్చిన మొదటి రాష్ట్రంగా హర్యానా ను నిలబెట్టిన ముఖ్య మంత్రి నయాబ్ సింగ్ సైనీ నిబద్ధత కలిగిన నాయకుడని ఆయనకు మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు, తెలుపారు.ఇకనైనా ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, వర్గీకరణ అమలు అయ్యేంతవరకు ఉద్యోగ నియామకాలు నిలిపి వేయాలని, గుర్తు చేస్తున్నాం.కాలయాపన చేస్తూ రేవంత్ రెడ్డి మోసాల చరిత్ర తిరగ రాయాలనుకుంటే.మాదిగలది త్యాగాల చరిత్ర అనే విషయం మర్చిపోవద్దని గుర్తు చేశారు. కామారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జాతీయ నాయకులు మంథని సామ్యేల్ మాదిగ, ముఖ్య అతిథిగా హాజరు కాగా సీనియర్ నాయకులు బట్ట వెంకటరాములు మాదిగ,,కంతి పద్మారావుమాదిగ, సత్తిగారి లక్ష్మి మాదిగ, బాలరాజు మాదిగ, లావణ్య మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

నేడు వీణవంక, జమ్మికుంట, హుజురాబాద్‌లలో హరీష్ రావు పర్యటన

హుజురాబాద్, నవంబర్ 23 (జనంసాక్షి): సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి, ట్రబుల్ షూటర్ తన్నీరు హరీష్ రావు ఆదివారం హుజురాబాద్ లో పర్యటించానున్నారు. ఇక్కడికి వస్తున్న హరీష్ రావు కు పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ దండు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుంది. హరీష్ రావు ఆదివారం ఉదయం హైదరాబాదు నుండి వీణవంకకు చేరుకుంటారు. అక్కడ అల్పాహారం చేసిన అనంతరం.. సందర్శకులతో మాట్లాడి జమ్మికుంట మీదుగా హుజురాబాద్ కు చేరుకుంటారు. అక్కడ జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. హరీష్ రావు హుజురాబాద్ కు వస్తున్న నేపథ్యంలో.. పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. హరీశ్ పర్యటన రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.కౌశిక్.. సొంత నియోజకవర్గమైన హుజురాబాద్ లో ఆయన పర్యటిస్తుండడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై.. ప్రజల్లో స్పష్టమైన వ్యతిరేకత కనిపిస్తున్న నేపథ్యంలో.. హరీష్ రావు పర్యటన ప్రాధాన్యం సంతరిం చుకుంది. బి ఆర్ ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్, హరీష్ రావు, కౌశిక్ రెడ్డిలతోపాటు.. టిఆర్ఎస్ అధినాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతినిత్యం విమర్శల వర్షం కురిపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, అవినీతి జరుగుతోందని, పాలన గాడికి వదిలేసిందని తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శిస్తున్నారు. మహబూబ్నగర్ జిల్లాలో ఫార్మసీకి భూముల కేటాయింపు వ్యవహారం, హైదరాబాదులో హైడ్రా వ్యవహారం చర్చనీయాంశం అయిన విషయం తెలిసిందే. అలాగే హైదరాబాదులోనూ కౌశిక్ రెడ్డి తన గలాన్ని బలంగా వినిపిస్తున్నారు. ఇటీవల కాలంలో తెలంగాణ భవన్లో జరిగిన పలు ప్రెస్మీట్లలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై ప్రశ్నించారు. కోర్టుకు కూడా వెళ్లారు. అలాగే మంత్రుల అవినీతిపై ప్రశ్నిస్తున్నారు. కౌశిక్ కూడా కేటీఆర్ హరీష్ రావుల తర్వాత అదే పద్ధతిలో ప్రభుత్వంపై ముఖ్యమంత్రిపై మాటల, విమర్శల తూటాలు ఎక్కు పెడుతున్నారు. పార్టీ శ్రేణులను ఆకర్షిస్తున్నారు. అలాగే స్థానిక పార్టీ శ్రేణుల్లోనూ కౌశిక్ ఎప్పటికప్పుడు ఉత్సాహాన్ని నింపుతూ.. ప్రజలతో మమేకం అవుతూ ముం దుకు వెళ్తున్నారు. ఇది ఏమైనా ట్రబుల్ షూటర్ హరీష్ రావు నియోజకవర్గంలో పర్యటి స్తుండడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం కావడమే కాక.. ఆయన పర్యటన నేపథ్యంలో గులాబీ పార్టీలోనూ ఉత్సాహం జోష్ నెలకొన్నాయి.

బీజేపీ 'మహా' సంబరాలు

- మహారాష్ట్ర గెలుపుపై కరీంనగర్‌లో పార్టీ శ్రేణుల సంబరాలు
- మరాఠా ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వంపై విశ్వాసం ఉంచారు.
- కాంగ్రెస్ కుల,మత రాజకీయాలను వ్యతిరేకించారు
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 23 (జనంసాక్షి) మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడం పట్ల శనివారం రోజున కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో భారీ సంబరాలు నిర్వహించింది. డప్పు లు వాయించి, టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చే

రాణిస్తున్న టీమిండియా

భారీ స్కోర్ దిశగా భారత్!

- 172 పరుగుల ఆధిక్యంలో బూమ్రా జట్టు
- యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ సెంచరీలు
- ఇయర్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా జైస్వాల్ వరల్డ్ రికార్డ్!
- 20 ఏళ్ల తర్వాత తొలి సెంచరీ భాగస్వామ్యం

ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియా పట్టు బిగించింది. 46 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ నిలకడగా ఆడుతూ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. భారత ఓపెనర్లు యశస్వి జైస్వాల్(193 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 90 బ్యాటింగ్), కేఎల్ రాహుల్(153 బంతుల్లో 4 ఫోర్లతో 62 బ్యాటింగ్) అసాధారణ బ్యాటింగ్‌తో చెలరేగారు.దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. 20 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత ఓపెనర్లు ఆసీస్ గడ్డపై 100 ప్లస్ రన్స్ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. భారత బ్యాటర్ల సాధికారిక బ్యాటింగ్‌తో ఆసీస్ బౌలర్లు తేలిపోయారు. పిచ్ కూడా మారడంతో ఆసీస్ బౌలర్లకు కష్టమైంది. ఓపికగా ఆడిన భారత ఓపెనర్లు ఎలాంటి తప్పిదం చేయకుండా పరుగులు రాబట్టారు. సమన్వయంతో బ్యాటింగ్ చేసి ఆసీస్ బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. ఈ ఓపెనింగ్ జోడీని విడదీసేందుకు ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ శతవిధాల ప్రయత్నించాడు. జట్టులో ఉన్న బౌలింగ్ ఆప్షన్స్ అన్నింటిని ఉపయోగించినా ఫలితం దక్కలేదు. చివరకు మార్నస్ లబుషేన్, ట్రావిస్ హెడ్‌తో కూడా బౌలింగ్ చేయించాడు. ప్రస్తుతం భారత్ ఆధిక్యం 218 పరుగులకు చేరింది. మూడో రోజు ఆటలో టీమిండియా రెండు సెషన్లు ఆడినా.. ఆసీస్ ముందు భారీ లక్ష్యం నమోదవుతోంది. అంతకుముందు 67/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 51.2 ఓవర్లలో 104 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ బ్యాటర్లు మిచెల్ స్టార్క్(112 బంతుల్లో 2 ఫోర్లతో 26), అలెక్స్ క్యారీ(31 బంతుల్లో 3 ఫోర్లతో 21) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రెండో రోజు వేసిన ఫస్ట్ ఓవర్‌లోనే బుమ్రా.. అలెక్స్ క్యారీని పెవిలియన్ చేర్చి ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఆ కాసేపటికే నాథన్ లయన్‌ను హర్షిత్ రాణా క్యాచ్ ఔట్ చేశాడు. మరోవైపు జిడ్డు బ్యాటింగ్‌తో మిచెల్ స్టార్క్ భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచాడు. అతన్ని హర్షిత్ రాణా అద్భుత బంతితో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి ఆసీస్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.భారత బౌలర్లలో బుమ్రా(5/30) ఐదు వికెట్లు తీయగా.. అరంగేట్ర పేసర్ హర్షిత్ రాణా(3/48) మూడు వికెట్లు.. మహమ్మద్ సిరాజ్(2/20) రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 49.4 ఓవర్లలో 150 పరుగులకు కుప్పకూలింది. నితీష్ కుమార్ రెడ్డి(59 బంతుల్లో 6 ఫోర్లతు, సిక్స్‌తో 41), రిషభ్ పంత్(78 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 37), కేఎల్ రాహుల్(74 బంతుల్లో 3 ఫోర్లతో 26) టాప్ స్కోరర్లుగా నిలిచారు.

20 ఏళ్ల తర్వాత తొలి సెంచరీ భాగస్వామ్యం

టీమిండియా ఓపెనర్లు కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ 229 బంతుల్లోనే తొలి వికెట్‌కు 100 పరుగుల మార్కును దాటారు. దీంతో వీరిద్దరు ఆరో భారత జోడీగా రికార్డ్ సృష్టించారు. శనివారం పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో జరుగుతోన్న మొదటి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ టెస్టు రెండో రోజులో టీమిండియా ఆటగాళ్లు అద్భుతంగా ఆకట్టుకున్నారు. అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్‌తోనూ తగ్గేదేలే అంటూ దూసుకపోతున్నారు. ఈ సందర్భంగా 2004 తర్వాత ఆస్ట్రేలియాలో భారత్ తొలి 100 పరుగుల టెస్ట్ ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నమోదు చేసింది. టీమిండియా ఓపెనర్లు కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ 229 బంతుల్లోనే ఈ ఘనత సాధించారు. డౌన్‌అండర్‌లో తొలి వికెట్‌కు 100 పరుగుల మార్కును దాటిన ఆరో భారత జోడీగా వీరు రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో యశస్వి జైస్వాల్ తన అర్ధ సెంచరీని సాధించాడు. ఇందులో 5 ఫోర్లు కొట్టాడు. ఆరంభం నుంచి క్రీజులో ఎంతో సౌకర్యవంతంగా కనిపించిన రాహుల్ 3 ఫోర్లు బాది 40 పరుగులు జోడించాడు.

జైస్వాల్ వరల్డ్ రికార్డ్!

పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టు లో భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. తొలి ఇన్నిం గ్స్‌లో బ్యాటుతో తడబడినా, రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా సత్తాచాటుతోంది. రెండో రోజు ఆట ముగిసేసరికి టీమిండియా సెకండ్ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వీ జైస్వాల్ (90 బ్యాటింగ్‌బీ 193 బంతుల్లో, 7 ఫోర్లు, 2 సిక్సర్లు), కేఎల్ రాహుల్ (62 బ్యాటింగ్‌బీ 153 బంతుల్లో, 4 ఫోర్లు).. ఆసీస్ బౌలర్లను నిస్సహాయులుగా చేస్తూ స్కోరుబోర్డును నడిపించారు. ఆటలో రెండు సిక్సర్లు బాదిన యశస్వీ జైస్వాల్ అరుదైన ఘనత సాధించాడు. టెస్టు ఫార్మాట్‌లో ఓ క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా న్యూజిలాండ్ దిగ్గజ క్రికెటర్ బ్రెండన్ మెక్‌కలమ్ సరసన నిలిచాడు. 2014లో మెక్‌కలమ్ 33 సిక్సర్లు సాధించగా, ఈ ఏడాది అదే ఘనతను జైస్వాల్ అందుకున్నాడు. ఈ జాబితాలో మెక్‌కలమ్, జైస్వాల్ తర్వాతి స్థానాల్లో బెన్ స్టోక్స్ (26 సిక్సర్లు-2022), ఆడమ్ గిల్‌క్రిస్ట్ (22 సిక్సర్లు-2005), వీరేంద్ర సెహ్వాగ్ (22 సిక్సర్లు-2008) ఉన్నారు.

సౌదీ అరేబియాలో విస్తరించేందుకు వ్యూహం

సౌదీ అరేబియాలోని జెడ్డాలోని అబాడీ అల్ జోహార్ అరేనాలో నవంబర్ 24-25 తేదీల్లో ఐపీఎల్ 2025 మెగా వేలం జరుగనుంది. 574 మంది ఆటగాళ్లు బరిలోకి దిగనున్నారు, జట్ల పునర్నిర్మాణానికి ఫ్రాంచైజీలకు ఇది కీలక అవకాశం. ఈ ఈవెంట్ సౌదీ అరేబియా క్రీడా రంగంలో తన ఉనికిని విస్తరించేందుకు చేసిన వ్యూహాత్మక ప్రయత్నాల్లో భాగంగా ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 మెగా వేలం సౌదీ అరేబియాలోని జెడ్డాలో నవంబర్ 24-25 తేదీల్లో అబాడీ అల్ జోహార్ అరేనా వేదికగా జరగనుంది. భారతదేశం వెలుపల నిర్వహించబడుతున్న వరుసగా రెండో వేలం ఇది. 574 మంది ఆటగాళ్లు వేలానికి సిద్ధంగా ఉండగా, గత సంవత్సరం రికార్డ్ స్థాయి బిడ్ అయిన 24.75 కోట్లను ఈసారి అధిగమించవచ్చని అంచనా. ఈ వేలం సౌదీ అరేబియా అంతర్జాతీయ క్రీడలలో కీలక పాత్ర పోషించాలన్న దాని లక్ష్యానికి సంకేతంగా ఉంది. అబాడీ అల్ జోహార్ అరేనా 15,000 మంది ప్రేక్షకుల సామర్థ్యంతో, 14,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో రూపొందించబడింది. ఇది టామెర్ అషౌర్ వంటి ప్రముఖుల సంగీత కార్యక్రమాలతో పాటు అంతర్జాతీయ స్థాయి ఈవెంట్లను నిర్వహించి ఇప్పటికే పేరుపొందింది. ఈ చర్యను సౌదీ అరేబియాలోని దక్షిణాసియా వలస కార్మికుల ప్రాధాన్యతను గుర్తించడంలో ఒక సంకేతంగా కూడా పరిగణించవచ్చు. 574 మంది ఆటగాళ్లలో 366 మంది భారతీయులు, 208 మంది విదేశీయులు, ముగ్గురు అసోసియేట్ దేశాలవారు ఉన్నారు. వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్ గత ఏడాది మిచెల్ స్టార్క్ కోసం పెట్టిన 24.75 కోట్ల బిడ్‌ను ఈ ఏడాది అధిగమించే అవకాశాలు ఉన్నాయని అంచనా. సౌదీ అరేబియా క్రికెట్ వేదికగా తొలిసారి మారడం, దేశం క్రీడా రంగంలో తమ కృషిని విస్తరించాలన్న సంకల్పాన్ని చాటుతుంది. ప్రపంచ క్రీడా మౌలిక వసతులలో తమ పేరు స్థిరపరచుకునేందుకు, సౌదీ అరేబియా ఈ అవకాశాన్ని వినియోగించుకుంటుంది.

పోరాట పటిమ హర్షిత్ విజయానికి మూలాధారం

హర్షిత్ రాణా, భారత క్రికెట్‌కు బహుళ-ఫార్మాట్ బౌలర్‌గా మారే సామర్థ్యం ఉన్న ప్రతిభావంతుడైన పేసర్. అతని కోచ్ నేగి, వేగం, ఫిట్‌నెస్ మెరుగుదలతో పాటు పోరాట పటిమ హర్షిత్ విజయానికి మూలాధారం అని చెప్పారు. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనే మెరుగుపడి జట్టుకు ముఖ్యమైన ఆస్తిగా మారగలడని అభిప్రాయపడ్డారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో తొలి టెస్ట్ లో అరంగ్రేటం చేసిన హర్షిత్ రాణా ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఐపీఎల్ నుంచి అనుహ్యంగా టీమిండియాకు ఎంపికైన హర్షిత్ రాణా ఎదుగుదల అందరికి ఆశ్చర్యం కలిగించిన అతని మాజీ కోచ్ ఎన్ఎస్ నేగికి మాత్రం ఎలాంటి ఆశ్చర్యాన్ని కలిగించలేదట. హర్షిత్ భారతదేశానికి బహుళ-ఫార్మాట్ బౌలర్‌గా మారగల సామర్థ్యం ఉన్నాడని నేగి ప్రారంభ దశల్లోనే గుర్తించారు. 2022లో గుజరాత్ టైటాన్స్‌తో నెట్ బౌలర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించిన హర్షిత్, 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అంతర్జాతీయ వేదికపై తన అరంగేట్రాన్ని పెర్త్ టెస్టులో మూడు వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు.

విధ్వంసం సృష్టించిన తిలక్ వర్మ

దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ విధ్వంసం సృష్టించాడు. తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ మేఘాలయపై శతకంతో కదం తొక్కాడు. 67 బంతుల్లో ఏకంగా 151 పరుగులు బాదాడు. 14 ఫోర్లు, 10 సిక్సర్లతో ఊచకోతకు దిగాడు. టీ20ల్లో తిలక్‌కు వరుసగా ఇది మూడో సెంచరీ. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో చివరి రెండు మ్యాచ్‌ల్లోనూ తిలక్ శతకం సాధించిన సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికా మూడు, నాలుగో టీ20ల్లో పన్‌డౌన్‌లో వచ్చిన అతను అజేయంగా 107, 120 పరుగులు బాదాడు. కాగా, మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లోనూ తిలక్ మూడో స్థానంలోనే బ్యాటింగ్‌కు వచ్చాడు. కాగా, గత పది రోజుల్లో మూడు శతకాలు బాదిన తిలక్ వర్మ అరుదైన ఘనతలు సాధించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అత్యధిక స్కోరు సాధించిన క్రికెటర్‌గా హైదరాబాద్ కెప్టెన్‌గా తిలక్ చరిత్రకెక్కాడు.అంతకుముందు ఈ రికార్డు శ్రేయస్ అయ్యర్ పేరిట ఉండేది. శ్రేయస్ ముంబై తరఫున 2019లో సిక్కిం తో జరిగిన మ్యాచ్‌లో 55 బంతుల్లో 147 పరుగులు చేశాడు. కాగా, మెన్స్ టీ20ల్లో 150 పరుగుల మార్క్ అందుకున్న తొలి భారత క్రికెటర్‌గానూ తిలక్ రికార్డులకెక్కాడు. అంతేగాక టీ20 ఫార్మాట్‌లో వరుసగా మూడు సెంచరీలు చేసిన తొలి ఇండియన్ ప్లేయర్‌గానూ చరిత్ర సృష్టించాడు. ఇక మేఘాలయతో జరిగిన మ్యాచ్ విషయానికొస్తే.. హైదరాబాద్ 180 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. కెప్టెన్ తిలక్ వర్మతో పాటు తన్మయ్ అగర్వాల్ (55బీ 23 బంతుల్లో, 4 ఫోర్లు, 5 సిక్సర్లు) కూడా చెలరేగడంతో.. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 248 పరుగులు చేసింది. మేఘాలయ బౌలర్లలో డిప్పు సిగ్మా రెండు వికెట్లు, ఆకాశ్ చౌదరి ఒక వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో మేఘాలయ 15.1 ఓవర్లలో 69 పరుగులకే ఆలౌటైంది. అర్పిత్ సుభాష్ (27) టాప్ స్కోరర్. అంకిత్‌రెడ్డి నాలుగు, త్యాగరాజన్ మూడు వికెట్లు తీశారు. ఈ టోర్నీలో మొత్తం 38 జట్లు అయిదు గ్రూప్‌లుగా పాల్గొంటున్నాయి. గ్రూప్-ఏలో హైదరాబాద్ ఉంది.

వ్యక్తి దారుణ హత్య..!

వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 23 (జనం సాక్షి) : ఒక వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన ధారూర్ మండల పరిధిలోని కుమ్మర్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధారూర్ మండలం, కుమ్మరిపల్లి బాజ్యానాయక్ తండా గ్రామానికి చెందిన వర్త్య పండరి (34) హైదరాబాద్ లింగంపల్లి రైల్వే స్టేషన్ పార్కింగ్ సబ్ కాంట్రాక్టర్ గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం తన భార్య దివ్యకు ఫోన్ చేసి ఇంటికి వెళ్తున్నానని చెప్పాడు. మధ్యాహ్నం దివ్య భర్తకు ఫోన్ చేయగా ఇంటికి వచ్చాను మళ్లి ఫోన్ చేస్తానని ఫోన్ కట్ చేశాడు. సాయంత్రం 7 గంటల సమయంలో ఫోన్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. ఆ సమయంలోనే దివ్య తోటి కోడలు అయినా అనూషకు బయటకు వెళ్లి వస్తానని చెప్పి బయటకు వెళ్లిన పండరి తిరిగి రాలేదు. శనివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో గ్రామశివారులో కుమ్మరిపల్లి చెరువు అలుగు వైపు వాకింక్‌కు వెళ్లిన కొందరు యువకులకు రక్తపు మడుగులో ఉన్న పండరి మృతదేహం కనిపించింది.

ఎవరో దారుణంగా హత్యా చేసినట్లు గుర్తించిన వారు మృతుడి సోదరుడు వర్త్య శ్రీనివాస్‌కు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పండరి కుటుంబ సభ్యులు రక్తపు మడుగులో ఉన్న మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరయ్యారు. మృతుడి భార్య వర్త్య దివ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ధారూర్ పోలీసులు, వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

హెూదాకు దక్కని గౌరవం

బషీరాబాద్, నవంబర్ 23 (జనం సాక్షి) : మండల కేంద్రంలో శనివారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ హెూదాకు దక్కని గౌరవంగా భావిస్తూ మీడియా మిత్రులతో చెప్పుకున్నారు. ఒక మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హెూదా ఉండి కూడా స్టేజ్‌పైన నిలబడడం బాధాకరమని, ఏలాంటి పదవి (హెూదా) లేకుండా దర్జాగా స్టేజిపై కుర్చీలలో కూర్చోవడం ఎంత వరకు సమన్వయ మని అన్నారు. వేరే మండల నాయకులు వచ్చి దర్జాగా కుర్చీలపైన కూర్చుంటే మా మండల నాయకులు ఎటుపోవాలని అన్నారు.ఇకనైనా ఏ మండలంలో మీటింగ్ లు జరిగితే ఆ మండల నాయకులకు స్టేజి పైన ప్రాధాన్యత ఇవ్వాలని బాధతో కోరడం జరిగింది.

స్మార్ట్ కార్డు ద్వారానే ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపిక

- ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామ కమిటీ నిర్ణయమే ఫైనల్
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఖమ్మం రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఖమ్మం రూరల్, (జనం సాక్షి): అన్ని ప్రభుత్వ పథకాలకు అర్హులను ఇక నుంచి స్మార్ట్ కార్డు ద్వారా ఎంపిక చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని, ఇండ్ల ఎంపికలో గ్రామ కమిటీల నిర్ణయమే ఫైనల్ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలో శనివారం మంత్రి పర్యటించారు. ఎంజిఎన్ఆర్ఈజిఎస్. నిధులతో చేపట్టిన పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తెల్దారుపల్లి గ్రామంలో 30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, మద్దులపల్లి గ్రామంలో 45 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, స్మశాన వాటిక పనులకు, గుర్రాలపాడు గ్రామంలో 70 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత సంవత్సరం ఇదే సమయంలో ఎన్నికల ప్రచారంలో ఉన్నామని, మనం చూస్తుండగానే ఒక సంవత్సరం గడిచిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంచి స్థాయిలో తను ఉండటానికి కారణం ఈ ప్రాంత ప్రజలు అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో కొన్ని అమలు చేశామని, చేయాల్సినవి ఇంకొన్ని ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం తానే మంత్రిగా ఉన్నానన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఇందిరమ్మ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, డిసెంబర్ మొదటి వారంలో గ్రామ సభలు నిర్వహించి దళారుల ప్రోద్బలం లేకుండా, ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేకుండా అర్హులకు పారదర్శకంగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డు అందిస్తామని, దీని ద్వారానే పేదలకు రేషన్, అర్హులకు వృద్ధాప్య పెన్షన్, ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి , 500 రూపాయల గ్యాస్ సిలిండర్, మొదలగు పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, వ్యవసాయ శాఖ ఏడి సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రఫీ రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శిగా సంపత్

ఖమ్మం : జనం సాక్షి : ఖమ్మానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్, కృషి స్టూడియో అధినేత చావా సంపత్ కుమార్ తెలంగాణ ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక య్యారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి స్వచ్ఛం దంగా కృషి చేస్తూ.. యావత్ ఫోటోగ్రాఫీ రంగం అభివృద్ధికి కృషి చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హుస్సేన్ తెలిపారు. ఇప్పటికే సంపత్ పలు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి అవార్డులు ఫోటోగ్రఫీలో అందుకున్నారు. ఈ సందర్భంగా సంపత్‌ను పలువురు అభినందించారు. ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమానికి కృషి చేస్తానని సంపత్ ఈ సందర్భంగా తెలిపారు.

అతడు సామాన్యుడే...

- ఇంటింటా సర్వేలో అధికారులకు సహకరించిన స్పీకర్
- అధికారులకు సమగ్ర వివరాలు అందజేత

వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 23 (జనం సాక్షి): అతడు సామాన్యుడే.. ఇంటింటా సర్వేకు పూర్తిగా సహకరించారు. ఎంతో బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ ఇంటింటా సర్వే రిపోర్ట్ తానే స్వయంగా పూర్తి చేసి అధికారులకు అందజేశారు. ఆయన ఎవరో కాదు స్వయానా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటా సర్వే సహకరించి కుటుంబ సభ్యుల వివరాలు తెలియజేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అర్బన్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు కలెక్టర్ స్వయంగా సూచన చేశారు. ఈ మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇంటింటా సర్వే రిపోర్టులో తన సొంత కుటుంబ సభ్యుల వివరాలను తన క్యాంపు కార్యాలయంలో శనివారం నాడు పూర్తి చేశారు. అధికారులు ఇంటింటా తిరిగి వారే సర్వే రిపోర్ట్ తయారు చేస్తున్నారు. కానీ ఇక్కడ మాత్రం తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తానే స్వయంగా ఇంటింటా సర్వే రిపోర్ట్ పూర్తి చేసి అధికారులకు అందజేశారు. సర్వే రిపోర్ట్ తప్పులు జరగకుండా అధికారులు సర్వే పట్టికలో ఉన్న కోడ్ సంఖ్యను స్పీకర్‌కు తెలియజేశారు. దీంతో సర్వే రిపోర్టులో ఉన్న ఖాళీలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పూరించారు.

అనుమానాలకు తావివ్వకుండా అందరూ ప్రజలు ఇంటింటా సర్వే అధికారులకు సమగ్ర సమాచారము ఇవ్వాలని స్పీకర్ నిర్ణయంతో ప్రచారంలోకి వస్తుందని కాంగ్రెస్ నాయకులు అంటున్నా రు. ఇంటింటా సర్వేను ఈజీగా తీసివేయొద్దని సంకేతం ప్రజల్లోకి బలంగా వెళ్తుందని వారు అన్నారు. సామాన్యుడు నుంచి ఉన్నత వర్గాల వరకు సమగ్ర ఒకే విధానం ఉంటుందని చాటి చెప్పిన స్పీకర్ సంకల్పం గొప్పదని అందరూ చర్చించుకుంటున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

తహసిల్దార్ బి.విజయకుమార్

కొడంగల్, (జనంసాక్షి) : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని కొడంగల్ తాహసిల్దార్ బి. విజయకుమార్ అన్నారు. శనివారం కొడంగల్ జడ్.పి.హెచ్.ఎస్ బాలుర ప్రభుత్వ పాఠశాలలో స్టోర్ రూమ్ లో బియ్యం బస్తాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు కార్పొరేట్ ప్రమాణాలతో నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
24 నవంబర్ 2024

రైతు సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

- మంత్రి శ్రీధర్ బాబు
- ధాన్యం కొనుగోలుపై మంత్రి సమీక్ష

మంథని, నవంబర్ 23 (జనంసాక్షి) : ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, సన్నాలకు బోనస్ ఎంత పడిందో ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ పెద్దపల్లి రైతుల జిల్లా అని, ఇక్కడ పరిస్థితులు చాలా సున్నితంగా ఉంటాయని, ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు రావద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో ప్రభుత్వం చేస్తున్న పని క్షేత్రస్థాయిలో రైతులను కనెక్ట్ అయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి రైతు ఎంత లబ్ధి పొందుతున్నాడు వివరాలతో గ్రామాలలో బోర్డులను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సన్న రకం వడ్లకు బోనస్ పడుతుంది అనే అంశం రైతులకు తెలిసేలా చేయాలని, ప్రతి రోజు సన్న రకం వడ్ల బోనస్ ఎంత వస్తుందో ప్రచారం కల్పించాలని అన్నారు. మనం చేసే కష్టం క్షేత్రస్థాయిలో అందరికీ తెలియజేయాలని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లకు సంబంధం లేకుండా ట్రక్ షీట్ జనరేట్ అయ్యే విధంగా చూడాలని, రైతులకు ఎక్కడ కోతలు విధించడానికి వీలు లేదని మంత్రి తెలిపారు. రైతులను ఎట్టి పరిస్థితులలో దోపిడీకి గురి చేయడానికి ఆస్కారం ఇవ్వవద్దని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యంలో దాదాపు ఇప్పటివరకు 80 శాతం మేరకు దాన్యం నగదు చెల్లించడాన్ని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. జిల్లాలో 51 వేల 827 రైతులకు 372 కోట్ల 59 లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. ఫ్యామిలీ గ్రూపింగ్, రేషన్ కార్డ్ వంటి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులకు కూడా త్వరలో రుణమాఫీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. ప్రస్తుత వానాకాలం 82 శాతం మేర సన్న రకం వడ్ల పంట వస్తుందని అన్నారు. రైతులకు సన్న రకం వడ్ల బోనస్ వల్ల అధికంగా లబ్ది చేకూరుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో తేమ శాతం వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి 24 గంటల వ్యవధిలో రైస్ మిల్లులకు తరలించి ఓపిఎంఎస్ వెబ్ సైట్ లలో నమోదు చేస్తున్నామని , ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చూస్తున్నామని అన్నారు. యూనియన్ బ్యాంకు లో 3 వేల రైతులకు సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాలేదని, ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళామని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ , జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఫ్యాక్టరీపై మర్లవడ్డ మాన్‌దాడ్డి

పెద్దధన్వాడలో గుట్టుచప్పుడు కాకుండా స్తంభాలు పాతే యత్నం

మరోసారి మాట తప్పిన ఇథనాల్ పరిశ్రమ యాజమాన్యం

- జిల్లా అధికారులకు వినతులు ఇచ్చినా చర్యలేవి?
- ప్రజల అభిప్రాయం లేకుండా నిర్మించొద్దు : ఎస్ఐ, తహసీల్దార్
- గ్రామస్థులు వ్యతిరేకిస్తున్నా పనులు కొనసాగిస్తుండటంపై ఆగ్రహం

రాజోలి, నవంబర్ 23 (జనంసాక్షి) : పెద్ద ధన్వాడ గ్రామ శివారులో పచ్చని పంట పొలాల మధ్య నిర్మితమవుతోన్న ఇథనాల్ పరిశ్రమపై ఆయా గ్రామాల్లో వ్యతిరేకత వస్తున్నా ఫ్యాక్టరీ యాజమాన్యం మరోసారి మాట తప్పింది. శనివారం మధ్యాహ్నం గుట్టుచప్పుడు కాకుండా మానుదొడ్డి విద్యుత్ సబ్ స్టేషన్ నుండి ఫ్యాక్టరీ నిర్మాణం వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తుండగా సమాచారం మేరకు హుటాహుటిన ఆయా గ్రామాల స్థానికులు చేరుకొని నిర్మాణాన్ని అడ్డుకున్నారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రజల నుంచి కనీస అంగీకారం లేకపోయినా, నిత్యం ఆందోళనలు, నిరసనలు సాగుతున్నా పనులు మాత్రం ఆగక పోవడంతో ఆగ్రహం వ్యక్తమవుతోంది. జిల్లా అధికార యంత్రాంగం కూడా స్థానికుల ఆవేదనను కనీసం పరిగణనలోకి తీసుకోకుండా, గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండా పనులు కొనసాగించడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ పరిశ్రమ ఏర్పాటైతే ఇక్కడ తుంగభద్ర నది కలుషితమవుతుందని, పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని, పరిశ్రమ ఏర్పాటుతో అలంపూర్ నియోజకవర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని స్థానికులు ఆరోపించారు. వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని పరిశ్రమను నిర్మించొద్దని డిమాండ్ చేస్తున్నారు. అనంతరం రాజోలి ఎస్ఐ జగదీశ్వర్, తహసీల్దార్ రామ్మోహన్ ఇథనాల్ యాజమాన్యం చరవాణిలో మాట్లాడి ప్రజల నుంచి సానుకూలంగా స్పందించే వరకు ఎలాంటి పనులు నిర్మించొద్దన్నారు.

కనిపించిన నాయకులకు విన్నవించాం

దయచేసి మా దగ్గర ఫ్యాక్టరీ నిలిపివేయాలంటూ కనిపించిన రాజకీయ నాయకు లకు, అధికార్లకు విన్నవిం చుకున్నాం. విన్నవించినప్పటికీ ప్రజల అభ్యర్థనను, గోసలు పట్టించుకోవడం లేదు. నాయకులు, అధికారులు నిర్మాణ పనులు ఆపేస్తామంటూ చెబుతుంటే ఫ్యాక్టరీ యాజమాన్యం మాత్రం ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు శరవేగంగా జరుపుతున్నారు. మా గోడును ఎవరికి చెప్పాలే

- నరసింహులు, పెద్ద ధన్వాడ

కంపెనీ ఎందుకు కడుతున్నారో అర్థం కావడం లేదు

చుట్టూ పంటలు పండే భూములున్న చోట ఈ కంపెనీ ఎందుకు కడుతున్నారో అర్థం కావడం లేదు. ఇక్కడ కంపెనీ ఏర్పాటు చేస్తే వచ్చే కాలుష్యంతో నదులు, బోరు, బావులు చెడిపోతాయని చెబుతున్నారు. దీంతో మాకు తీవ్రంగా నష్టం జరుగుతుంది. గ్రామస్థుల అభిప్రాయాలకు విలువ లేకుండా ఫ్యాక్టరీ కట్టడం తగదు. దీన్ని అడ్డుకొని తీరుతాం.

- రైతు, రత్నం, చిన్న ధన్వాడ

వద్దని రెండు సార్లు వినతి పత్రాలు ఇచ్చాం

ఇక్కడ ఫ్యాక్టరీ వద్దని రెండుసార్లు జిల్లా కలెక్టర్, ఎస్పీ, విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చాం. అయినా అనుమతులు ఉన్నాయంటూ నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఇది సమంజసం కాదు. గ్రామస్థుల అభిప్రాయం లేకుండా నిర్మాణం చేపట్టడం తగదు.

- సూర్యసాగర్, చిన్న తాండ్రపాడ

వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

- తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి

హైదరాబాద్ (జనంసాక్షి) : ఆరుగాలం కష్టపడి పంటను పండించిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి కోనుగోళ్ళ ప్రక్రియను వేగవంతం చేసేందుకు తక్షణమే తగు చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు సన్న రకం వడ్లకు రూ. 500 బోనస్ రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం పట్ల సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వరి ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచుల కొరత లేకుండా అందుబాటులో ఉండే విధంగా చూడాలని, ధాన్యం రవాణా విషయంలో లారీలను సమకూర్చడంలో జరుగుతున్న జాప్యం కారణంగా రైతులు ధాన్యం రాశుల కుప్పల వద్ద పడిగాపులు కాస్తున్నందున జాప్యాన్ని నివారించేందుకు లారీల కొరత, హమాలీల కొరత లేకుండా అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కోనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడే విధంగా ప్యాడి క్లీనింగ్ మిషన్లను అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని మౌళిక వసతులు కల్పించాలని కోరారు. వరి ధాన్యాన్ని తూకం వేసిన అనంతరం రైతులకు తక్ పట్టి కోనుగోలు రసీదును తప్పనిసరిగా ఇచ్చే విధంగా అధికారులు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. తప్ప, తాలు పేరిట రైతులను దోపిడీకి గురి చేస్తున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోలు డబ్బులను ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే రైతుల బ్యాంకు అకౌంట్లలో జమ చేసి సకాలంలో రైతులను ఆదుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులు

- మహారాష్ట్రలో రేవంత్ పప్పులు ఉడకలేదు
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన కెటిఆర్

హైదరాబాద్, నవంబర్23 (జనంసాక్షి) : దేశ భవిష్యత్‌కు ప్రాంతీయ పార్టీలే బలమైన పునాదులనే విషయం మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఫలితాలతో తేలిపోయిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని కాంగ్రెస్ దేశంలో ప్రాంతీయ పార్టీలను నాశనం చేస్తోందని ఆక్షేపించారు. ఈ మేరకు భారాస సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.'కాంగ్రెస్ చేతగానీ, అసమర్థత కారణంగానే భాజపా మనుగడ కొనసాగుతోంది. ప్రాంతీయ పార్టీల కృషిని విస్మరిస్తూ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, భాజపాలు సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ఘోర ఓటమి నుంచి కాంగ్రెస్‌ను కాపాడలేకపోయింది. ఆయన అసత్య ప్రచారాన్ని మరాఠా ప్రజలు నమ్మలేదు. ఇకనైనా తెలంగాణలో గెలిపించిన ప్రజల కోసం, వాళ్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చటం కోసం రేవంత్ పనిచేయాలి. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపై దృష్టి పెట్టాలి. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేయాలనే కుట్రలో కాంగ్రెస్ ఎక్కువ కాదు.. భాజపా తక్కువ కాదు'అని కేటీఆర్ పేర్కొన్నారు.

రిటైర్ అయిన సింగరేణి కార్మికులకు 18.27 కోట్ల రూపాయల దీపావళి బోనస్

- ఈనెల 27న కార్మికుల ఖాతాల్లో జమ కానున్న బోనస్!
- సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి

(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి)

సింగరేణి సంస్థలో 2023- 24 ఆర్థిక సంవత్సరంలో మరియు ఏప్రిల్ 1, 2024 నుంచి అక్టోబరు 24, 2024 మధ్యలో పనిచేసి రిటైర్ అయిన కార్మికులకు సంబంధించిన పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీమ్(దీపావళి బోనస్) సొమ్మును విడుదల చేస్తున్నామని, ఈనెల 27వ తేదీన వారి ఖాతాల్లో బోనస్ సొమ్ము జమ అవుతుందని సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ శనివారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిటైర్ అయిన 2,754 మంది కార్మికులకు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి గరిష్టంగా 93, 750 రూపాయలు చొప్పున మొత్తం 18 కోట్ల 27 లక్షల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెల 27న రిటైర్డు కార్మికుల ఖాతాల్లో జమ చేయడానికి తగు ఏర్పాట్లు చేయాలని ఆయన ఆర్థిక , సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు దారుణం

- నిమ్స్‌లో గిరిజన విద్యార్థికి కవిత పరామర్శ

హైదరాబాద్, నవంబర్ 23 (జనంసాక్షి) : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలల పరిస్థితిపై సమీక్షించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ, ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులు ధర్నా చేస్తున్నా ప్రభుత్వం పట్టించు కోకపోవడం దారుణమన్నారు. 11 నెలల్లలోనే 42 మంది విద్యార్థులు మృతి చెందడం బాధాకరమన్నారు. శైలజ పరిస్థితి విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్యార్థుల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజను పరామర్శించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. బాగా చదువుకొని తన భవిష్యత్తు తీర్చి దిద్దుకుదామని ఎన్నో కలలు కన్న అభం శుభం తెలియని అమ్మాయి ఫుడ్ పాయిజన్‌తో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడటం విచారకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం ఖరీదు 42 మంది విద్యార్థుల ప్రాణాలని మండిపడ్డారు. హాస్టళ్లలో పురుగులన్నం తినలేక విద్యార్థులు ఆకలితో అలమటించినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అంతేకాదు టీచర్లు కావాలంటూ విద్యార్థులు రో÷-డడెక్కినా కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. 11 నెలల కాంగ్రెస్ పాలనలో 42 మంది విద్యార్థులు ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయారని మండిపడ్డారు. శైలజకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- దెయ్యాలు వేదాలు వల్లించినట్లు బిజెపి, బిఆర్ఎస్ నాయకుల మాటలు
- అంతటా జెండా పండగ... ప్రజా పాలన సంబరాలు
- బిఆర్ఎస్ అవినీతి పాలనతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు
- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తున్నారు
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 23 (జనంసాక్షి) : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ప్రియతమ నాయకుడు సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని సుడా చైర్మన్ చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోబటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నెలకు 60 లక్షల మంది మహిళలు కరీంనగర్ జిల్లాలో ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఉచిత విద్యుత్ ద్వారా అక్టోబర్ నెల వరకు ఒక లక్షా యాభై ఆరు వేల విద్యుత్ కనెక్షన్ల లబ్ధిదారులకు ఆరు కోట్ల పైచిలుకు సబ్సిడీని ప్రభుత్వం డిస్కంలకు ఉచిత విద్యుత్ కోసం అందించిందన్నారు. 500 రూపాయలకే మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ సిలిండరును అందిస్తున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరిగిందని అంతేగాక కార్పొరేట్ ఆస్పత్రులకు బకాయిలు చెల్లించనందువల్ల పేద, మధ్యతరగతి ప్రజలు కార్పొరేట్ వైద్యం కోసం విలవిలలాడారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు లక్షలున్న పరిమితిని పది లక్షలకు పెంచి కార్పొరేట్ హాస్పిటలకు ఆరోగ్యశ్రీ బిల్లులను నిత్యం చెల్లిస్తుండడంతో పేదలు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా పొందగలుగుతున్నారని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత అని తెలిపారు. రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చాక ప్రభుత్వ ఉద్యోగాలు రాసే అభ్యర్థులకు వయస్సు పరిమితిని కూడా పెంచిందని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ప్రభుత్వ ఉద్యోగులకు నెల గడిచినా జీతం రాక ఇబ్బందుల పాలు గురి చేసినటువంటి గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతినెల మొదటి తారీఖు జీతం పడేట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. 7లక్షల కోట్ల అప్పుల అప్పాలు చేసి తెలంగాణ రాష్ట్ర జిడిపిని ఆర్థిక వ్యవస్థను నాశనం చేసినప్పటికీ ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వచ్చేట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపిందన్నారు. ఒకేసారి 18 వేల కోట్ల రుణమాఫీ చేసే రైతులను రాష్ట్రంలో ఆదుకుంది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే అని కరీంనగర్ జిల్లాలో 71వేల16వందల మందికి రైతు రుణమాఫీ జరిగిందన్నారు. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే సన్నపు వరి ధాన్యానికి 7కోట్ల 90లక్షల రూపాయల బోనస్ ను రైతుల ఖాతాలకు జమ చేశామని మద్దతు ధర 216 కోట్ల 25 లక్షల రూపాయలు ఇప్పటివరకు రైతుల ఖాతాలో జమ చేసిందని, రైతులను, మహిళలను అన్ని వర్గాలను ఆదుకుంటున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. రాత్రనగా, పగలనకా ప్రజా సంక్షేమం కోసం పాటుపడి పని చేస్తుంటే, కంటగింపుతో అధికారం కోల్పోయిన బాధతో హరీష్ రావు, కేటీరామారావు, గంగుల కమలాకర్, కౌశిక్ రెడ్డి డ్రామాలను ప్రజలు చీదరించుకుంటున్నారని కేవలం సోషల్ మీడియాలో క్రియేటివిటీ కోసమే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు మాత్రమే వీరి డ్రామా కంపెనీ పని చేస్తుందని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిపట్ల సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఇటువంటి దగుల్బాజీ బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కరీంనగర్లో పది రూపాయల పనికి వంద రూపాయలు ప్రజా ధనాన్ని లూటీ చేసిన నాయకులూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కేబుల్ బ్రిడ్జి డైనమిక్ లైటింగ్ సిస్టం కోసం ఆరున్నర కోట్లు ఖర్చుపెట్టి, చౌరస్తాల సుందరీకరణ పేరుతో, ఇష్టానుసారంగా అంచనా వ్యయం పెంచేసి లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రి గా ఉండి కూడా కరీంనగర్ కు ఏమీ చేయలేక పోతున్నారని ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని నరేందర్ రెడ్డి హితవు పలికారు. ఈ విలేఖరుల సమావేశంలో సమద్ నవాబ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, దండి రవీందర్, పోరండ్ల రమేష్, షబానా మహమ్మద్, రజితా రెడ్డి, మేకల నర్సయ్య, జీడి రమేష్, నెల్లి నరేష్తిరుపతి,లయక్, సలీం, ముల్కల కవిత, యనమల మంజుల, ఊరడి లత, అస్తపురం తిరుమల, మహా లక్ష్మి, ఆంజనేయులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370